ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

26-6-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 147 పేజీలు: 10+4 వెల: 6.50

జులైలో రష్యా పర్యటనకు ప్రధాని మోడీ
అమెరికాలో బద్దలైన డ్యామ్: నాలుగు రాష్ట్రాల్లో వరదలు
5లో



మంగళవారం కుప్పంలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం చంద్రబాబు, హాజరైన అశేష ప్రజానీకం

# రాష్ట్రాన్ని గాడిలో పెడతా

## అమరావతిని నం.1సిటీ చేస్తా
## ఒకేసారి 150 అన్నక్యాంటీన్లు తెరుస్తాం
## కూటమి విజయం చరిత్రాత్మకం
### కుప్పం బహిరంగసభలో సిఎం చంద్రబాబు

**కుప్పం, జూన్ 25 ప్రభాతవార్త :** ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజల కోసం తాను ఏకష్టమైనా పడతానని, రాష్ట్రాన్ని గాడిలో పెడతానని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. రెండు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా సిఎం చంద్రబాబునాయుడు మంగళవారం కుప్పం బస్టాండులో జరిగిన భారీ బహిరంగసభలో ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ప్రజలు తమకు ఇచ్చింది అధికారం కాదని, బాధ్యత అన్నారు. అరాచక పార్టీ వైఎస్సార్‌సిని ఇంటికి పంపేందుకు తెదేపా, జనసేన, బిజెపిలు జట్టుకట్టి కలసి పోరాడామని ఎన్డీయేలో భాగస్వామ్యమై రాష్ట్ర ప్రజల భవిష్యత్తు రాయబోతున్నామన్నారు. 2024 ఎన్నికలు చరిత్రాత్మకమన్నారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వచ్చిందని 57శాతం ఓట్లతో వార్ వన్‌సైడ్ అయిందన్నారు. ఉద్యోగులు, మహిళలు పెద్ద ఎత్తున ఓట్లేశారన్నారు. 164మంది ఎమ్మెల్యేలు, 21మంది ఎంపిలు వైఎస్సార్సీని చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశ విదేశాలనుంచి వచ్చి ఎన్ఆర్ఐలు తమ సొంత డబ్బులు ఖర్చుపెట్టుకుని తమను గెలిపించారన్నారు.ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం >>2

# ఉద్యోగులు నా కుటుంబసభ్యులే

## దేశం మెచ్చేలా పంచాయతీరాజ్ వ్యవస్థకు సొబగులు, ఉద్యోగసంఘ నేతలతో డిప్యూటీ సిఎం పవన్ భేటీ

**అమరావతి, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశం మెచ్చేలా, జాతి మొత్తం ఆంధ్రప్రదేశ్‌వైపు తిరిగి చూసేంత అద్భుతంగా రాష్ట్ర పంచాయతీరాజ్ వ్యవస్థను తీర్చిదిద్దాలనే లక్ష్యంతోపని చేద్దామని, దీనికి తాను కంకణబద్ధుడినై పనిచేస్తానని డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ అన్నారు. నా ఒక్కడి వల్లనే ఈ మహాక్రతువు పూర్తికాదని, ఉద్యోగుల సహకారం, సూచనలు నాకు చాలా అవసరం అని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో వ్యవస్థలు పతనం అయ్యాయని, వాటిని తిరిగి గాడిలోపెట్టటం సాధారణ విషయం కాదన్నారు. అయినా ప్రజలకు ఉపయోగపడేలా వ్యవస్థలను మళ్లీ జీవంపోసేలా బలమైన సంకల్పంతో పని చేస్తానని ఉద్ఘాటించారు. మంగళవారం తన నివాసంలో డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖలకు చెందిన ఉద్యోగసంఘాల నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున కలిసి తమ సమస్యలపై వినతిపత్రాలు అందించారు. శాఖల్లోని సమస్యలు, గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలు, వారి పదోన్నతులు, ఇతర శాఖాపరమైన అంశాలను పూర్తి స్థాయిలో పవన్‌కళ్యాణ్‌కు నివేదించి, వాటి వివరాలను ప్రత్యేకంగా తెలియజేశారు. వీటిని ఆసాంతం విన్న డిప్యూటీ సిఎం పవన్ వాటిని ప్రత్యేకంగా నోట్ చేసుకున్నారు.

వ్యవస్థలను ఎంత తీవ్రంగా దెబ్బతీశారో శ్వేత పత్రాల ద్వారా వెల్లడిస్తామని తెలిపారు. వినతి పత్రాలను స్వీకరించిన అనంతరం పవన్ మాట్లాడారు. గత ప్రభుత్వం పాలనలో రాష్ట్రాన్ని ఎంత తీవ్రంగా దెబ్బతీశారనేది, వ్యవస్థలను ఎంత నాశనం చేశారనే విషయాలను కీలక శాఖల్లోని వాస్తవాలను ప్రజల ముందుపెట్టేందుకు శాఖ వారీగా శ్వేతపత్రాలు విడుదల చేస్తామని అన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థలోవిప్లవాత్మక మార్పులు తీసుకురావటానికి అహర్నిశలు కృషిచేస్తామని అన్నారు. ఎంతో ఇష్టంతోనే ఈ కీలకమైన శాఖలను తీసుకున్నానని, వ్యవస్థ మొత్తం అద్భుతంగా పనిచేసేలా ముందుకు తీసుకెళ్తానని అన్నారు. సరైన నాయకత్వం లేకపోతే వ్యవస్థలు ఎలా నాశనం అవుతాయో గత ప్రభుత్వం పాలకులు ప్రజలకు స్పష్టంగా తెలియజేశారని అన్నా రు. మళ్లీ వ్యవస్థలను గాడిలోపెట్టేందుకు అవి పూర్తిగా ప్రజల కోసం పనిచేసేలా తయారు చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేద్దామని అన్నారు.

**వింటాను.. ఆలోచిస్తాను. పరిష్కారం చూపుతాం:** ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారికి తాను



మంగళవారం డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ను కలిసిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగ సంఘాల నాయకులు

ప్రత్యేకంగా గౌరవం ఇస్తానని డిప్యూటీ సిఎం పవన్ పేర్కొన్నారు. నేను ఒక ప్రభుత్వ ఉద్యోగి కొడుకునే అని, మీ సమస్యలన్నీ నాకుతెలుసు అని అన్నారు. ఒకటో తేదీన జీతం రాకపోతే ఎంతకష్టమో కూడా అర్థం చేసుకోగలను అని అన్నారు. నేను ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాత్రికి రాత్రి అద్భుతాలు చేసేస్తానని అని చెప్పనని,ఉద్యోగుల వేదన వింటానని, వారి సూచనలను స్వీకరి >>2

# తప్పని పోటీ

## లోక్‌సభ స్పీకర్ బరిలో ఇద్దరు

### ఎన్డీయే: ఓం బిర్లా, విపక్షం: కె.సురేష్

## ఎన్నిక నేడే

### ఏకగ్రీవ ఎన్నికను అంగీకరించని విపక్షం

### విపక్షాల డిప్యూటీ స్పీకర్ డిమాండ్‌ను తిరస్కరించిన ఎన్డీయె



ఓంబిర్లా



కె.సురేష్

**న్యూఢిల్లీ,జూన్ 25:** దశాబ్దాల పార్లమెంటరీచరిత్రలో మొదటిసారిగా స్పీకర్ పదవికి జరిగే ఎన్నికలో పోటీజరుగుతోంది. ఇండియా కూటమి ఎన్డీయే కూటమి నేతలమధ్య జరిగిన చర్చలు విఫలం కావడంతో ఇండియా కూటమి స్పీకర్ పదవికిపోటీ చేయాలని నిర్ణయించింది. వరుసగా ఎని మిదిసార్లు ఎంపిగా గెలిచిన కేరళ దళితనేత మావెలికార ఎంపి కోడికున్నిల్ సురేష్ మంగళవారం తన నామినేషన్‌ను దాఖలుచేసారు. ఎన్డీయే తరపున 2019లో స్పీకర్‌గా పనిచేసిన ఓంబిర్లాయే మళ్లీ తన నామినేషన్ దాఖలు చేసారు. బిర్లా స్పీకర్ ఎన్నిక 26వ తేదీ జరుగుతుంది. ఏకగ్రీవంగా ఎన్నిక చేయాలన్న ఎన్డీయే కూటమి కృషికి ఇండియా కూటమి ఈసారి అడ్డుకట్టవేసింది. సురేష్‌ను పోటీకి దించడంద్వారా స్పీకర్ ఎన్నికలో పోటీ అనివార్యం అని స్పష్టం చేసింది. స్పీకర్ అభ్యర్థిగా ఓంబిర్లా నామినేషన్ సమయంలో హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఇతర కేంద్ర మంత్రులు వెంటరాగా దాదాపు పదిసెట్ల నామినేషన్ దాఖలు చేసారు. అలాగే ఇండియా కూటమి అభ్యర్థి సురేష్ మూడుసెట్ల నామినేషన్లు వేసారు. అయితే బిజెపి ఆధ్వర్యంలోని కూటమి మెజార్టీ ఉండటంతో బిర్లా విజయం స్పష్టమయినదే అయినప్పటికీ పోటీచేయాలని నిర్ణయించింది. ఎన్డీయే కూటమికి 293 స్థానాలుండగా ఇండియా కూటమికి 232 స్థానాలున్న సంగతి తెలిసిందే. అందువల్లనే ఇపుడు ఎన్డీయే అభ్యర్థి గెలుపు లాంఛనమేనని తేలింది. అయినప్పటికీ రాజ్యాంగ బద్ధంగా తమకు డిప్యూటి స్పీకర్ పదవి ఇవ్వాలని ఇండియా కూటమి డిమాండ్‌చేసింది. చిట్టచివరి నిమిషం వరకూ వేచి చూసామని, అయితే ఎలాంటి స్పందన రాలేదని అందువల్లనే పోటీచేయాల్సి వస్తోందన్నారు. నామినేషన్లు దాఖలు చేసిన తర్వాత సురేష్ మాట్లాడుతూ ఈ నిర్ణయం తనది కాదని, పార్టీ హైకమాండ్ చెప్పినట్లు నడుచుకుంటానని తెలిపారు. డిప్యూటి స్పీకర్‌పదవి విపక్షానికిఇచ్చే సాంప్రదాయం కొనసాగుతోంద,ఇ అయితే బిజెపి ఇందుకు సిద్ధంగా లేదని అన్నారు. 11.50 గంటలవరకూ వేచి చూసామని ఎలాంటి స్పందన రాలేదని అందువల్లనే పార్టీ ఆదేశం మేరకు నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. కేంద్ర మంత్రి పియూష్‌గోయల్ మాట్లాడుతూ డిప్యూటి స్పీకర్‌పదవిని విపక్ష పార్టీకి ఇవ్వాలన్న సాంప్రదాయం ఎక్కడా లేదని గతంలో ఎప్పుడూ జరగలేదని విపక్ష ఆరోపణను >>2

# టెట్‌లో 58.4% మందికి అర్హత

## త్వరలోనే మరో టెట్: మంత్రి లోకేష్



**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీ టెట్ ఫలితాలను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖా మంత్రి నారా లోకేశ్ విడుదల చేసారు. ఈ పరీక్షలో క్వాలిఫై అయిన వారికి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు.మెగా డీఎస్సీకి టెట్ అర్హత, 20శాతం వెయిటేజీ ఉండటంతో రాష్ట్ర వ్యాప్తంగా 2.35లక్షల మందికిపైగా అభ్యర్థులు వీటి కోసం ఎంతో ఆతృతగా ఎదురు చూసారని నారాలోకేష్ తెలిపారు. తమ ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీకి సన్నద్ధమవుతున్న అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు.ఈ టెట్‌లో అర్హత సాధించని వారు నిరాశకు లోనుకావొద్దన్నారు.వీరంతా కొత్తగా బీఈడీ,డీఎడ్ పాసైన అభ్యర్థులతో పాటు అతి త్వరలోనే నిర్వహించబోయే టెట్‌కు ,మెగా డీఎస్సీ దరఖాస్తు చేసుకొవచ్చని లోకేశ్ సూచించారు.ఫిబ్రవరి 27నుంచి మార్చి >>2



# జులై 3వ వారంలో అసెంబ్లీ

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జూలై మూడవ వారంలో జరుగున్నాయి,ఇందుకు సంబంధించి వివిధ ప్రభుత్వరంగ సంస్థల నుంచి కీలక సమాచారాన్ని ప్రభుత్వం అధికారుల నుంచి తీసుకుంటుంది.16వ అసెంబ్లీ తొలి సమావేశాలు రెండు రోజుల పాటు ఇటీవల జరిగాయి.ఈ సమావేశాల్లో శాసనసభ్యుల ప్రమాణ స్వీకారం. >>2

# ప్రతిపక్ష హోదా కల్పించండి

## స్పీకర్‌కు జగన్ లేఖ



**విజయవాడ,జూన్25, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనసభలో తమ పార్టీకి ప్రతిపక్షహోదా కల్పించాలంటూ వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు,మాజీ సీఎంజగన్ స్పీకరు అయ్యన్నపాత్రుడికి లేఖ రాసారు. ప్రతిపక్ష హోదా ఉన్నప్పుడే సభా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చట్టబద్ద భాగస్వామ్యం ఉంటుందన్నారు.ఈ విషయాన్ని స్పీకరు పరిశీలించాలన్నారు. అసెంబ్లీ ప్రమాణ స్వీకారకార్యక్రమం జరిగిన >>2

# అమరావతిలో అభివృద్ధి పనులు వేగవంతం



## మంత్రి పి.నారాయణ

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి ప్రాంతంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ తెలిపారు. దాదాపు పూర్తయ్యే స్దితిలో ఆగిపోయిన పనులు వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు.ఇటీవల ఈ ప్రాంతాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి పర్యటించినట్లు తెలిపారు.ఎక్కడ ఏయే స్దితిలో అభివృద్ధి పనులు ఆగాయో గుర్తించామన్నారు.ఆయన మంగళవారం మీడియాకు విడుదల చేసిన సమాచార పత్రంలో జ్యుడిషియల్, ఐఏఎస్ అధికారుల నివాస భవన నిర్మాణాల పూర్తికి ఇంజినీర్లతో అంచనా వేయిస్తున్నామన్నారు.ఇప్పటికే ఆ దిశలో అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అసంపూర్తిగా నిలిచిపోయిన భవన నిర్మాణాలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేవించినట్లు వెల్లడించారు. అంచనాలు పూర్తయ్యాక సీఎంతో మరోసారి సమావేశమై పనులు ప్రారంభిస్తామని >>2


# వలంటీర్ల రాజీనామాలపై కౌంటర్ దాఖలు చేయండి

## ప్రభుత్వం, ఇసికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:**గ్రామ వాలంటీర్లు తమ వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలపై దాఖలైన వ్యాజ్యంలో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ), రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.వాలంటీర్లు రాజీనామాలను ఆమోదించవద్దంటూ ఏపీ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంలో రాష్ట్ర హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఉత్తర్వులిచ్చారు.తదుపరి విచారణను జులై 22కు వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఏపీలో మే 13న పోలింగ్ ముగిసే వరకు వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలను ఆమోదించకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసేలా ఈసీని ఆదేశించాలని కోరుతూ భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధ్యక్షుడు రామ చంద్రయాదవ్ ఏప్రిల్ 22న >>2

# ప్రతి ఎకరానికి నీరందాలి

## రాష్ట్ర జలవనరుల అభివృద్ధిశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



### రైతాంగానికి మేలుజరిగేలా అత్యవసర పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టండి

### జలవనరుల శాఖ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షా సమావేశం

**సచివాలయం,జూన్ 25,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వ్యవసాయానికి సంబంధించి సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా పంట కాల్వల శివారు ప్రతి ఎకరానికి నీరు అందేలా అధికారులంటూ క్షేత్రస్థాయిలో దృష్టి పెట్టాలని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.ప్రస్తుత వర్షాకాలంలో ముంపు సమస్య ఎదురు కాకూడదన్నారు.అన్నదాతకు మేలు జరిగేలా కాల్వలు,డ్రైన్లలో అవసరమైన ప్రక్షాళన పనులను యుద్ధప్రాతిపదికన 10రోజుల్లో మొదలు పెట్టేలా సమాయాత్తం కావాలన్నారు. సచివాలయంలో మంగళవారం మంత్రి తన చాంబర్‌లో జల వనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్,సలహాదారులు ఎం.వేంకటేశ్వరరావు, ఇంజనీర్ ఇన్ చీఫ్ నారాయణరెడ్డిలతో కలిసి శాఖకు సంబంధించిన ఉన్నత ఇంజినీరింగ్ అధికారులు,అన్ని జిల్లాల ఎస్ఈలతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్షచేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఐదేళ్ళ ప్రభుత్వ నిర ్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు,కాల్వలు,డ్రైన్లు, ఏటి గట్లు వంటి పనులు అస్తవ్యస్తంగా తయారయ్యా యన్నారు.ఆనాడు ఎన్టీ రామారావు,నేటి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నీటి పారుదల శాఖకు అధిక ప్రాధాన్యతనిస్తూ పరిపాలన సాగించార న్నారు.ఖరీఫ్ సీజన్లో రైతులకు ఎలాంటి కష్టనష్టాలు ఎదురుకాకుండా పంట కాల్వలు, మురుగు, డ్రైన్లలో ప్రక్షాళన పనులు 10రోజుల్లోగా చేపట్టేలా ప్రతిపాదనలు సిద్ధంచేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రధానంగా తూటు, గుర్రపు డెక్క, మట్టి తొలగింపు పనులు చేపట్టాలన్నారు. ఈ ఏడాది ఈ పనులు చేపట్టాలంటే ఏప్రిల్ నాటికే ప్రతిపాదనలు,మేనెలలో టెండర్లు ఖరారు జరిగితే వేసవిలో పనులు జరిగి ఉండేవని, వీటిపై ఎందుకు దృష్టిపెట్టలేదని అధికారులను మంత్రి ప్రశ్నించారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల చిన్నపాటి వర్షానికి వేలాదిఎకరాల పంట పొలాలు ముంపుకు గురై రైతాంగం ఆర్థికంగా నష్ట పోయిందన్నారు. ఏటిగట్లు బలహీన ప్రాం తాల్లో అవసరమైన సామాగ్రిని సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు.రాష్ట్రంలో పోలవరంతోపాటు ఇతరప్రాజెక్టులు,ఎత్తిపోతల పథకాలు గత ప్రభుత్వ నిర్లక్ష్యంవలన విధ్వంసానికి గురయ్యాయన్నారు. ప్రధానంగా అన్నమయ్య, ఫిం >>2



# విపక్షనేతగా రాహుల్

## ఖర్గే నివాసంలో భేటీ అయిన ఇండియా కూటమి నేతలు

**న్యూఢిల్లీ,జూన్ 25:** లోక్‌సభలో విపక్షకూటమి నేతగా రాహుల్‌గాంధీని ఇండియా కూటమి ఎంపిక చేసింది. కూటమి నిర్ణయాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీనేత సోనియాగాంధీ, ప్రొటెం స్పీకర్ భర్తృహరి మెహతాబ్‌కు లేఖద్వారా పంపించినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కెసి వేణుగోపాల్ తెలిపారు. అంతకుముందు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే నివాసంలో ఇండియా >>2



మంగళవారం న్యూఢిల్లీలో ఖర్గే నివాసంలో జరిగిన ఇండియా కూటమినేతల భేటీ

# తప్పని పోటీ

>> తిప్పికొట్టారు. నామినేషన్ల దాఖలుకు మధ్యాహ్నం వరకు మాత్రమే గడువు ఉండ టంతో బిజెపి విపక్ష నేతలతో చర్చలుప్రారం భించింది. ఏకాభిప్రాయంతో స్పీకర్‌గా ఓం బిర్లాను ఎన్నికోసేందుకు కృషిచేసింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు ఈ బాధ్యతలతో ముం దుకెళ్లారు. ఇండియా బ్లాక్ నాయకులను కలిసి చర్చించారు. ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఏకాభిప్రా యంకోసం సంప్రదింపులు జరిపారు. అయితే డిప్యూటీ స్పీకర్ పదవి తమకు ఇవ్వాలని పట్టుబట్టారు. మళ్లీ నిర్ణయం చెపుతామని ఫోన్ పెట్టేసిన రక్షణమంత్రి మళ్లీచేయలేదని అందుకే నామినేషన్ వేసామన్నారు. సభలో మంది సాంప్రదాయం కోసం డిప్యూటీ స్పీకర్ పదవిని ప్రతిపక్ష ఎంపికి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. మోదీ రెండోసారి ప్రభుత్వంలో ఈపోస్టును భర్తీచేయలేదు. బిజెపి మిత్రపక్షం ఎఐడిఎంకె ఎంపి తంబిదురైకి ఈ పదవిని కట్టబెట్టింది. అయితే ఈసారి బిజెపికి విపక్ష నేతలతో జరిగిన సమావేశం ఆశించిన ఫలితాలివ్వలేదు. ఇండియా కూటమి నేతలు మాత్రం బిర్లా అభ్యర్థిత్వాన్ని మద్దతిచ్చేందుకు తాము సిద్ధమేనని అయితే తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని షరతు విధించింది. ఇండియా కూటమి డిమాండ్‌కు బిజెపి సిద్ధంగా లేదని అందువల్లనే డిప్యూటీ స్పీకర్‌పై నిర్ణయాన్ని తర్వాత ప్రకటిస్తామని చెప్పడంతో ఇక పోటీ అనివార్యం అయింది. ఏకాభిప్రాయ సాధనకు ఎన్డీయే కట్టుబడి కృషిచేసిందని, అయితే విపక్ష రాజకీయాల్లో ఒత్తిడి పెరిగిందని సీనియర్‌నేతలు అన్నారు. కాంగ్రెస్‌పార్టీలో కెసి వేణుగోపాల్; తమిళనాడు డిఎంకెనుంచి టిఆర్ బాలులు డిప్యూటీ పదవిపై పట్టుబట్టారని తెలు స్తోంది. అయితే బిజెపి ఇందుకు విముఖత వ్యక్తంచేసింది. విపక్షంలో చిత్తశుద్ధిలేదని ఏకాభిప్రాయసాధనకు కలిసి రాలేదని ఆరోపించారు.

**పోటీపట్ల తృణమూల్ కాంగ్రెస్ అసంతృప్తి**

లోక్‌సభ స్పీకర్ పదవికి కాంగ్రెస్ పోటీచేయ డంపై తృణమూల్ కాంగ్రెస్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసింది. స్పీకర్ పదవికి పోటీ చేయాలన్న అంశంపై ఇండియా కూటమి తమను సంప్రదిం చలేదని, ఏకపక్షంగా సురేష్ చేత నామినేషన్ దాఖలుచేయించిందని, ఈనిర్ణయంపై ఎలా స్పందించాలో పార్టీహైకమాండ్ నిర్ణయిస్తుందని పార్టీ ప్రకటించింది. మమ్మల్ని ఎవ్వరూ సంప్రదించలేదు. ఎలాంటి చర్చలు జరపలేదు. దురదృష్టవశాత్తూ ఏకపక్షంగా నిర్ణయించారని పార్టీ ఎంపి అభిషేక్ బెనర్జీ అన్నారు. లోక్‌సభలో రాహుల్ గాంధీతో మాట్లాడుతున్న అభిషేక్ ఈ విషయమై మాత్రం చర్చించలేదనిచెప్పారు. బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తృణ మూల్‌కాంగ్రెస్‌కు ఐటీవలికాలంలో ఇండియా కూటమితో అంతంతమాత్రంగానే సత్సంబం ధాలు కొనసాగుతున్నాయి. బెంగాల్ ఎన్నికల్లో సీట్ల పంపకం విషయంలో ఏర్పడిన తేడాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఇండియా కూటమి అధికారంలోకి వచ్చేందుకు బయటినుంచి మాత్రమే మద్దతిస్తామని ప్రకటించారుకూడా. ఇపుడు అదే వైఖరి స్పీకర్ ఎ న్నికలో కూడా కొన సాగుతోంది. తృణమూల్‌కాంగ్రెస్‌ను సంప్రదిం చకపోవడంపై టిఎంసి అసంతృప్తితో ఉన్నట్లు నేతలు పేర్కొన్నారు.

# రాష్ట్రాన్ని గాడిలో పెడతా


>> చేస్తే ఇదే గతి పడుతుందని పేర్కొన్నారు. ఐదేళ్ల వైఎస్సార్సీ పాలనలో రాష్ట్రాన్ని దోచుకుని నాశనం చేశారన్నారు. అలాంటి ఐదేళ్ల తన రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదని పేర్కొన్నారు. వైఎస్సార్సీ పాలనలో అరాచ కాలు, రౌడీయిజం, దోపిడీలు చేశారని చివరకు తనను సైతం జైలులో పెట్టారన్నారు. తాను ఏ తప్పు చేయలేదని తాను ఎవరికీ భయపడేది లేదన్నారు. తనకు ఎవరిపై కోపం లేదన్నారు.

**కష్టాలు ఉన్నాయని పారిపోను.. మహో సంకల్పంతో ముందుకెళ్తా:** వైఎస్సార్సీ ప్రభుత్వం రాష్ట్ర ఖజానా ఖాళీ చేసిందని అప్పులు వివరి తంగా ఉన్నాయని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. మోయలేని భారం ఉందని అయితే కష్టాలు ఉన్నాయని తాను పారిపోనని మహో సంకల్పంతో ముందుకు వెళ్తానని పేర్కొ న్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో అప్పులు వివ రాలు తీస్తున్నామని ఆర్థికశ్వేతపత్రం, పోలవ రం, సాగునీటి రంగం, అమరావతి, మద్యం విక్రయాలు, మైనింగ్ తదితరాలపై ఏడు శ్వేత పత్రాలను త్వరలోనే విడుదల చేస్తామన్నారు. ఇచ్చిన మాట మేరకు సిఎంగా మొదటి సంతకం 16347 పోస్టుల భర్తీకి మెగా డిఎస్సీ నిర్వ హణకోసం పెట్టానన్నారు. తొందరలోనే నిరుద్యో గులకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. అలాగే పెన్షన్లను పెంచామని జులై 1వతేదీ రాష్ట్రంలో ఉన్న 65.35లక్షల మందికి 7వేల రూపాయలు పెన్షన్ సొమ్మును సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికిపంపిణీ చేస్తామని పేర్కొన్నారు. వైఎ స్సార్సీ ప్రభుత్వం అమలు చేసిన ల్యాండ్ టైటి లింగ్ యాక్ట్ ఓ కుట్ర అని రైతుల భూములపై జగన్ వేసుకున్న బొమ్మలుతీసేసి పాసు పుస్తకా లు అందిస్తామన్నారు. రాష్ట్రంలో గంజాయి సాగు పై ఉక్కుపాదం మోపుతామని పేర్కొన్నారు.

**సూపర్‌సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తా :** సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తానని సిఎం చంద్రబాబునాయుడు పేర్కొ న్నారు. రాజధాని నగరం అమరావతిని నెం బర్‌వన్ సిటీ చేస్తానన్నారు. వైష్ణవి అనే యువతి ఎకరా పొలం అమ్మి 25లక్షలు అమరావతి నిర్మా ణంకు విరాళంగా అందించిందని మంచి ప్రతికి ఉండనేందుకు ఇది నిదర్శనమన్నారు. రాష్ట్రంలో ఒకేసారి 150 వోట్ల అన్న క్యాంటీన్లను అతి త్వరలో ప్రారంభిస్తామని మున్ముందు వాటి సంఖ్య మరింత పెంచుతామన్నారు. రాష్ట్ర ప్రజల ఆదాయం పెంచే బాధ్యత తనది అన్నారు. ప్రజల కోసం తాను కష్టపడతానని, తాను సాధారణ వ్యక్తిగా ఉంటానని పేర్కొ న్నారు. ప్రపంచంలో తెలుగుజాతి పిల్లలు నెం బర్‌వన్‌గా ఉండాలనేది తమ ఆకాంక్ష అన్నారు. 1997లో తాను తెచ్చిన డ్వాక్రా సంఘాలు దేశానికే ఆదర్శమయ్యాయన్నారు. ఆడపిల్లల్ని ఆర్థికంగా పైకి తెచ్చి ప్రపంచానికే ఆదర్శం చేస్తున్నారు. రాష్ట్ర ప్రజలు ఆనందంగా ఉం డాలన్నదే తన ఆలోచన అన్నారు. ప్రజల కోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమేనన్నారు. ఎన్డీయే గెలుపుకు యువత విశేషంగా కృషి చేసిం దన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్య త తనదేనన్నారు. తాను నిత్య విద్యార్థిని అని మంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తానని పేర్కొన్నారు. కాగా జోరు వానలోను సిఎం చం ద్రబాబునాయుడు తన ప్రసంగం కొనసాగించగా ప్రజలు సైతం అంతే ఉత్సాహంతో వర్షంలో తడుస్తూనే సిఎం ప్రసంగాన్ని ఆసక్తిగా విన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డా॥ కంచర్ల శ్రీకాంత్, రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పులివర్తి నాని, థామస్, భానుప్రకాష్, గురజాల జగన్మోహన్, ఆదిమూలం, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు గౌనివారి శ్రీని వాసులు, డా॥ సురేష్‌బాబు, గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, సికె బాబు, గాంధీ, చల్లాబాబురెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు సిఆర్ రాజన్ తదితరులు పాల్గొన్నారు.

# టెట్‌లో 58.4% మందికి అర్హత

>>6వరకు నిర్వహించిన టెట్‌కు 2,35,907 (88.90 శాతం) రాసారు. రెండు ప్రశ్నా పత్రా లుగా నిర్వహించిన ఈ పరీక్షల్లో 1,37,904 (58.4) శాతం మాత్రమే అర్హత సాధించినట్లు అధికారులు వెల్లడించారు. పేపర్-1ఎ(ఎస్జీటీ రెగ్యూలర్)కు 1,13,296 మంది హాజర య్యారు. 78,142మంది (66.32శాతం) అర్హత సాధించారు. పేపర్-1బి(ఎస్జీటీ స్పెషల్ ఎడ్యు కేషన్)కు 1700మంది దరఖాస్తు చేసుకున్నారు. 790(46.7శాతం) మంది క్వాలిఫై అయ్యారు. పేపరు2ఎ(ఎస్ఏరెగ్యూలర్)కు 1,19,500 మందిహాజరయ్యారు. వారిలో 60,846(50.96 శాతం) మాత్రమే అర్హత సాధించారు. పేపరు-2బి(స్పెషల్ ఎడ్యుకేషన్)కు 1,411 మంది హాజరు అయ్యారు. 1125 మంది(79.73) అర్హత సాధించారు. ఈ టెట్‌లో అర్హత సాధించని వారి కోసం మరో టెట్ కచ్చితంగా ఉంటుందని తెలి పారు. గతంలో తమ ప్రభుత్వం నిర్వహించి నట్లుగానే నిర్దిష్ట కాలవ్యవధిలో టెట్‌ను నిర్వ హిస్తామన్నారు. త్వరలో మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల చేస్తామన్నారు. ఎన్నికలల్లో ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని అమలు చేస్తామని స్పష్టం చేసారు. టెట్‌లో అర్హత సాధించిన వారికి ఎక్స్ వేదికగాను నారా లోకేష్ అభినందనలు తెలిపారు.



మంగళవారం కుప్పంలో సిఎం చంద్రబాబుకు చెక్కు అందిస్తున్న డ్వాక్రా మహిళలు

# అమరావతి నిర్మాణానికి 4.50 కోట్ల విరాళం

## సిఎం చంద్రబాబుకు చెక్కు అందించిన డ్వాక్రా మహిళలు

**కుప్పం, జూన్ 25 ప్రభాతవార్త :** రాజధాని అమ రావతి నగర నిర్మాణానికి చిత్తూరు జిల్లాలోని డ్వాక్రా సంఘాల మహిళలు భారీ విరాళం అం దజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకు మంగళవారం మహిళా సంఘాల తరఫున 4.50కోట్ల రూపాయల చెక్కును అందజేశారు. ఈసందర్భంగా డ్వాక్రా మహిళలను సిఎం చంద్ర బాబు అభినందించారు. అమరావతి పేరు అంటేనే ఓ బలం ఉందని డ్వాక్రా సంఘాలు భారీ ఎత్తున విరాళం అందించడం పట్ల వారిని అభినందించారు. అలాగే రామకుప్పం మండల టిడిపి అధ్యక్షుడు ఆనందరెడ్డి రూ.5 లక్షలు, కుప్పంమండల టిడిపి అధ్య క్షుడు ప్రేమ్ కుమార్ రూ.1లక్ష విరాళాలను సిఎం చంద్ర బాబుకు అందజేశారు.

# జులై 3వ వారంలో అసెంబ్లీ

>> స్వీకారం,స్పీకరు ఎన్నిక జరిగాయి.ప్రభు త్వం జులై నెలాఖరులోపు పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్ట వలసి ఉంది.గత ప్రభుత్వం మూడు నెలలకు ఓటాన్ అకౌంటు మాత్రమే ప్రవేశపె ట్టింది.ఈ ఆర్థిక ప్రణాళిక గడువు జులై నెలా ఖరుతో ముగియనుంది.కూటమి ప్రభుత్వ ప్రాధా న్యతలను దృష్టిలో ఉంచుకుని తాజా బడ్జెట్‌ను రూపకల్పన చేయనున్నారు..ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఉపసంహరణ,అన్నా క్యాంటీన్ల పునరు ద్ధరణతో సహా పలు ఇతర బిల్లులను కూడా ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఎన్నికల్లో కీలకంగా వాగ్దానం చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,మూడు సిలెండర్లు,18 ఏళ్ల దాటిన ప్రతి ఆడపిల్లకు వారి ఖాతా నెల,నెల ఆర్థిక ప్రోత్సాహం,పెంచిన పెన్షన్లు ఇతరాలకు ఈ సమావేశంలో బిల్లులు ప్రవేశ పెట్టి, ఆమోదిం స్తారు.ఈ సభలో అధికార ఎన్డీఏ కూటమికి 164మంది ఎంఎల్ఏలు, వై కాంగ్రెస్‌కు 11మంది శాసనసభ్యులు ఉన్నారు. సభలో వైకాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా లభిం చనందున ఆ పార్టీ ఎంఎల్ఏలు సాధారణ సభ్య లుగా పరిగణించబడతారు.

# ప్రతిపక్ష హోదా కల్పించండి

>> తీరు తీవ్ర ఆక్షేపణీయం అన్నారు.ముఖ్య మంత్రి, మంత్రుల తరువాత తనకు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఇవ్వడాన్ని ఆయన ఆక్షేపించారు..తమకు విపక్ష హోదా ఇవ్వరాదని ముందే నిర్ణయించుకున్నారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి,మంత్రుల తరువాత తనతో ప్రమాణం చేయించడం అసెంబ్లీ నియమావళికి విరుద్ధమని లేఖలో జగన్ పేర్కొన్నారు. విపక్షం లో ఎక్కువ సీట్లు ఉన్నవారికే ప్రతిపక్షహోదా ఇవ్వాలని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారన్నారు. అంతే తప్ప, ప్రతిపక్ష హోదా శాతం సీట్లు ఉండాలని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేసారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంతో పాటు స్పీకరు కుడా శత్రుభావంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చచ్చేదాకా కొట్టాలంటూ స్పీకరు మాట్లాడిన వీడియోలు వైరల్ అవుతున్నా యన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో తాము అసెం బ్లీలో తాము గొంతు విప్పి మాట్లాడే పరిస్థితులు లేవని భావిస్తున్నామన్నారు. స్పీకరుగా ఎన్నికైన తరువాత అసెంబ్లీ వెలుపల తమరు మాట్లాడిన మాటలు పరిశీలించుకో వాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఇటువంటి నిబంధన పాటిం చలేదన్నారు. లోక్‌సభలో 1984లో తెలుగుదేశం పార్టీకి 543స్థానాలకు జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ 30సీట్లు గెలుచుకుంది. సభలో 10శాతం సీట్లు లేకపోయినప్పటికి అప్పుడు ఆ పార్టీకి చెందిన పర్వతనేని ఉపేంద్ర ప్రతిపక్షనా యకుడు చేసారన్నారు. శాసన చట్టసభ నియామ వళిని అనుసరించి తమకు ప్రతిపక్ష హోదా కల్పించాలని జగన్ స్పీకరు తన లేఖలో కోరారు. ఇక ఏపీ అసెంబ్లీలో 175సీట్లుండగా అధికా రంలో ఉన్న కూటమి పక్షాలకు 164 సీట్లు ఉన్నాయి. ఇందులో 21 సీట్లు జనసేనకు. 8 బిజెపికి ఉంది. మిగిలినవి టీడీపీకి ఉన్నాయి. వైకాంగ్రెస్‌పార్టీకి 11 సీట్లు ఉన్నాయి. మొత్తం సీట్లలో 10శాతం అంటే 18 సీట్లు లేనందున వైకాంగ్రెస్ పార్టీ సభ్యులు సాధారణ శాసన సభ్యులుగా పరిగణించబడతారని శాసనసభా వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ ప్రకటిం చారు. ఇదే అంశాన్ని స్పీకరు అయ్యన్న పాత్రుడు ప్రస్తావించారు. ఈ క్రమంలో తమకు ప్రతిపక్ష హోదా కల్పించాలని కోరుతూ వైకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్ లేఖ రాసారు.

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:25/06/24

DAY - SINGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 859521
2nd Prize Rs.7000/- 01592
3rd Prize Rs.3500/-
14880 28486 28750 28918 33678
35511 39463 55077 96227 98259
4th Prize Rs.200/-
0512 3084 3520 3547 4363 4930 6097
7476 7931 9903
5th Prize Rs.100/-
0367 0933 1088 1145 1804 2137 2902
4049 8155 8484
6th Prize Rs.50/-
0357 1755 3130 4699 6131 7648 9259
0661 1823 3335 4704 6234 7955 9291
0782 1936 3504 4774 6327 8117 9302
0825 1973 3517 4814 6435 8297 9478
0909 2145 3701 4982 6437 8325 9516
0959 2152 3725 4987 6562 8410 9534
0985 2224 3779 5248 6634 8464 9557
0992 2342 3794 5303 6704 8471 9679
1072 2428 3911 5325 7103 8503 9727
1082 2531 3956 5471 7128 8735 9898
1093 2759 3992 5678 7149 8858
1103 2947 4055 5754 7276 8892
1369 2984 4305 5844 7383 8916
1676 3106 4521 5940 7458 8940
1751 3114 4527 5982 7606 9199

DAY - KUIL SERIES Dr No:245
1st Prize Rs.100000/- 846940
2nd Prize Rs.7000/- 64268
3rd Prize Rs.3500/-
03252 13508 14238 15114 23801
48061 53373 55377 80572 98854
4th Prize Rs.200/-
0102 1507 2911 3069 3169 3403 5317
8158 8670 9925
5th Prize Rs.100/-
0315 2621 3049 3188 3310 3426 4286
7142 9306 9759
6th Prize Rs.50/-
0125 1320 3027 4463 6293 7248 9160
0243 1369 3129 4747 6307 7458 9251
0258 1441 3269 4771 6308 7487 9460
0286 1513 3424 5116 6321 7892 9498
0294 1565 3595 5170 6330 7966 9652
0401 1582 3598 5379 6352 8156 9758
0543 1793 3837 5409 6522 8293 9811
0597 1953 3958 5497 6534 8364 9837
0604 2261 4020 5649 6651 8434 9943
0743 2281 4027 5688 6705 8499 9954
0817 2340 4036 5775 6974 8568
1046 2366 4138 5795 7028 8582
1088 2403 4294 6255 7123 8990
1184 2767 4312 6262 7161 9059
1278 2872 4348 6291 7200 9068

ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:25/06/24

DAY - ROSA SERIES Dr No:245
1st Prize Rs.100000/- 986159
2nd Prize Rs.7000/- 87710
3rd Prize Rs.3500/-
04909 17164 28866 34618 50844
53392 62724 69810 72535 81933
4th Prize Rs.200/-
0328 1135 2831 2984 3324 3799 4072
4282 8021 9575
5th Prize Rs.100/-
0280 0364 1353 2575 2622 2742 5249
5431 5583 6803
6th Prize Rs.50/-
0005 1412 2605 3939 5354 7073 9089
0455 1573 2875 4040 5374 7136 9108
0517 1626 2889 4051 5562 7176 9294
0619 1627 2901 4053 5569 7850 9331
0772 1628 3128 4374 5727 7862 9432
0904 1701 3185 4561 5768 7956 9453
0962 1741 3202 4595 5839 7976 9630
0967 1773 3240 4670 5943 7998 9702
1147 2149 3248 4784 5996 8130 9765
1166 2384 3255 4827 6106 8182 9818
1167 2422 3313 4832 6453 8438
1213 2449 3433 4957 6670 8556
1232 2466 3764 5050 6829 8681
1283 2584 3776 5079 6912 8827
1336 2601 3808 5217 6941 8886

DAY - DEAR SERIES Dr No:245
1st Prize Rs.100000/- 332877
2nd Prize Rs.7000/- 24669
3rd Prize Rs.3500/-
06110 10409 13766 14555 36175
51449 59328 66197 74734 91713
4th Prize Rs.200/-
0296 2453 3278 3436 5037 6381 7758
8043 9183 9999
5th Prize Rs.100/-
0739 1049 1744 2047 3004 3707 3761
4982 8299 8999
6th Prize Rs.50/-
0029 1372 3015 4690 6184 7444 9045
0229 1392 3308 4828 6301 7475 9068
0394 1408 3445 4980 6319 7623 9083
0424 1437 3448 4988 6372 7647 9143
0541 1469 3513 5288 6436 7726 9466
0717 1609 3675 5348 6470 7790 9610
0748 1645 3733 5500 6667 7829 9627
0842 2008 3854 5522 6682 8093 9673
0846 2257 3995 5711 6712 8167 9887
0906 2588 4057 5904 6809 8263 9916
0915 2687 4229 5943 6850 8280
0940 2708 4253 6065 6913 8589
0955 2805 4261 6077 6986 8667
0971 2924 4288 6080 7342 8724
1371 2962 4556 6118 7427 8795

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:25/06/24

DAY - THANGAM SERIES Dr No:245
1st Prize Rs.100000/- 159331
2nd Prize Rs.7000/- 38263
3rd Prize Rs.3500/-
09795 19841 46007 58517 61534
71110 76079 80272 86666 99811
4th Prize Rs.200/-
0137 0678 1618 4281 5741 6037 7063
7363 7874 8532
5th Prize Rs.100/-
0060 0361 5196 5481 5690 6002 6716
7622 7749 9064
6th Prize Rs.50/-
0334 1749 3392 5061 6851 8318 9303
0346 2024 3415 5073 7222 8323 9349
0410 2265 3463 5098 7231 8391 9363
0574 2348 3538 5211 7234 8436 9439
0583 2434 3608 5263 7253 8673 9461
0833 2480 3613 5323 7268 8778 9678
0964 2527 3772 5637 7398 8794 9700
0986 2920 3809 6012 7663 8828 9721
1007 2928 3886 6088 7761 8841 9802
1025 3100 3929 6096 7870 8848 9825
1182 3128 4394 6246 7898 8929
1191 3159 4558 6336 7941 8961
1279 3180 4587 6372 7965 9008
1327 3219 4908 6630 8081 9025
1405 3390 4946 6761 8306 9044

DAY - VAIRAM SERIES Dr No:104
1st Prize Rs.50000/- 449225
2nd Prize Rs.7000/- 82683
3rd Prize Rs.3500/-
06137 10466 11227 17215 23684
48130 54218 58864 87958 94673
4th Prize Rs.200/-
2294 4461 5160 5220 5708 6120 6389
6689 6892 9419
5th Prize Rs.100/-
1177 1384 2052 2383 3897 4184 6351
8945 8954 9823
6th Prize Rs.50/-
0052 1652 3220 4884 6112 7525 9004
0105 1725 3229 5047 6133 7710 9048
0135 1739 3297 5071 6149 7859 9137
0306 1906 3326 5219 6305 7967 9310
0398 2142 3422 5358 6325 8118 9477
0510 2150 3425 5366 6558 8204 9537
0531 2184 3552 5400 6644 8327 9576
0534 2243 3619 5497 6727 8559 9659
0808 2266 3697 5562 6893 8628 9668
0810 2475 4045 5572 6899 8640 9834
0834 2627 4210 5621 6919 8684
1306 2754 4573 5864 7028 8693
1317 2807 4596 5906 7297 8747
1446 2873 4854 5946 7301 8773
1605 2934 4861 5958 7348 8876

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:25/06/24

DAY - NALLANERAM SERIES Dr No:245
1st Prize Rs.50000/- 268685
2nd Prize Rs.7000/- 09913
3rd Prize Rs.3500/-
02812 19727 29338 31898 39475
39557 45872 58091 66843 84726
4th Prize Rs.200/-
2016 3308 4319 4721 5085 7329 7993
8264 8785 9083
5th Prize Rs.100/-
1264 3186 3931 4217 6832 6858 6966
7748 7830 8377
6th Prize Rs.50/-
0196 1608 2772 4708 6218 7792 9321
0316 1625 2773 4743 6294 7997 9410
0440 1726 2930 4820 6325 8022 9480
0637 1768 2945 5023 6674 8335 9486
0643 1818 3094 5173 6736 8402 9500
0656 1868 3279 5194 6838 8439 9518
0925 1870 3515 5212 6975 8481 9633
0969 1997 3550 5285 7333 8553 9636
0976 2145 3691 5355 7344 8616 9688
1020 2155 3715 5467 7456 8681 9881
1137 2241 3957 5502 7459 8925
1278 2346 4259 5624 7548 8993
1279 2434 4440 5746 7713 9001
1383 2485 4441 5856 7731 9032
1421 2690 4619 6182 7758 9176

DAY - MANI SERIES Dr No:104
1st Prize Rs.50000/- 173493
2nd Prize Rs.7000/- 99921
3rd Prize Rs.3500/-
01577 06776 14422 20248 20434
35370 55411 84705 84706 92165
4th Prize Rs.200/-
1827 2037 2350 6316 7236 7437 7639
8666 9114 9814
5th Prize Rs.100/-
0979 1069 3940 3982 4322 4481 6245
7666 8204 9856
6th Prize Rs.50/-
0036 1997 3001 4014 5337 7159 8676
0048 2013 3229 4034 5387 7347 8777
0100 2046 3376 4042 5393 7564 8830
0761 2124 3391 4071 5434 7614 8939
0773 2126 3424 4095 5453 7793 9062
0808 2181 3489 4106 5661 8017 9335
0837 2373 3504 4209 5951 8171 9588
1105 2376 3538 4586 6194 8180 9688
1552 2379 3587 4723 6281 8222 9891
1613 2450 3620 4801 6284 8334 9955
1693 2452 3626 4908 6314 8380
1858 2484 3692 4995 6339 8427
1873 2644 3811 5042 6531 8476
1912 2667 3831 5110 6543 8562
1957 2756 3887 5216 6738 8669

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:25/06/24

DAY - KUMARAN SERIES Dr No:245
1st Prize Rs.50000/- 726804
2nd Prize Rs.7000/- 49783
3rd Prize Rs.3500/-
02554 23220 41784 58480 67763
70851 73620 78116 85439 88622
4th Prize Rs.200/-
0384 1943 2493 4914 5055 5835 7127
7466 8567 9825
5th Prize Rs.100/-
0051 0446 1569 2599 3559 4435 6225
6691 7079 8400
6th Prize Rs.50/-
0015 1199 2245 3741 5262 6865 8942
0115 1263 2293 3801 5393 6894 9039
0273 1410 2691 3843 5503 6907 9076
0368 1543 2760 3894 5518 7035 9221
0374 1565 2915 4223 5962 7169 9241
0557 1716 2918 4508 6028 7373 9510
0610 1745 3136 4521 6209 7478 9679
0620 1796 3153 4702 6226 7606 9685
0633 1933 3198 4837 6262 7775 9705
0788 1937 3199 4875 6362 7820 9728
0954 2044 3277 5017 6466 8067
1035 2058 3285 5127 6503 8194
1050 2095 3424 5155 6569 8709
1149 2113 3562 5183 6609 8736
1188 2185 3587 5187 6644 8794

DAY - VISHNU SERIES Dr No:245
1st Prize Rs.50000/- 538618
2nd Prize Rs.7000/- 63537
3rd Prize Rs.3500/-
00147 09064 27800 31773 66324
66573 73432 80488 83417 93479
4th Prize Rs.200/-
0125 0832 2891 3901 6178 6482 8212
8812 8880 8936
5th Prize Rs.100/-
0046 0321 1028 2841 3403 6431 6887
7235 8496 9535
6th Prize Rs.50/-
0051 1555 3106 4299 5389 6905 8699
0081 1574 3180 4462 5411 6911 8756
0083 1726 3351 4469 5502 6961 8925
0132 1749 3425 4536 5766 7008 9078
0306 1812 3467 4546 6209 7289 9254
0475 1909 3633 4848 6253 7504 9590
0708 1961 3652 4989 6277 7605 9772
0750 2397 3657 5078 6300 7653 9777
0906 2425 3664 5116 6490 7703 9879
1053 2445 3692 5143 6653 7802 9914
1070 2558 3794 5210 6693 7876
1078 2813 3803 5257 6748 7970
1431 2874 3926 5264 6805 8097
1475 2916 3928 5336 6821 8263
1540 3022 4223 5340 6866 8579

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:25/06/24

SWARNALAXMI SERIES Dr No:245
1st Prize Rs.50000/- 728205
2nd Prize Rs.7000/- 52668
3rd Prize Rs.3500/-
17472 28705 39532 41614 52212
63229 74209 85372 85877 96143
4th Prize Rs.200/-
0147 1139 2721 3998 4687 5196 6949
7675 8636 9132
5th Prize Rs.100/-
1888 2392 2647 5289 5392 7090 7129
8758 9441 9524
6th Prize Rs.50/-
0013 1572 2960 4216 5959 7570 8961
0266 1811 2975 4220 6277 7637 9047
0650 2025 2988 4274 6287 7736 9136
0760 2109 3068 4343 6397 7779 9249
0774 2193 3080 4623 6560 7848 9483
0813 2207 3090 4692 6590 7962 9713
0996 2255 3332 4728 6591 8044 9734
1053 2260 3379 4857 6756 8212 9844
1068 2431 3492 5150 6762 8220 9849
1084 2517 3644 5208 6860 8464 9869
1119 2553 3723 5444 6913 8634
1235 2764 3741 5733 6980 8696
1246 2792 3858 5829 7315 8697
1292 2847 3916 5919 7342 8763
1567 2908 4173 5926 7488 8944

DAY - LION SERIES Dr No:104
1st Prize Rs.50000/- 638888
2nd Prize Rs.7000/- 62511
3rd Prize Rs.3500/-
16649 27767 38519 49165 49816
51455 62830 73235 84857 95402
4th Prize Rs.200/-
0068 0588 3866 5098 5686 6144 6648
6989 7285 9073
5th Prize Rs.100/-
0665 1921 2056 2100 3027 3557 5632
7920 8259 8457
6th Prize Rs.50/-
0037 1742 3168 4714 6487 7682 8903
0097 1769 3422 4817 6759 7769 9035
0178 1977 3619 4936 6877 7772 9574
0339 2002 3625 5167 7071 7811 9590
0475 2019 3647 5320 7231 7903 9652
0610 2160 3793 5374 7288 7984 9705
0632 2181 3848 5375 7294 8318 9782
0655 2378 3926 5386 7366 8334 9796
0804 2516 4225 5518 7367 8343 9995
1065 2649 4244 5524 7460 8386 9997
1297 2676 4298 5669 7516 8540
1302 2778 4411 5706 7521 8626
1356 2849 4539 6096 7525 8680
1643 2850 4612 6321 7559 8730
1688 3100 4642 6453 7603 8898

# ఉద్యోగులు నా కుటుంబసభ్యులే

>> స్థానని అన్నారు. మొదట మీ బాధలు ఆసాంతం వినేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. అప్పటికపుడు పూర్తి చేసేసమస్యలు ఉంటేయుద్ధ ప్రాతి పదికన స్పందిస్తానని తెలిపారు.

**ఎపి జేఏసి అమరావతి వినతి:** కొత్త జిల్లాలకు సంబంధించి డిఎల్పీఓ పోస్టులను ప్రతి జిల్లాకు పూర్తిస్థాయిలో ఇవ్వాలని, పంచాయతీ డివిజ నల్ అధికారి లేదా దానికి తగిన హోదా కలిగిన అధికారులతో వాటిని భర్తీ చేయాలని ఆంధ్రప్ర దేశ్ డిస్ట్రిక్ట్ అండ్ డివిజనల్ పంచాయతీ ఆఫీ సర్స్ అసోసియేషన్ అమరావతిసభ్యులు కోరారు.

# ప్రతి ఎకరానికి నీరందాలి

>> చా, గండ్లకమ్మ, పులిచింతల ప్రాజెక్టులను పట్టించుకోకపోవడంతో అవి ధ్వంసమైన విష యం తెలిసిందే అన్నారు. సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాజెక్టుల వద్ద రిజర్వాయర్ వద్ద మరమ్మత్తు పనులు చేపట్టా లని మంత్రి సూచించారు. నదుల అనుసంధానం ద్వారా కరువు రహిత రాష్ట్రంగా సస్యశ్యామల మయ్యే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి తెలిపారు. అనంతరం మంత్రి కార్యాలయంలో పాత్రికేయ సమవేశంనిర్వహించి రైతు శ్రేయస్సు కోసం ప్రభుత్వం తీసుకోబోతున్న చర్యలను వివరించారు. దవళేశ్వరం, నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి విడుదల చేసే నీటిని దుర్వినియోగం చేసుకోవడానికి ముందస్తు ప్రణా ళికలు రూపొందిస్తున్నామని, అన్నదాతకు సేవ చేసే మహాభాగ్యం నీటి పారుదల శాఖకు ఉన్న ఒక అద్భుతమైన అవకాశం అని మంత్రి రామా నాయుడు పాత్రికేయులకు స్పష్టంచేశారు.

# అమరావతిలో అభివృద్ధి పనులు వేగవంతం

>> వివరించారు. ముందుగా చెప్పినట్లుగానే ఒక నిర్దిష్ట వ్యవధిలో నగర నిర్మాణం జరు గుతుందన్నారు. రాజధా నిలో చాలా చోట్ల రహ దారులను తవ్వేశారు. భవనాల్లో విలువైన వస్తువులు చోరీ అయ్యాయి. వీటిని సమకూ ర్చాలి. మౌలిక సదుపాయాలను అందుబాటు లోకి తీసుకురావాలి. ఆ దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి' అని అన్నారు. గత వైకాపా ప్రభుత్వం మూసివేసిన అన్న క్యాంటీన్లను వంద రోజుల్లో పునరుద్ధరిస్తామని నారాయణ వెల్లడించారు. తొలి దశలో 183, రెండో దశలో మరో 20 క్యాంటీన్లను ప్రజలకు అందుబాటు లోకి తెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. పాడైన క్యాంటీన్ల మరమ్మతులు, ఫర్నీచర్ సమీకరణకు అధికారులకు ఆదేశాలి చ్చామని తెలిపారు. సంక్షేమానికి, అభివృద్ధికి ప్రాధాన్య తను ఇస్తూ తమ ప్రభుత్వం అడుగులు ముం దుకు వేస్తుందన్నారు.

# వలంటీర్ల రాజీనామాలపై కౌంటర్ దాఖలు చేయండి

>> హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసారు. ఎ టిషనర్ తరపు న్యాయవాది పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదనలు వినిపిస్తూ..మూకుమ్మడి రాజీనామాలు నిష్పాక్షిక ఎన్నికల ప్రక్రియపై ప్రతికూల ప్రభా వం చూపుతాయన్నారు. గత ప్రభుత్వంలోని మంత్రులు తమను బలవంతంగా రాజీనామాలు చేయించారని వాలంటీర్లు స్వచ్ఛం దంగా ముం దుకొచ్చి రాణాల్లో తాజాగా ఫిర్యా దులు చేస్తు న్నారని వివరించారు. మూకుమ్మడి రాజీనామాల వ్యవహారాన్ని తేల్చాలని కోరారు. దీనిపై ప్రభుత్వ, ఈసీల వైఖరి కోరాలని అన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయ మూర్తి కౌంటర్‌దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభు త్వం, ఈసీలను ఆదేశిస్తూ విచా రణను జులై 22కివాయిదా వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 62,571 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని ఏప్రిల్ 24న జరిగిన విచారణ సందర్భంగా ఈసీ హైకో ర్టుకు వివరించింది. అయితే మిగిలిన వారిని ఏమీ చేస్తారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించినట్లు న్యాయవాదులు అం దించిన సమాచారం.

# విపక్షనేతగా రాహుల్

>> కూటమి నేతలంతా సమావేశం అయ్యారు. ప్రతిపక్ష నేతగా రాహుల్‌ని ఎంపికచేయడంతోపాటు స్పీకర్ ఎన్నికనేపథ్యంలో బుధవారంచేపట్టనున్న కార్యాచరణపైనా సమగ్రచర్చలు జరిపారు. లోక్‌సభ స్పీకర్ అంశంలో అధికారప్రతిపక్షాల మధ్య ఏకాభిప్రాయం కుదరక సభాపతి ఎన్నిక అనివా ర్యమైన నేపథ్యంలోప్రతిపక్ష కూటమినంతా ఏకతాటిపైకి తీసుకురావాల్సినఅవసరం ఏర్పడింది. ఈనేపథ్యంలోనే ప్రతిపక్షనేత బాధనయతలను రాహుల్ స్వీకరించారు. ఢిల్లీలో నిర్వహించిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో పార్టీ అధిష్టానం ఇప్పటికే ఆయన్ని లోక్‌సభలోప్రతిపక్ష నేతగా ఎంపికచేసినప్పటికీ రాహుల్ తననిర్ణయాన్ని వెల్లడించలేదు. తాజాగా ఇండియా కూటమి నేతలంతా రాహుల్‌పేరును బలపరచడంతో ఆయన బాధ్యతలు స్వీకరించేందుకు ముందుకువచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 26-06-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
జ్యేష్ఠమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం,
పంచమి రా. 8.56,
ధనిష్ఠ మ. 1.04,
వర్జ్యం రా. 7.50-9.20,
దు.ఉ. 11.52-12.45,
శుభసమయం : ఉ. 6.00-7.00,
సా. 7.00-7.40
రాహుకాలం : మ. 12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక ప్రగతి సాధిస్తారు. పాత బాకీలు వసూలవుతాయి. వాహనాలు కొనుగోలు చేస్తారు.

**వృషభం :** ముఖ్యమైన వ్యవహారాలలో ఎదురైన ఆటంకాలు మిత్రుల సహాయంతో తొలగుతాయి.

**మిథునం:** కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఆకస్మిక ధనలాభం. నూతన వస్తు సేకరణ

**కర్కాటకం :** బంధువులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి ముఖ్యసమాచారం అందుతుంది.

**సింహం:** ఋణబాధలు తొలగుతాయి. ఆర్థిక పరిస్థితి అనుకలంగా వుండును. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**కన్య :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. స్వల్ప ధనలాభం పొందుతారు.

**తుల :** ప్రముఖుల పరిచయాలు. కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ఆశా జనకంగా ఉంటుంది.

**ధనుస్సు:** సోదరులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమై ప్రశాంతత పొందుతారు.

**మకరం:** మిత్రుల నుండి ఎదురైన వత్తిడులు కొంత వరకు తొలగుతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**కుంభం:** క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. విలువైన ఆభరణాలు కొనుగోలు చేస్తారు.

**మీనం :** మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక పరిస్థితి అను కూలంగా వుండును.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



# డా.బైరెడ్డి శబరికి ప్రధాని నరేంద్ర మోడీ అభినందనలు

**నంద్యాల, జూన్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** నంద్యాల పార్లమెంటు సభ్యురాలు డా.బైరెడ్డి శబరికి ప్రధాని నరేంద్రమోదీ అభినందనలు, తన అశీస్సులు తెలిపారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్రమోధీని ఎంపీ డా.బైరెడ్డి శబరి కలిసి తన ఆశీస్సులు తీసుకున్న సందర్భంలో నంద్యాల పార్లమెంటు యొక్క విశిష్టతను వివరిస్తు నంద్యాల పార్లమెంటు నుండి ఎంపీ లుగా ఎన్నికైనా నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా, పివి నరసింహారావు ప్రధాన మంత్రిగా, పెండెకంటి వెంకటసుబ్బయ్య కేంద్రమంత్రిగా, రాష్ట్రాల గవర్నర్లుగా, ఉత్తమ పార్లమెంటరి యన్‌గా గుర్తింపు తెచ్చారని వివరించాగా డా.శబరి కూడ అదేస్థాయిలో రాణించాలని, తన సంపూర్ణ సహకారం నంద్యాల పార్లమెంటులోని ప్రజలందరికి ఉంటుందని ప్రధాని మోధీ శబరికి భరోసా నిచా ్చరు. ఈసందర్భంగా బైరెడ్డి శబరితో పాటు ఆమె భర్త డా.శివచరణ్‌రెడ్డి, తండ్రి మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, తల్లి బైరెడ్డి భారతమ్మ, చిన్నాన బైరెడి ్డ విష్ణువర్ధన్‌రెడ్డి, చెల్లెలు బైరెడ్డి శర్వానిలు ప్రధాని నరేంద్ర మోధీని కలిసిన వారిలో ఉన్నారు.

# పోలో మని పనులు : పూర్తి కాక అగచాట్లు

## మూడేళ్లు గడుస్తున్నా పునాదులు దాటని వరదరాజస్వామి ఆలయం

## మొండిగోడలకే పరిమితమైన కుమారస్వామి కొండ పనులు

**శ్రీకాళహస్తి,జూన్ 25 ప్రభాతవార్త : శ్రీకాళ హస్తీశ్వరాలయం సారధ్యంలో గత పాలకులు పోలోమని అభివృద్ధి పనులంటూ ఉన్న కట్టడాలను కూల్చి కొత్త కట్టడాలకు శ్రీకారం చుట్టారు.మాస్టర్ ప్లాన్ అమలుకు సంబంధించి పట్టించుకొని పాలకులు దేవాదాయశాఖ నిధులను మంచినీళ్ళ ప్రాయంగా కేటాయించిన పాలకులు ఆ పనులను పూర్తి చేయించటంలో వెనుబడ్డారు.కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవటంతో మొండిగోడలు దర్శనమిస్తున్నాయి. అవసరం లేని పనులకు లక్షలకు లక్షలు కేటాయించారు. రూ.34లక్షలు అస్మదీయ కాంట్రాక్టర్ చెల్లించి ఏడాదిన్నరగా ప్రారంభించక తాళాలు తగిలించిన దృశ్యాలు చర్చనీయాంశంగా మారింది.**

శ్రీకాళహస్తీశ్వరాలయం రూపు రేఖలు తీర్చి దిద్దాలని మరో పాతికేళ్ళకు వచ్చే భక్తుల సౌకర్యాల కల్పనకు 2016-17లో నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మాస్టర్ ప్లాన్‌ను రూపకల్పన చేసారు.ఇందుకు 3.54 ఎకరాల భూసేకరణ గావించారు. సుమారు 125ఇళ్ళను స్వాధీనం చేసుకున్నారు. ఇందుకు రూ.100కోట్లు వెచ్చించారు. మొదటి దశ పనులకు 84కోట్లతో టెండర్లను సిద్దం చేసారు. 2019 ఎన్నికల్లో ప్రభుత్వం మారింది. అన్ని రివర్స్ అయ్యాయి. అందులో శ్రీకాళహస్తీశ్వరుని మాస్టర్ ప్లాన్‌కూడా మరో 'కన్సల్టెన్సి'కి' అప్పగించారు. ఐదేళ్ళ పాటు ఆ కన్సల్టెన్సి పరిశీలనలకే పరిమితమైంది. దాంతో శ్రీకాళహస్తీశ్వరుని మాస్టర్ ప్లాన్ అమలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు మారింది.

**మూడేళ్ళలో రూ.కోట్ల పనులు: మాస్టర్ ప్లాన్ మూలకు:**



అర్థాంతరంగా పనులు ఆగిన ఆలయాలు

శ్రీకాళహస్తీశ్వరాలయం మూడేళ్ళలో రూ.కోట్ల పనులు చేపట్టారు. పనులన్నీ టెండర్ల ముసుగులో అస్మదీయులకు పంచిపెట్టారు. శివయ్య నిధులను పప్పు బెల్లాల్లా ఒకరిద్దరు కంట్రాక్టర్ల ముసుగులో దండుకున్నారు. పోలో మని పనులు చేసారు.అయితే మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన పనుల గురించి 'కన్సల్టెన్సి' ముసుగుతో ప్రభుత్వం ఐదేళ్ళ పాటు కాలయాపన చేసింది. రాష్ట్రంలోని ఏ దేవాలయంలో కూడా అభివృద్ధి పనులు చేపట్టలేదు. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయం సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దటానికి రూపకల్పన చేసిన మాస్టర్ ప్లాన్‌మూల పడింది.

**మొండిగోడలతో దర్శన మిస్తున్న అభివృద్ధి:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన శిల్పి పనులను గత పాలకులు అస్మదీయులకు అందించారు.పట్టణ నడిబొడ్డులో ఉన్న కట్టడాలు దిష్టిబొమ్మల్లా దర్శన మిస్తుంటే పరిశీలకులు చర్చించుకుంటున్నారు.శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన బిక్షాలగాలిగోపురం సమీపంలో వాహనాల మండపం పదేళ్ళుగా సాగుతూనే ఉంది. అయితే ఆ కాంట్రాక్టర్‌పై ఇంజనీరింగ్‌శాఖ ఎలాంటి చర్యలు తీసుకోదు. కారణమేమిటో ముక్కంటీశునికే ఎరుక. ఇక మొదట రూ.నాలుగుకోట్ల ప్రతిపాదనలతో ప్రారంభమై రూ.7కోట్లతో టెండర్లు పిలిచిన పనులను ఓ కాంట్రాక్టర్ పేరుతో ఏ మాత్రం అనుభవం లేని ఓ ఆస్మదీయునికి అప్పగించారు.

# 11 రోజులు పవన్ వారాహి దీక్ష



వారాహి అమ్మవారి దీక్షాదుస్తుల్లో పవన్ కల్యాణ్

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ 11 రోజుల పాటు వారాహి అమ్మవారి దీక్షకు సిద్ధం అవుతున్నారు. ఈ నెల 26వ తేదీ నుంచి వారాహి అమ్మవారి దీక్షను పవన్ కల్యాణ్ చేపట్టనున్నారంటూ జనసేన ప్రకటించింది. ఈ నెల 26వ తేదీ నుంచి 11 రోజులపాటు దీక్షలో ఉండనున్నారు.దీక్షా సమయంలో పాలు, పండ్లు, ద్రవాహారం తీసుకుంటారు. అయితే, గత ఏడాది, జూన్ మాసంలో వారాహి విజయ యాత్ర చేపట్టారు పవన్ కల్యాణ్. ఆ యాత్ర సందర్భంలోనూ వారాహి అమ్మవారికి పూజలు నిర్వహించి దీక్ష చేపట్టారు. ఇక వారాహి విజయ యాత్ర విజయవంతం కావడమే కాదు..ఆ యాత్ర సంకల్పం కూడా నెరవేరింది. ప్రతిపక్షాల ఓట్లు చీలకుండా చూస్తానని ప్రకటించిన పవన్ కల్యాణ్. అదే తరహాలో టీడీపీ-జనసేన-బీజేపీ ఒకే తాటిపైకి రావడానికి కీలకంగా పనిచేశారు. ఇక, కూటమి గెలుపుకోసం ఆయన శక్తి వంచన లేకుండా కృషి చేశారు. కూటమి విజయంలో వారాహి విజయ యాత్ర కీలక భూమిక పోషించిందని చెబుతారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తిరుగులేని విజయాన్ని అందుకోవడం జనసేన పోటీ చేసిన (21 అసెంబ్లీ, రెండు పార్లమెంట్) అన్ని స్థానాల్లో విజయ కేతనం ఎగరవేయడంతో ఆ పార్టీ శ్రేణులు ఫుల్ జోషల్లో ఉన్నారు. ఇదంతా వారాహి అమ్మవారి వల్లే సాధ్యమైందని నమ్ముతున్నారు. ఈ నేపథ్యంలోనే పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ 11 రోజుల పాటు దీక్ష చేపట్టాలని నిర్ణయానికి వచ్చారు.దీక్ష కాలంలోను పవన్ ప్రభుత్వ కార్యక్రమాలన్నింటిలోను పాల్గొం టారు. దీక్షలోనే ఆయన వచ్చే రెండు, మూడు రోజుల్లో పిఠాపురం వెళ్ళే అవకాశం ఉందంటున్నారు.

# తెలుగు రాష్ట్రాల పర్సనల్ విభాగం అధికారులకు పదోన్నతులు

**గుంతకల్లు రైల్వే, జూన్ 25 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వేజోన్‌లో పని చేస్తున్న సిబ్బంది వ్యవహారాల (పర్సనల్) విభాగం అధికారులకు పదోన్నతులు కల్పించి స్థానచలనం గావిస్తు సంబంధిత ఉన్నతాది కారులు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుం విజయవాడ డివిజన్ సీనియర్ డిపిఓగా పని చేస్తున్న కట్టా ఆనంద్‌ను రాయనపాడు (గుంటుపల్లి) డిప్యూటీ చీఫ్ పర్సనల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. ఆయన స్థానంలో ప్రస్తుతం రాయనపాడు వ్యాగన్ వర్క్‌షాప్‌లో వర్క్‌షాప్ పర్సనల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న ఎజెవి ప్రకాష్‌కుమార్‌ను జెఎ హోదాలో పదోన్నతి కల్పించి విజయవాడ సీనియర్ డిపిఓగా నియమించారు. అలాగే తిరుపతి క్యారేజ్ రిపేర్ వర్క్‌షాప్‌లో డబ్ల్యూఓగా పని చేస్తున్న వి.అరుణ్‌కుమార్‌ను డిప్యూటీ సిపిఓ పదోన్నతి కల్పించి అక్కడే సర్దుబాటు చేస్తారు. సికింద్రాబాద్‌లోని రైల్వే నిర్మాణాల విభాగం సీనియర్ పర్సనల్ ఆఫీసర్‌గా పని చేస్తున్న డి.మాలతీకి కూడా జెఎ గ్రేడ్ హోదాలో పదోన్నతి కల్పించినట్లు పేర్కొన్నారు.

# ఆ ఛానళ్ల ప్రసారాలు పునరుద్ధరించండి

## ఢిల్లీ హైకోర్టు కీలక ఉత్తర్వులు

**విజయవాడ,జూన్25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో నిలిపివేసిన కొన్ని చానళ్ళ ప్రసారాలను పునరుద్దారించాలంటూ ఢిల్లీ హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది.భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను ఎవరు అడ్డుకోజాలరని న్యాయస్దానం స్పష్టం చేసింది.బ్లాక్ చేసిన చానళ్ళను వెంటనే పునరుద్దరించి, ప్రసారం చేయాలని ఆదేశించింది. 15 మంది ఎంఎస్ఓలకు ఆదేశాలు జారీ చేపింది.ఢిల్లీ హైకోర్టు తీర్పుపై జాతీయ స్దాయి మీడియా సంఘాలు హర్షం వ్యక్తం చేసాయి. ఎన్‌బిఎఫ్, ఎన్‌బీడీఏ ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులను స్వాగతించాయి. ఎన్‌డిఏ కోర్టు తీర్పును స్వాగ తిస్తూ ఏ అంశాలు ప్రసారం చేయాలన్న దానిపై న్యూస్ ఛానళ్ళకు స్వతంత్ర ఉంటుందన్న విషయాన్ని రాజకీయ పార్టీలు గుర్తించాలని హితవు పలికింది. మీడియా స్వేచ్ఛలో ఎలాంటి జోక్యాలు ఉండరాదని స్పష్టం చేసింది.

# వెలుపల క్యూలైన్లో సర్వదర్శనం భక్తులకు సకల సదుపాయాలు

## - ఇఓ శ్యామలరావు రాకతో మెరుగైన సౌకర్యాలు



**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి క్షణకాల దర్శనం కోసం భక్తితో తిరుమలకు చేరుకుని వెలుపల క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించే సామాన్యభక్తులకు సకల సదుపాయాలు కల్పించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానమ్ చర్యలు తీసుకుంది. క్యూలైన్లలో ఎండ వేడికి ... వర్షానికి తడిసినా భక్తులకు కనీస సౌకర్యాలైన తాగునీరు.పాలు, మజ్జిగ, అల్పాహారం నిరంతరాయంగా అందించేలా శ్రీవారి సేవకులను ఉపక్రమించారు.వైద్యసదుపాయాలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో గత రెండు రోజులుగా సర్వదర్శనం కోసం కిలోమీటర్లు తిరుమలకు దూరంగా వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులకు వసతులు మెరుగయ్యాయి. టిటిడి నూతన ఇఓగా జె.శ్యామలరావు బాధ్యతలు చేపట్టిన వారంరోజులకు భక్తుల సౌకర్యాలపై పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి మెరుగుపడేలా చూశారు. వెంకన్న దర్శనమ్ కోసం భారీగా భక్తులు తరలివస్తుండటంతో వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు క్యూలైన్లు నిండిపోయి వెలుపల క్యూలలో బారులు తీరుతున్నారు. వేలసంఖ్యలో భక్తులు ఉండటంతో వారికి సౌకర్యాలు అరకొరేనని ఇఓ తన పర్యవేక్షణలో కనుగొన్నారు. ఇప్పుడు సౌకర్యాలు మెరుగుపడటంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇఓ శ్యామలరావు తనిఖీల్లో భక్తులకు కనీస సౌకర్యాలు అందడం లేదని తెలుసుకున్న విషయం విదితమే. దేశం నలుమూలల నుండి ఏడుకొండల స్వామి దర్శనానికి తరలివస్తున్న ప్రతి భక్తునికి సంతృప్తికర దర్శనమ్ చేయిస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు ఆయన పనితీరు సాగిస్తున్నారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తే ఆలయం వెలుపల కిలోమీటర్ల దూరం క్యూలైన్లు బారులు తీరి భక్తులు గంటల తరబడి నిరీక్షిస్తుండటం తెలిసిందే. సాధారణరోజుల్లోనే లక్షమందివరకు భక్తులు కొండపైకి వస్తుండగా వారాంతం ,వరుస సెలవుల రోజుల్లో ఈ రద్దీ మరింతగా పెరుగుతుంది. తిరుమలలోని వైకుంఠమ్ 1, వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌లలో 62కంపార్టుమెంట్లు నిండిపోతున్నాయి. ఒక్కోకంపార్టుమెంట్‌లో 400మంది లెక్కన 25వేలమంది వరకు భక్తులు కూర్చునేందుకు సౌకర్యంగా ఉంటుంది. ఆ తరువాత వచ్చిన సామాన్యభక్తులు ఏటిసి, నారాయణగిరి ఉద్యానవనాల వరకు విస్తరించిన క్యూలైన్లలో నుండి ఆలయంలోనికి చేరుకొంటున్నారు. సర్వదర్శనానికి రద్దీరోజుల్లో, వారాంతంరోజుల్లో ఏకంగా 30నుండి 40గంటలు నిరీక్షించాల్సి న పరిస్థితులు వున్నాయి. మంగళవారం తిరుమలలో భక్తుల రద్దీ మోస్తరుగా ఉండటంతో సర్వదర్శనానికి 12గంటలు సమయం కేటా యిస్తున్నారు. సాయంత్రంవరకు 47వేలమంది భక్తులు మహాలఘులో దర్శనం చేసుకున్నారు.

# మాజీ సిఎం జగన్మోహన్‌రెడ్డిని కలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ ఇంటూరి చిన్నా



**జగ్గయ్యపేట, జూన్ 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మాజీమున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ (చిన్నా) కడప వెళ్ళి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు.

మర్యాద పూర్వకంగా కలుసుకున్నానని, జగన్మోహనరెడ్డి తనపై మక్కువతో ఆత్మీయత చూపారని మంగళవారం చిన్నా తెలిపారు.

# రాష్ట్ర టెంట్‌హౌస్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక

**అద్దంకి , జూన్ 25 ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెంట్‌హౌస్ ఆసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశంలో మంగళవారం విజయవాడలోని ఆషా ఫంక్షన్‌లో హాలులో జరిగింది. ఈ సమావేశానికి 25 జిల్లాలనుండి సభ్యులు హాజరు అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కార్యవర్గ త్వరలో ప్రమాణస్వీకారం చేయనున్నట్లు సెక్రటరీ సుబ్బారావు ప్రకటించారు.

కార్యవర్గ నూతన అధ్యక్షులుగా విజయవాడకు చెందిన బాషాను, వైస్ ప్రెసిడెంట్‌గా వైజాగ్‌కు చెందిన సిహెచ్ సుబ్బారావు, సెక్రటరీగా నెల్లూరుకు చెందిన శాంతి హైరర్ ్స వెంకటేశ్వరరావు,

జాయింట్ సెక్రటరీగా బాపట్ల జిల్లా అద్దంకి పట్టణానికి చెందిన భాస్కర్ సప్లైయిర్స్ అధినేత గార్లపాటి శ్రీనివాసరావును ఎన్నుకొన్నట్లు ఆయన పెర్కొన్నారు. త్వరలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

# జగ్గయ్యపేటలో డయేరియా అదుపులోఉంది

## మున్సిపల్ ఆర్‌డి నాగ నరసింహారావు

**జగ్గయ్యపేట, జూన్ 25, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో డయేరియా కేసులు అదుపులోవున్నాయని మున్సిపల్ ఆర్‌డి సిహెచ్ నాగ నరసింహారావు అన్నారు. మంగళవారం జగ్గయ్యపేటకు విచ్చేసిన ఆర్‌డి నాగ నరసింహారావు ప్రభుత్వాసుపత్రిలో చికిత ్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారు ఉపయోగిస్తున్న తాగు నీరు గురించి, తీసుకుంటున్న ఆహారం వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం సుహాసిని గత మూడు రోజులుగా బాధితులకు అందిస్తున్న వైద్యసేవలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారన్నారు. మంగళవారం ఐదుగురు ఆసుపత్రి నుండి డిశ్చార్జి అయ్యారని ఇంకా 11 మంది చికిత్స పొందుతున్నారన్నారు. పట్టణంలో అక్కడక్కడ మంచినీటి పైపుల లీకేజి కారణంగా కొన్నిచోట్ల కలుషిత నీరు వస్తుందన్న ఫిర్యాదులు వస్తున్నాయని, ఇంజనీరింగ్ అధికారులు యుద్ధప్రాతిపదికన పైపుల మరమ్మ తులు చేయాలని ఆదేశించినట్లు చెప్పారు.



మంచినీటి నమూనాలలో క్లోరిన్‌శాతాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ ఆర్‌డి నాగ నరసింహారావు

ప్రజలు ఆర్‌ఓ వాటర్‌ప్లాంట్ల నుండి క్యాన్స్ ద్వారా సరఫరా అవుతున్న నీటిని వాడుతున్నట్లు చెప్పారని, పట్టణంలోని ఆర్‌ఓ ప్లాంట్లను తనిఖీచేయనునా ్నమని అన్నారు. పట్టణంలో పరిసరాల పరిశుభ్రత అవసరమని, అలాగే ప్రజ లు కూడా కాచి చల్లార్చిన మంచినీటినే తాగు నీరుగా ఉపయోగించుకోవాలని సూచిం చారు. డయేరియాతో బాధపడుతున్న వారిలో ఎక్కువ మంది మాంసాహారం భుజించటం, రోడ్డు మార్జిన్లలో పానీపూరి, నూడిల్స, తినుబం డారా లు తినటం వలన కూడా వాంతులు, విరోచనాల బారినపడ్డారన్నారు. 27 కేసులు నమోదైఉండగా వారిలో 18 మంది పూర్తి స్వస్థతతో డిశ్చార్జ్ అయ్యారన్నారు. అనంతరం మున్సిపల్ మంచినీటి రిజర్వాయర్లను పరిశీలించి మున్సిపల్ సమావేశ మందిరంలో సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలిచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేశ్వరరావు, డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు, ఏఇ హనుమంతరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొండూరి దుర్గాప్రసాద్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



డయేరియాతో చికిత్స పొందుతున్న బాధితులను పలకరించి ఉపయోగించిన మంచినీటి గురించి ప్రశ్నిస్తున్న మున్సిపల్ ఆర్‌డి నాగ నరసింహారావు, కమిషనర్ మల్లేశ్వరరావు

# తిరుమల సమాచారం

## భక్తులకు పారదర్శకంగా వసతి సేవలు



**- టిటిడి ఇఓ శ్యామలరావు**

**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు పారదర్శకంగా వసతి సేవలు అందించాలని టిటిడి ఇఓ జె.శ్యామలరావు వసతి కల్పనవిభాగం అధికారులను ఆదేశించారు. తిరుమ లలో ఎన్ని గదులు అందుబాటులో ఉన్నాయి, ఎంతమంది యాత్రికులకు వసతి కల్పించవచ్చనే వివరాలు రాబ ట్టారు. మంగళవారం గోకులం అతిదిగృహంలో ఇఓ శ్యామలరావు జెఇఓలు వీరబ్రహ్మం, గౌతమి, డిప్యూటీ ఇఓలు పి.హరీంద్రనాథ్, భాస్కర్, ఓఎస్‌డి నాయక్, ఐటి విభాగం శేషారెడ్డి, సందీప్‌రెడ్డి, సిపిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి తది తరు లుతో కలసి గదులు భక్తులకు అందించే విధానం తెలుసు కున్నారు. పదేపదే వసతి పొందుతున్న వారి వివరాలు, గదులు సక్రమంగా ఖాళీ చేయకపోవడం, ఇతర సమస్య లపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

## శ్రీవారికి మొక్కులు తీర్చుకున్న గాయని సుశీల



**తిరుమల,జూన్ 25ప్రభాతవార్తప్రతినిధి:** సినీ గాయకురాలు పద్మభూషణ్ పి.సుశీల మంగళవారం ఉదయం ఏడుకొండల వేంక టేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్న ఆమెకు టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు ఆమె తలనీలాలు సమర్పించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి: సినీప్రముఖులు





**తిరుమల,జూన్ 25ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్ష దైవమ్ శ్రీవేంక టేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ మంచి జరగాలని, నూతన ప్రభుత్వంలో ప్రజలు సంతో షంగా ఉండాలని స్వామివారిని పలువురు సినీప్రముఖులు వేడుకున్నారు. మంగళవారం ఉదయం సినీనటి శ్రీలీల, సినీ సంగీత దర్శకుడు తమన్, గాయకుడు కార్తీక్ వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించ ుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## మొదటి ఘాట్‌లో రైలింగ్‌ను ఢీ కొన్నకారు



**తిరుమల,జూన్ 25ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో కారు అదుపుతప్పి రోడ్డుపక్కన రైలింగ్‌ను ఢీకొంది. దీంతో వాహనం కాల్వలోకి ఒరిగిపోయింది. ముందుభాగం దెబ్బతింది. కర్నాటక భక్తులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే వాహనాన్ని తప్పించి క్షతగాత్రులను రుయాకు తరలించారు.

# వలంటీర్ల రాజీనామాలపై కౌంటర్ దాఖలు చేయండి

## ప్రభుత్వం, ఇసిలకు హైకోర్టు ఆదేశం

**విజయవాడ, జూన్25, ప్రభాతవార్త ప్రతినిధి:** గ్రామ వాలంటీర్లు తమ వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామా లపై దాఖలైన వ్యాజ్యంలో కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ), రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.వాలంటీర్లు రాజీనామాలను ఆమోదించవద్దంటూ ఏపీ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఉత్తర్వులిచ్చారు.తదుపరి విచారణను జులై 22కు వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఏపీలో మే 13న పోలింగ్ ముగిసే వరకు వాలంటీర్ల మూకుమ్మడి రాజీనామాలను ఆమోదించకుండా రాష్ట్ర ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీ చేసేలా ఈసీని ఆదేశించాలని కోరుతూ భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ ఏప్రిల్ 22న హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేసారు. పిటిషనర్ తరపు న్యాయవాది పీవీజీ ఉమేశ్‌చంద్ర వాదనలు వినిపిస్తూ..మూకుమ్మడి రాజీనామాలు నిష్పాక్షిక ఎన్నికల ప్రక్రియపై ప్రతికూల ప్రభావం చూపుతాయన్నారు. గత ప్రభుత్వంలోని మంత్రులు తమను బలవంతంగా రాజీనామాలు చేయించారని వాలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకొచ్చి రాణాల్లో తాజాగా ఫిర్యాదులు చేస్తున్నారని వివరించారు. మూకుమ్మడి రాజీనామాల వ్యవహారాన్ని తేల్చాలని కోరారు. దీనిపై ప్రభుత్వ, ఈసీల వైఖరి కోరాలని అన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి... కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, ఈసీలను ఆదేశిస్తూ విచారణను జులై 22కి వాయిదా వేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 62,571 మంది వాలంటీర్లు రాజీనామా చేశారని ఏప్రిల్ 24న జరిగిన విచారణ సందర్భంగా ఈసీ హైకోర్టుకు వివరించింది.అయితే మిగిలిన వారిని ఏమీ చేస్తారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించినట్లు న్యాయవాదులు సమాచారం.

# ఆచార్య నాగార్జున దూరవిద్య కేంద్రం డిగ్రీ, పిజి పరీక్షా ఫలితాలు విడుదల

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జూన్ 25, ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వ విద్యా లయంలోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఫిబ్రవరి/మార్చి నెలల్లో నిర్వహించిన అండర్ గ్రాడ్యూయేషన్ (యూజి), పోస్టు గ్రాడ్యూయేషన్ (పిజీ) కోర్సుల ఫలితాలను మంగళవారం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ విడుదల చేశారు. అండర్ గ్రాడ్యూ యేషన్ కోర్సుల్లో ఇయర్ ఎండ్ సప్లిమెంటరీలో బిఏ,బికాం (జనరల్), (కంప్యూటర్ అప్లికేషన్), బిఎస్సీ, బిహెచ్ఎం, బిబిఏ,బిఎస్సీ(ఇన ్ఫర్మేషన్ టెక్నా లజీ), బిఎస్సీ ్స(ఫ్యాషన్ టెక్నాలజీ) కోర్సుల ఫలి తాలను విడుదల చేశారు.ఈ కోర్సులకు సంబం ధించి రీవాల్యుయేషన్‌కు ధరకాస్తు చేసుకునేవారు జూలై 4వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.770లు చెల్లించి 9వ తేదీలోగా దూరవిద్యా కేంద్రం పరీక్షల కో-ఆర్డినేటర్‌కు ఆయా దరఖాస్తులు అందేలా పంపాలని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ పరీక్షల డిప్యూటీ రిజిస్ట్రార్ సయ్యద్ జైనులాబ్ధిన్ తెలిపారు.పోస్టు గ్రాడ్యూయేషన్ కోర్సులకు సెమిస్టర్ విధానంలో జరిగిన ఈ పరీక్షలకు ఎంకామ్,ఎంహెచ్ఆర్ఎం, ఎంఎల్ఐ ఎస్సి, సోషల్‌వర్క్, బిఎల్ఐఎస్సీ, ఎంఏ ఇంగ్లీష్, ఎకనామిక్స్, హిందీ, హిస్టరీ, పొలిట ికల్ సైన్స్,సంస్కృతం, సోషియాలజీ, తెలుగు, జర్నలిజం కోర్సుల ఒకటి,రెండు, మూడు, నాలుగు సెమిస్టర్ల ఫలితాలు ఉన్నాయి. కోరు ్సలకు రీవాల్యూయేషన్ ధరఖాస్తు చేసుకోవాలంటే జూలై 4వ తేదీలోగా ఒక్కో పేపర్‌కు రూ.960లు చెల్లించాలన్నారు.

వార్త

జీవితంలో విజయం సాధించడానికి మనిషికి తెలివితేటలు ఉండి అవకాశాలు వచ్చినంత మాత్రాన చాలదు. ఏకాగ్రత, లక్ష్యసిద్ధి అవసరం.

-సి.డబ్ల్యు వెండైట్

# లోక్‌సభలో తెలుగు 'వెలుగు'

సుదీర్ఘచరిత్ర, మరెంతో ప్రాముఖ్యత కలిగిన తెలుగుభాష స్వజనుల నుండే నిరాదరణకు గురవుతుందనే ఆవేదన చెందుతున్న ఈ తరుణంలో సోమవారం పార్లమెంటులో తెలుగు ప్రతిధ్వనించడం భాషాభిమానుల్లో హర్షాతీరేకాలు వ్యక్తమవుతున్నాయి. తెలుగులో మాట్లాడడం నామోషిగా భావించే ఈ దురదృష్టపు రోజుల్లో కొత్తలోక్‌సభలో తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్రమంత్రులు, సభ్యులు తెలుగులో ప్రమాణస్వీకారాలు చేయడం సర్వత్రా ఆనందం వ్యక్తమవుతున్నది. కొత్త లోక్‌సభలో కేంద్ర మంత్రివర్గంలో చోటు దక్కించుకున్న మంత్రులు తమ మాతృభాషలోనే ప్రమాణం చేశారు. తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న గంగాపురం కిషన్‌రెడ్డి, బండిసంజయ్, ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కింజారపు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాసవర్మ తెలుగులోనే ప్రమాణస్వీకారం చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్‌నుంచి ఎన్నికైన పార్లమెంటు సభ్యులు పన్నెండు మంది తెలుగులో ప్రమాణస్వీకారం చేయగా, ఒకరు సంస్కృతంలో చేశారు. మంగళవారం ప్రమాణం చేసినవారిలో తమిళనాడుకు చెందిన కృష్ణగిరి ఎంపి గోపీనాథ్ తెలుగులో ప్రమాణం చేశారు. మొత్తం మీద ఈ పరిణామం తెలుగు ప్రజల్లో నూతనోత్సాహాన్ని రేకెత్తిస్తుందని చెప్పొచ్చు. తెలుగుభాష విషయంలో తెలుగు రాష్ట్రాల్లోనే పాలకులు వ్యవహరిస్తున్న తీరు పలువిమర్శలకు గురవుతున్నది. తెలుగు ప్రజల ప్రతినిధులమని చెప్పుకుంటూనే మరొకపక్క తెలుగుభాష నిరాదరణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఇప్పుడేకాదు ఎక్కడో ఉన్న పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తెలుగుభాషను గుర్తించి ఆ రాష్ట్రంలో తెలుగువారిని భాషాపరమైన మైనార్టీలుగా గుర్తిస్తున్నట్లు ఏనాడో ప్రకటించి ప్రోత్సహిస్తున్నది. ఇలా చేయడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయనే విమర్శలు వెలుగుచూస్తున్నా తెలుగుభాషను అలా ఆ రాష్ట్రం గుర్తించడం ప్రతి తెలుగువారు సంతోషించదగ్గ పరిణామం. దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా ఎంతో మంది తెలుగువారు ఉన్నారు. కానీ తెలుగుభాష ప్రాముఖ్యత మాట్లాడేవారి సంఖ్య రాను రాను తగ్గిపోతున్నదేమోననిపిస్తున్నది. దేశభాషల్లో ప్రథమ స్థానం హిందీదే. రెండో స్థానంలో బెంగాల్ ఉంది. 2001లో 8.1 శాతం ప్రజలు బెంగాలీ మాట్లాడుతుండగా 2011 నాటికి 8.3 శాతానికి చేరి దేశంలో రెండోస్థానాన్ని ప్రకటించుకున్నది. అప్పట్లో 7.19 శాతం మంది ప్రజలు మాట్లాడే తెలుగుభాష మూడో స్థానంలో ఉండేది. కానీ 2011 నాటికి తెలుగు మాట్లాడే వారి సంఖ్య 6.93 శాతానికి పడిపోవడంతో మూడోస్థానాన్ని మరాఠి భాష దక్కించుకున్నది. 2001లో 6.99 శాతం ఉన్న మరాఠిభాష 2011 నాటికి 7.09 శాతానికి పెరిగింది. తెలుగు నాలుగో స్థానానికి చేరుకున్నది. ఇలా ఇతర భాషలు పెరుగుతుంటే తెలుగు మాత్రం తగ్గుతున్నదేమోననిపిస్తున్నది. తెలుగుభాషకు పుట్టినిల్లయిన తెలుగు రాష్ట్రాల్లోనే తెలుగును ఏమాత్రం అమలు చేస్తున్నారో పరిశీలిస్తే నేతల త్రికరణశుద్ధి స్పష్టమవుతుంది. ప్రపంచమే గ్లోబల్ విలేజ్‌గా మారిందని, సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందుతుంటే తెలుగు, తెలుగు అంటూ పరిమితులు గీసుకుంటే ఎలా అని ప్రశ్నించేవారు ఉన్నారు. అభివృద్ధివైపు పరుగులీడాల్సిందే. అందుకు అనుకూలమైన, అవసరమైన భాష నేర్చుకోవచ్చు. అన్యభాషలను ద్వేషించమని చెప్పడం లేదు. కానీ మాతృభాషపై అభిమానం చంపుకోవడం మంచిదికాదు. మాతృభాషగావిశేష స్థానం కలిగిన తెలుగును బలిపెట్టి మరో భాషకు అగ్ర తాంబూలాలు ఇవ్వడం క్షమించరాని నేరం. తెలుగు రాష్ట్రాల్లో ఇదే జరుగుతున్నది. తెలుగు మాట్లాడేవారిని ప్రభుత్వ కార్యాలయాల్లో సైతం చిన్నచూపు చూడడం పరిపాటి అయింది. కొందరు తెలుగులో తమ భావాలను స్పష్టంగా వ్యక్తం చేయగలిగినా ఆంగ్లంలో వ్యక్తం చేసే పరిజ్ఞానం లేకపోయినా వచ్చీరాని మాటలతో ప్రయత్నిస్తున్నారనే తప్ప స్వచ్ఛమైన తెలుగులో మాట్లాడటానికి నామోషిగా భావించే దురదృష్టపు రోజులు దాపురించాయి. తెలుగుభాష అమలుకు ఎన్నో చట్టాలు చేశారు. మరెన్నో నిబంధనలు విధించారు. వాటి అమలు గూర్చి పట్టించుకోవడం లేదు. పేరుకు అధికార సంఘాన్ని ఏర్పాటు చేశారు. విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో రెండు అధికారభాషా సంఘాలు ఏర్పడ్డాయి. తెలుగు రాష్ట్రాల్లో తెలుగును నిబంధనల ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో అమలు చేయని అధికారులపై చర్యలు తీసుకునే అధికారం కట్టబెట్టలేదు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తెలుగు భాషకు సముచిత ప్రాధాన్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు. అలాని ఏమీచేయడం లేదని కాదు. తెలుగుభాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నామని పాలకులు పదేపదే చెప్పుకుంటూనే ఉన్నారు. కానీ తెలుగు రాష్ట్రాల్లో తెలుగు అమలు జరుగుతున్న తీరును పరిశీలిస్తే సామాన్యులు సైతం ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారు. అటు అభివృద్ధిపైన, ఇటు శాంతిభద్రతలపైన ఈ ప్రభావం పడుతుందంటే ఆశ్చర్యం కలగకతప్పదు. పోలీసు స్టేషన్‌లో నమోదు అవుతున్న కేసులు న్యాయస్థానంలో వాదనలు, ప్రతివాదనలు, చివరకు తీర్పులు ఆంగ్లంలోనే ఉండడంతో బాధితులకు అర్థంకాక అధికశాతం కేసులు వీగిపోతున్నాయి. ప్రభుత్వ విభాగాల్లో ఇంగ్లీషు వాడడం వల్లఎన్నో వైఫల్యాలు జరుగుతున్నాయి. కనీసం ప్రభుత్వ శాఖలన్నింటిలోనైనా తెలుగు అమలుకు చిత్తశుద్ధితో కృషిచేస్తే సామాన్యులకు ఎంతో మేలు చేసినవారవుతారు. ప్రపంచ మహాసభలంటూ పెద్దఎత్తున కార్యక్రమాలు చేయడమేకాదు త్రికరణశుద్ధిగా అమలుకు పాలకులు కృషి చేయాలి.

కలకాలం నిలిచిపోయే పనులు చేయడంలో ఖర్చు అయిన జీవితమే చాలా ఉపయోగకరమైన జీవితం.



విలియం జేమ్స్

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దానిమీద మరకపడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# స్పీకర్‌కు 'నిర్ణీత వ్యవధి' అవసరం!

**దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా జరుగుతున్న పార్టీఫిరాయింపుల నిరోధానికి స్పీకర్‌కు ఉన్న విచక్షణాధికారాలే అడ్డంకిగా మారుతున్నాయి అనేది నిర్వివాదాంశం. ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే సంపూర్ణ అధికారం పార్లమెంటు, శాసనసభలలో స్పీకర్‌కు, రాజ్యసభలో సభ ఛైర్మన్‌కు ఇవ్వబడ్డాయి. ఈనిర్ణయాన్ని ఆక్షేపించాల్సిన అవసరంలేదు. స్పీకర్ అధికార పార్టీకి చెందిన వ్యక్తి కావడం విచారణకు నిర్ణీతవ్యవధి చట్టంలో కల్పించకపోవడమే. ఇది పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం సక్రమంగా అమలుకాకపోవడానికి ప్రధాన సమస్యగా మారింది. కనుక పార్టీఫిరాయించిన ప్రజా ప్రతినిధులపై వచ్చిన ఫిర్యాదులను విచారించి ఆ ఫిర్యాదుల పై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకునే విధంగా నిర్ణీత వ్యవధిని కల్పించాలి.**

కైలసాని శివప్రసాద్

పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం అనేది ప్రస్తుతం భారతదేశంలో ఒక మిథ్యగా మారింది. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని రూపొందించిన ప్రజాప్రతినిధులే ఈ చట్టాన్ని విస్మరించడం, ఉల్లంఘించడం దురదృష్టకరం. ఈ పరిణామం కచ్చితంగా ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమే. భారతదేశంలో 1967 సంవత్సరం నుంచి పార్టీ ఫిరాయింపులు మొదలయ్యాయి. అప్పటినుంచి పార్టీ ఫిరాయింపులకు అడ్డుకట్ట వేయాలని ఉభయ పార్లమెంటు సభలలో అనేక పర్యాయాలు అనేక చర్చలు జరిగాయి. ఫలితంగా 1985 సంవత్సరంలో అప్పటి దేశ ప్రధాని రాజీవ్ గాంధీ ఆధ్వర్యంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం 52వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా ఉభయ పార్లమెంటు సభల్లో ప్రవేశపెట్టబడింది. ఉభయ సభల్లో ఈ బిల్లు సులభంగా నెగ్గడం, రాష్ట్రపతి ఆమోదం పొందడం, అమల్లోకి రావడం చకచకా జరిగిపోయాయి. 1985వ సంవత్సరం మార్చి నెల 18వ తేదీ నుంచి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చింది. అయినా 1991 సంవత్సరంలో భారతదేశ ప్రధాని కుర్చీలో కూర్చొన్న పి.వి.నరసింహారావు తన మైనారిటీప్రభుత్వాన్ని బలనిరూపణ సమయంలో గట్టెక్కించుకునేందుకు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో ఉన్న లొసుగులను ఆసరా చేసుకుని వక్రమార్గాన్ని అనుసరించినట్లు అనేక వార్తలు వచ్చాయి. ఆ సమయంలో పార్లమెంటులో తెలుగుదేశంపార్టీకి 13మంది పార్లమెంటు సభ్యుల బలం ఉండేది. వారిలో ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు బలనిరూపణ సమయంలో సభకు గైర్హాజరయ్యారు. ప్రధాని పివి నరసింహారావు స్వయంగా చొరవ తీసుకోవడం వలనే టిడిపికి చెందిన పార్లమెంటు సభ్యులు ఓటింగ్ సమయంలో సభకు గైర్హాజరైనట్లు అప్పట్లో బలంగా వినిపించింది. తరువాత జరిగిన రాజకీయ పరిణామాలు ఈ వార్తలకు ఊతమిచ్చేటట్లు కనిపించాయి. టిడిపికి చెందిన పార్లమెంటు సభ్యులు గైర్హాజరు వలన పి.వి.నరసింహారావు ప్రభుత్వం బలనిరూపణ పరీక్షలో సులభంగా గట్టెక్కింది. తరువాత భూపతిరాజు, విజయకుమార్ రాజు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరించిన తెలుగుదేశం పార్టీకి చెందిన 8 మంది పార్లమెంటు సభ్యులకు అప్పటి లోక్‌సభ స్పీకర్ శివరాజ్ పాటిల్ తెలుగుదేశం (వి)కి చెందిన ప్రత్యేక వర్గంగా ఆ పార్లమెంటులో గుర్తింపునిచ్చారు. కొద్ది రోజుల తరువాత తెలుగుదేశంపార్టీ (వి)అనే ప్రత్యేక వర్గానికి చెందిన 8 మంది పార్లమెంటు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో విలీనం అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టానికి అదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరక అంటించడం శోచనీయం. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో ఉన్న లొసుగుల కారణంగా ఫిరాయింపులు ఆగకపోవడంతో చట్టాన్నిపటిష్టంగా తయారు చేయవలసిన అవశ్యకత మళ్లీ ఏర్పడింది. పర్యవసానంగా 2003వ సంవత్సరంలో 97వ రాజ్యాంగ సవరణ బిల్లు ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టంలో అదనంగా కొన్ని నియమాలు పొందుపరచబడ్డాయి. అయినా ప్రజాస్వామ్యవాదుల ఆశలు ఏమాత్రం నెరవేరే దాఖలాలు కనిపించలేదు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు, గోవా, మణిపూర్, మధ్యప్రదేశ్, లాంటి అనేక రాష్ట్రాలలో దేశవ్యాప్తంగా పార్టీ ఫిరాయింపులు ఉధృతరూపం దాల్చాయి. ప్రజాప్రతినిధులు తాము గెలిచిన పార్టీ అధికారంలోకి రాకపోవడంతో అధికారం దక్కిన పార్టీలలోకి సులభంగా మారిపోతున్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధులు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని నామమాత్రంగానైనా పరిగణనలోకి తీసుకున్న దాఖలాలు దేశంలో ఎక్కడా కనిపించడంలేదు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ఒకటి ఉందనే విషయం పార్టీ ఫిరాయి



స్తున్న ప్రజాప్రతినిధులకు తెలుసా? లేదా? అనేది అంతు చిక్కడం లేదు. లక్షలాది ప్రజలకు ప్రతినిధులుగా ఉండి నైతిక విలువలు పాటించడం, ప్రజాస్వామ్య విలువలు కాపాడడం, రాజకీయ జవాబుదారీతనం, చట్టాలను గౌరవించడం వంటి సహజ సూత్రాలను విస్మరించి జంపింగ్ జలానీలు పార్టీలు మారుతూ ఉండడం అమానుషం. అధికార పార్టీలోకి వెళితే తమ పదవికి పూర్తికాలం ధోకా ఉండదనే భరోసాతో నిర్భయంగా ప్రజాప్రతినిధులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారు. అందుకు తగ్గట్టుగానే దేశవ్యాప్తంగా రాజకీయ పరిణామాలు జరుగుతుండడం గమనార్హం. ముఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, రెండు తెలుగు రాష్ట్రాలలోని అనేక మంది శాసనసభ్యులు గత రెండు దశాబ్దాలుగా యధేచ్ఛగా పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారు. ఒక విధంగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో జరిగిన పార్టీ ఫిరాయింపులు వికృతరూపం దాల్చయని చెప్పవచ్చు. అలా పార్టీ ఫిరాయించినవారంతా ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పదవీ కాలాన్ని పూర్తి చేసుకోవడం చర్చనీయాంశం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004, 2009లలో రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చొన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన వై.యస్. రాజశేఖర్ రెడ్డి టిఆర్‌యస్, తెలుగుదేశం పార్టీలకు చెందిన కొద్దిమంది శాసనసభ్యులను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని స్వయంగా పార్టీ ఫిరాయింపులకు బీజం వేశారు. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండు రాష్ట్రాలుగా విడిపోయింది. 2014 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో పార్టీ ఫిరాయింపులు జుగుప్సాకరంగాజరిగాయి. తెలంగాణ రాష్ట్రంలో అప్పట్లో అధికారంలోకి వచ్చినవెంటనే టిఆర్‌యస్ పార్టీలోకి తెలుగుదేశం పార్టీకి చెందిన ఇద్దరు శాసనసభ్యులు ఫిరాయించారు. ఆ ఇద్దరిలో ఒకరు కెసిఆర్ ప్రభుత్వంలో అసహజ పద్ధతులలో మంత్రిపదవి చేపట్టడం పలు విమర్శలకు తావిచ్చింది. 2016లో తెలుగుదేశంపార్టీకి చెందిన మొత్తం పదిహేనుమంది శాసనసభ్యులు టిఆర్‌యస్ పార్టీలో చేరిపోయారు. దాంతో టిఆర్‌యస్ పార్టీ లో టిడిపి విలీనం అయినట్లయింది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పన్నెండుమంది శాసనసభ్యులు టిఆర్‌యస్ పార్టీలోకి జంప్‌చేశారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీలోకి వైయస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకిచెందిన 23 మంది శాసనసభ్యులు ఫిరాయించారు. వారిలో ఇద్దరు చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో స్థానం సంపాదించి ఫిరాయింపులను మరోస్థాయికి చేర్చారు. 2018లో రెండవ పర్యాయం అధికారంలోకి వచ్చిన టిఆర్‌యస్ పార్టీలోకి కాంగ్రెస్ పార్టీకి చెందిన పదహారు మంది శాసన సభ్యులు ఫిరాయించారు. అప్పట్లో కాంగ్రెస్‌పార్టీకి శాసనసభలో 19 మంది సభ్యులు మాత్రమే ఉండేవారు. దాంతో తెలంగాణ రాష్ట్ర శాసనసభలో అధికార టిఆర్‌యస్ పార్టీలో కాంగ్రెస్‌పార్టీ విలీనం అయినట్లయింది. 2019లో రాజ్యసభలో తెలుగుదేశం పార్టీకి ఆరుమంది సభ్యుల బలం ఉండేది. వారిలో నలుగురు సభ్యులు బిజెపి తీర్థంపుచ్చుకున్నారు. దాంతో రాజ్యసభలో బిజెపిలో టిడిపి విలీనమైంది. 2019లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీలోకి తెలుగుదేశం పార్టీకిచెందిన నలుగురు శాసనసభ్యులు అధికారికంగా చేర కుండానే అధికార పార్టీ మీటింగులకు హాజరవుతూ, పార్టీకార్యక్రమాలలో పాల్గొనేవారు. 2023లో తెలంగాణ రాష్ట్రం లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీలోకి కొద్దిరోజుల వ్యవధిలోనే టిఆర్‌యస్ పార్టీకి చెందిన ముగ్గురు శాసనసభ్యులు వలస వెళ్లారు. వీరిలో ఒక శాసనసభ్యుడు తన శాసనసభా స్థానానికి రాజీనామా చేయకుండానే ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో వలస వెళ్లిన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేశారు. ఈ పరిణామం ఫిరాయింపులలో వింత పోకడలకు దారితీసింది. ఈవిధంగా అప్రజాస్వామిక పద్ధతులలో పార్టీలు మారుతున్న ప్రజాప్రతినిధులపై చర్యలు తీసుకుని అనర్హత వేటువేయమని సంబంధిత శాసనసభా స్పీకర్‌కు ఫిరాయింపుదారుల మాతృపార్టీలు ఫిర్యాదుచేస్తున్నాయి. తనకున్న విచక్షణాధికారాలతో ఆ ఫిర్యాదులను స్పీకర్ బుట్టదాఖలు చేస్తున్నారు. కొన్ని సందర్భాలలో మాత్రమే పార్టీలు మారిన ప్రజాప్రతినిధుల సమయం ముగుస్తున్న చివరిరోజులలో తూతూమంత్రంగా కొందరిపై అనర్హతవేటు వేసిస్పీకర్ మమా అనిపిస్తున్నారు. దేశవ్యాప్తంగా విచ్చలవిడిగా జరుగుతున్న పార్టీఫిరాయింపుల నిరోధానికి స్పీకర్‌కు ఉన్న విచక్షణాధికారాలే అడ్డంకిగా మారుతున్నాయి అనేది నిర్వివాదాంశం. ఫిరాయింపుదారులపై చర్యలు తీసుకునే సంపూర్ణ అధికారం పార్లమెంటు, శాసనసభలలో స్పీకర్‌కు, రాజ్యసభలో సభ ఛైర్మన్‌కు ఇవ్వబడ్డాయి. ఈ నిర్ణయాన్ని ఆక్షేపించాల్సిన అవసరంలేదు. స్పీకర్ అధికార పార్టీకి చెందిన వ్యక్తికావడం విచారణకు నిర్ణీతవ్యవధి చట్టంలో కల్పించకపోవడమే. ఇది పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం సక్రమంగా అమలుకాకపోవడానికి ప్రధాన సమస్యగా మారింది. కనుక పార్టీఫిరాయించిన ప్రజాప్రతినిధులపై వచ్చిన ఫిర్యాదులను విచారించి ఆ ఫిర్యాదులపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకునేవిధంగా నిర్ణీతవ్యవధిని కల్పించాలి. ●

# మాదకద్రవ్యాల వినియోగానికి అడ్డుకట్టేది?

రామకిష్టయ్య సంగన భట్ల

ప్రపంచాన్ని మాదకద్రవ్యాల ముక్తం చేయాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు సహకారాన్ని, చర్యలను బలోపేతం చేసేందుకు ప్రతి యేడాది జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ డిసెంబర్ 7,1987న చేసిన తీర్మానం 42బై 112 ద్వారా ప్రతి సంవత్సరం జూన్ 26వ తేదీని అంతర్జాతీయ మత్తు పదార్థాల వ్యతిరేకదినోత్సవంగా జరపాలని నిర్ణయించింది. ఈ తీర్మానం 1987 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ డ్రగ్ అబ్యూస్ అండ్ ఇల్లిసిట్ ట్రాఫికింగ్ నివేదిక ఇతర అంశాలపై మరికొన్ని చర్యల కోసం సిఫార్సు చేసింది. ప్రపంచవ్యాప్తంగా ది యునైటెడ్ నేషన్స్ ఆఫీస్‌ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్ ఈ రోజున మత్తు పదార్థాల వల్ల ఏర్పడే సమస్యల పట్ల చైతన్యం కోసం అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ప్రతి యేటా జూన్ 26న ప్రపంచవ్యాప్తంగా మాదకద్రవ్యాలను స్వాధీనపర్చుకుని దేశదేశాల్లో బహిరంగంగా వాటిని తగులబెట్టడం, బహిరంగ సభలు, ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్యపర్చడం మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడం వంటిచర్యలను పెద్దఎత్తున ఐరాస ప్రోత్సహిస్తోంది. మాదకద్రవ్యాలు మానసిక స్థితిపై ప్రభావం చూపడమే కాకుండా శరీరంలోని అన్ని అవయవాలను అస్తవ్యస్తం చేస్తాయి. వాటికి బానిసలై ఒక్కసారిగా దూరమైన వారి ప్రవర్తన చాలా భిన్నంగా ఉంటుంది. వీటికి అలవాటు పడి ప్రాణాలు కోల్పోతున్న వారెందరో, ఇంతకుముందు ఇరవై అయిదేళ్ల వయస్సులో వ్యసనాలకులోనైనవారు ఇప్పుడు పదహారేళ్లకే ఈ పదార్థాలను వాడుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. మత్తుపదార్థాల వాడకం వల్ల మెదడులో కొన్ని రసాయనాలు విడుదలవుతాయి. వాటిని ఎండార్ఫిన్స్ అంటారు. మత్తు ఉంటేనే ఎండార్ఫిన్స్ విడుదలవుతాయి. అవి దొరకని సమయంలో వారు నీరసంగా కనిపిస్తారు. కుటుంబ విలువలు విచ్ఛిన్నం కావడం, కుతుహలం, పిచ్చెక్కిస్తున్న పోటీ, భావోద్వేగ సమస్యలు, నిత్యజీవిత సమస్యల ఒత్తిడులు, చేతిలో డబ్బు బాగా ఆడడం, యువకులలో, పెద్దలలో వృత్తినిపుణులలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతుండడానికి మరికొన్ని కారణాలు. మాదకద్రవ్యాల నిరోధానికి భారత ప్రభుత్వం నార్కోటిక్స్, డ్రగ్స్ అండ్ సైకోట్రాపిక్ సబ్‌స్టెన్సస్ చట్టాన్నిచేసింది. ఈమత్తు మందులు పండించేవారు, వ్యాపారం చేసేవారు, చట్టపరంగా కఠినంగా శిక్షార్హులు. మాదకద్రవ్యాలకు అడ్డుకట్ట వేస్తూ వీటిని తీసుకునే వారిని డీఅడిక్ట్ చేసేందుకు సహకారం అందించాలి. ●

# ప్రజావాక్కు



## పరీక్షకుడు పరీక్ష తప్పాడు

**దేశంలో** ఉన్నతవిద్యలోప్రవేశానికి ఏర్పరుచుకున్న పరీక్షా వ్యవస్థ లోపభూయిష్టంగామారి విద్యార్థి లోకానికి శాపంగా మారింది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వైఫల్యం వల్ల పలుపరీక్షల వాయిదాలు, రద్దులతో విద్యాసంవత్సరానికి, విద్యార్థులకష్టానికి, తల్లిదండ్రుల ఆర్థిక స్థితికి తగులుతున్న దెబ్బల తీవ్రత గణింపలేనిది. లక్షలాది విద్యార్థులు రాసిన యూజిసి నెట్‌పరీక్ష ఒకటిరద్దు కాగా, రాయబోయేది మరొకటి వాయిదా పడింది. ఇప్పుడు నీట్ పీజీ ప్రవేశపరీక్ష ఆఖరు నిమిషంలో వాయిదాపడింది. మొదట నీట్ పరీక్షలో బయటపడ్డ తీవ్ర లోపాలు సుప్రీంకోర్టులో బాధితులు కేసు వేసేవరకూ ప్రభుత్వాన్ని కదిలించలేదు. తప్పులేమీ జరగలేదంటూ వచ్చిన ప్రభుత్వం ఇప్పుడు కొన్నిచోట్ల మాత్రమే అలాజరిగాయని అంటుంది. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా జరపడానికి సూచనలు కోరుతూ నిపుణుల కమిటీ ఏర్పాటు చేయడం ముదావహం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## డ్రైవర్లకు సూచనలు ఇవ్వాలి

**ఉభయ రాష్ట్రాల్లో** అనేక మార్లు వివాహ వేడుకకు ట్రావెల్ బస్‌లలో ప్రయాణించిన వారు బస్‌అతివేగం, డ్రైవర్ విశ్రాంతి కొరతవల్ల విగత జీవులుగా మారిన దుర్ఘటనలు అనేకం. వేగపరిమితి లేకుండా గమ్యం చేరడమే ముఖ్యం కాదని తెలిసినా, డ్రైవర్ల పోటీ, ఇతర కారణాల వల్ల కొన్ని చోట్ల రహదారుల దుస్థితివల్ల ప్రమాదాలు కోరి తెచ్చుకునే రీతిలో ఉంటున్నాయి. రవాణా అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి, పాటించని వారిపై చర్య తీసుకోవచ్చు. బస్ ఓనర్లు కూడా సిబ్బందిని ఆ విధంగా సూచనలు ఇవ్వాలి.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

## విద్యార్థులు తక్కువ.. కాలేజీలు ఎక్కువ

**హైస్కూళ్లలో** కూడా అప్‌గ్రేడ్ చేసి ఇంటర్ కాలేజీలుగా మార్చారు. మరొకపక్క ప్రైవేట్ కళాశాలల ప్రాబల్యం కొనసాగుతూనేఉంది. ఎక్కువ మంది హాస్టల్ సదుపాయమున్నకళాశాలల్లో జాయినవ్వడానికే ప్రాధాన్యతనిస్తారు. అధికారులేమో అనాలోచితంగా విద్యార్థులను జాయిన్ చేయమనిఒత్తిడులు తెస్తుంటారు. చివరికి ప్రభుత్వ కళాశాలలు బోసిపోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం ఆలోచించి నిర్ణయం తీసుకుంటే మంచిది.

-డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## కోర్టు తీర్పును గౌరవించరా?

**పులివెందుల** గుత్తేదార్ల బిల్లుల చెల్లింపులకు కోర్టుకు వెళదాం అని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించడం హాస్యాస్పదంగా ఉంది. ఒక్క పులివెందుల గుత్తేదారులే కాదు, రాష్ట్రవ్యాప్తంగా వేలకోట్లు బకాయిలు పెట్టింది వైకాపా ప్రభుత్వమే. అప్పులు తీసుకొచ్చి అయినవాళ్లకు, కమిషన్ ముట్టచెప్పిన వారికి చెల్లింపులు చేశారు. అలాగే తన హయాంలో 14వేల పైచిలుకుకోర్టు ఉత్తర్వుల ఉల్లంఘనలు జరిగాయి. సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసి ఆటవిక పాలన సాగించారు. ఇంకా ఏ మొహం పెట్టుకొని కోర్టుకి వెళతారు? ప్రజలు నవ్వుకోవడం కాదు, అసహ్యించుకుంటున్నారు. ఒకసారి అవకాశం ఇచ్చినందుకు సిగ్గుపడుతున్నారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## నిరాశలో వైద్య విద్యార్థులు

**దేశవ్యాప్తంగా** ఉన్న వైద్యకళాశాలల్లో ఎండి, ఎంఎస్, మెడికల్ పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాల కొరకు జూన్ 23న జరగాల్సిన నీట్ ప్రవేశ పరీక్ష కొన్ని గంటల ముందు వాయిదా పడింది. ఈ చర్యతో గత యేడాదిగా ఈ పరీక్ష కొరకు సిద్ధమైన వైద్య విద్యార్థులు నిరుత్సాహపడ్డారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని కేంద్రం వెల్లడించింది. నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ తీసుకున్న నిర్ణయం ముందు జాగ్రత్త చర్యగా భావిస్తున్నప్పటికీ గతకొద్ది రోజులుగా నీట్ యుజి ప్రశ్న పత్రం లీకేజీ వివాదం కొనసాగుతున్న నేపథ్యంలో కనీసం రెండు మూడు రోజుల ముందు నీట్ పీజీ పరీక్ష వాయిదా నిర్ణయాన్ని ప్రకటించి ఉంటే బాగుండేది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## వాటర్ షెడ్‌తో కూరగాయల సాగు

**టమాటా** ఉల్లితోపాటు మిగిలిన కూరగాయల సాగు విస్తృతంగా చేపట్టడంతోపాటుఎగుమతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. దానికి ఉపాధి హామీల ద్వారా మరింత ప్రోత్సహకాలు అందించడం అవసరం. ప్రధానమంత్రి కృషి సించాయి యోజన ద్వారా దాదాపు 20కుంటల స్థలంలో కూరగాయల సాగు చేసే అవకాశం ఉంది. ఉల్లి లాంటి పంటల కొరకు ఒక్క మహారాష్ట్ర మీదనే ఆధారపడటం మంచిది కాదు. పంటల విస్తృతి వేరే రాష్ట్రాలకు కూడా విస్తరించాలి. వాటర్ షెడ్ ద్వారా కూరగాయల సాగు చేసి ఉత్పత్తిని పెంచుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# 'విద్యుత్' చుట్టూ ముసురుతున్న చీకట్లు!



మహేష్‌కుమార్ గౌడ్

గత బిఆర్‌ఎస్ సర్కార్ హయాంలో చత్తీస్‌గఢ్‌తో జరిగిన విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్‌ప్లాంట్ల నిర్మాణపనుల్లో జరిగిన అక్రమాలు నిగ్గు తేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో జ్యుడీషియల్ కమిషన్ వేసింది. ఈ విచారణలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కమిషన్‌నోటీసులు జారీచేసింది. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల నిర్మాణం టెండర్ పద్ధతిలో కాకుండా నామినేషన్ విధానంలో చేపట్టడం సహా విద్యుత్‌కొనుగోలు ఒప్పందాల వల్ల రాష్ట్రప్రభుత్వంపై అదనపు భారం పడినట్లుగా ప్రాథమికంగా గుర్తించామని, ఆయా అంశాల్లో సమగ్ర సమాచారం కోసం కెసిఆర్‌తోపాటు 25 మంది అధికారులు, ప్రజాప్రతినిధులకు లేఖలు రాసినట్లు జస్టిస్ నర్సింహారెడ్డి తెలిపారు. ఈ నోటీసులపై కెసిఆర్ కమిషన్ ఛైర్మన్‌పై ఎదురుదాడికి దిగారు. వచ్చి వివరణఇవ్వాలని కమిషన్ ఛైర్మన్ ఆదేశిస్తే విచారణకు తాను రాలేనని, మీరే విచారణ కమిషన్ ఛైర్మన్ పదవినుంచి దిగిపోవాలంటూ 12 పేజీల సుదీర్ఘ లేఖ రాశారు. తమ ప్రభుత్వ హయాంలో జరిగిన విద్యుత్ కొనుగోళ్లు, పవర్ ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతవకలేవీ జరగలేదని, ఈ అంశంపై ఎంక్వైరీ చేయించడం చట్ట విరుద్ధమని కెసిఆర్ పేర్కొన్నారు. రాజకీయ కక్షలతోనున్న, అప్పటి నా ప్రభుత్వాన్ని, అప్రతిష్టపాలు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిషన్ ఏర్పాటు చేసిందన్నారు. మీ తీరు న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉన్నదని, విచారణ పూర్తికాకముందే తీర్పును ప్రకటించినట్లున్నదని, అందువల్ల మీముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనముండదని, కనుక ఈ ఎంక్వైరీ కమిషన్ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా వైదొలగాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు కెసిఆర్ ఈ లేఖలో పేర్కొన్నారు. ఎలాగూ తాను చేసిన అవినీతిని కమిషన్ బయటపెడుతుందని కెసిఆర్‌కు తెలుసు. కెసిఆర్ విద్యుత్ వ్యవస్థను అస్తవ్యస్తం చేయడం ద్వారా తెలంగాణ డిస్కమ్‌లు అప్పుల భారంలో కూరుకుపోయాయి. రాష్ట్రం ఏర్పడే నాటికి రూ. 12,186 కోట్లు అప్పులుండగా, పదేళ్ల కాలంలో డిస్కంలపై రుణభారం రూ. 81,516కోట్లకు చేరుకున్నాయి. దీనిలో డిస్కమ్‌లకు ప్రభుత్వం చెల్లించాల్సిన అన్నిరకాల బకాయిలు మొత్తం రూ.43,770 కోట్లుగా ఉన్నది. దీనిలో ఎత్తిపోతల పథకాలతోపాటు వివిధ ప్రభుత్వశాఖలు కలిపి గత యేడాది అక్టోబర్‌నాటికి చెల్లించాల్సిన బకాయిలు రూ.28,842.72 కోట్లు. రాష్ట్రంలో నాలుగువేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన యాదాద్రి థర్మల్ పవర్‌ప్రాజెక్టును 2015లో ప్రతిపాదించిన సమయంలో నిర్మాణ వ్యయం రూ.25,009 కోట్లు కాగా ఒక మెగావాట్‌కు రూ.6.27 కోట్ల చొప్పున ప్రతిపాదించగా, ప్రస్తుతం నిర్మాణ అంచనా వ్యయం రూ. 34,543 కోట్లకు చేరిన ఒక మెగావాట్‌కు వ్యయం రూ.8.64 కోట్లకుచేరింది. రామగుండంలోని ఎన్‌టిపిసి తొలిదశలో ఒక మెగావాట్ కు రూ. 7.63 కోట్లు మాత్రమే అయింది. కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీతో కట్టిన భద్రాద్రిలోని 1080 మెగావాట్ల పవర్ ప్రాజెక్టును మెగావాట్‌కు రూ.6.75 కోట్లతో ప్రతిపాదించి ఏడేళ్ల కాలంలో పూర్తిచేయడంతో ఒక మెగావాట్ రూ.9.74కోట్లకు చేరింది. ఇదేగాక యాదాద్రి పవర్ ప్రాజెక్టును బొగ్గుదొరికే స్థలానికి 360కి.మీ.ల దూరాన ఏర్పాటు చేశారు. బొగ్గును రైలు మార్గంలో తరలించి కరెంట్ ఉత్పత్తి చేయడంవల్ల యేటా రూ.803 కోట్లు అదనంగా ఖర్చవుతుంది. రామగుండంలో తెలంగాణకోసం ప్రత్యేకంగా 2400 మెగావాట్ల ప్లాంట్ నిర్మిస్తామని గత బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని అడిగితే, భూమి, నీరు ఇవ్వకుండా సతాయించిందని ఎన్‌టిపిసి ఛైర్మన్ గురుదీప్ స్వయంగా పార్లమెంట్ కమిటీకి చెప్పారు. కెసిఆర్ సహకరించి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి పెట్టుబడి పెట్టాల్సినఅవసరం లేకుండా ఎన్‌టిపిసి 2400 మెగావాట్ల ప్లాంట్ నిర్మించి రాష్ట్రానికి కరెంట్ ఇచ్చేది. పునర్విభజన చట్టంప్రకారం తెలంగాణకు రావాల్సిన 4వేల మెగావాట్ల ఎన్‌టిపిసి విద్యుత్ పదేళ్లయినా పూర్తిగా అందుబాటులోకిరాలేదు. ఇప్పటిదాకా 1600మెగావాట్ల ప్లాంట్ మాత్రమే అందుబాటులోకి వచ్చింది. ఇటీవల మొదలుపెట్టిన రెండోదశ 2400మెగావాట్ల ప్లాంట్ పూర్తికావాలంటే మరో ఐదేళ్ల



పడుతుంది. ప్రస్తుతం ఎన్‌టిపిసిలో ఒక యూనిట్‌ధర రూ. 5.90ఉంది. రెండోదశ పూర్తయేసరికి యూనిట్ కాస్ట్‌రూ.8 నుంచి రూ.9 దాకా పెరుగుతుందని ఇప్పటి ప్రభుత్వానికి రిపోర్టులు అందాయి. ఇదే సమయంలో సోలార్‌ఎనర్జీ కార్పొరేషన్ సోలార్ విద్యుత్‌ను రాబోయే 25యేళ్ల కాలానికి యూనిట్‌కు రూ.5.59కే ఇవ్వడానికి ముందుకు వచ్చింది. చౌకగా దొరికే ఈవిద్యుత్‌ను ప్రజలకుఇస్తే మంచిదని కొత్తగా ప్రభుత్వం ఎన్‌టిపిసితో పిపిఎలు చేసుకోలేదు. చత్తీస్‌గఢ్ కరెంట్ ఒక్కోయూనిట్ కొనుగోలు ధర రూ.3.90 అని కెసిఆర్ తెలిపారు. కానీ 2017నుంచి2022 వరకుకొన్న17,996 మిలియన్ యూనిట్లకు చత్తీస్‌గఢ్‌కు తెలంగాణ డిస్కంలు రూ.7,719కోట్లు చెల్లించాయి. ఇంకా రూ.1,081 కోట్ల బకాయిలు చెల్లించాల్సి ఉందనిడిస్కంలు చెబుతున్నాయి. కరెంట్ సరఫరా లైన్‌ఛార్జీలు రూ.1,362కోట్లు దీనికి అదనం. ఇవన్నీ లెక్కిస్తే ఒక్కోయూనిట్ ఖర్చు రూ.5.64అయిందని డిస్కంలు వెల్లడించాయి. దీనిప్రకారం దాదాపు రూ.3,110 కోట్లు అదనపు భారంపడింది. తెలంగాణ డిస్కంలు రూ. 1,081 కోట్లు బకాయిలు ఉన్నట్లు చెబుతుండగా చత్తీస్‌గఢ్ విద్యుత్ సంస్థలు మాత్రం రూ.1,715 కోట్లు ఇవ్వాలని చెబుతున్నాయి. చత్తీస్‌గఢ్ 2022, ఏప్రిల్ నుంచి విద్యుత్ సరఫరా నిలిపివేసింది. దీనితో బహిరంగ మార్కెట్‌నుంచి రూ.2,083 కోట్లు చెల్లించి కరెంట్ కొనాల్సి వచ్చింది. చత్తీస్‌గఢ్ నుంచి కరెంట్ తెచ్చుకునేందుకు పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ లైన్ కారిడార్‌ను అద్దెకుతీసుకోవాల్సివచ్చింది. రెండువేల మెగావాట్లకు లైన్‌రిజర్వ్ చేసుకున్నారు. దీనికి రూ. 638 కోట్లు అదనపు ఛార్జీలు చెల్లించాల్సివచ్చింది. కానీ వెయ్యిమెగావాట్లుమాత్రమే కరెంట్ తీసుకున్నారు. దీనితో వెయ్యి మెగావాట్ల కరెంట్ రాకున్నా పరిహారం కింద రూ.261 కోట్లుకట్టాలని డిస్కంలకు పిజిసిఐఎల్ నోటీసులు జారీచేసింది. ఈవిధంగా కెసిఆర్ ప్రభుత్వానికి ముందుచూపులేకపోవడం, విద్యుత్ ప్రాజెక్టులను సకాలంలో పూర్తిచేయలేకపోవడం, విద్యుత్ ఒప్పందాల్లో అవినీతి కారణంగా విద్యుత్ సంస్థలు తీవ్ర నష్టాల్లో మునిగిపోయాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రోజువారీ విద్యుత్ డిమాండ్ గరిష్టంగా 15,622 మెగావాట్లు కాగా 2031-32 నాటికి 27,059 మెగావాట్లకు చేరుతుందని అంచనా. పెద్దఎత్తున సాంప్రదాయేతర ఇంధన ఉత్పత్తి, సరఫరాకు ముందుకు వచ్చే ప్రైవేట్ కంపెనీలను ఆహ్వానించి ఒప్పందాలు చేసుకోవాలని ఈ ప్రభుత్వం భావిస్తోంది. ●

# ఢిల్లీ మంత్రి అతిశి నిరవధిక దీక్ష విరమణ

**న్యూఢిల్లీ,జూన్ 25:** ఢిల్లీలో ఎదురయిన నీటిసంక్షోభంపై నిరవధిక దీక్ష చేస్తున్న ఆప్ ప్రభుత్వ మంత్రి అతిశీ ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం దీక్షను విరమించారు. ఆమెకు రక్తంలో చక్కెరస్థాయి పడిపోయిందని వైద్యులు వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించాలని లేనిపక్షంలో ఆమె ప్రాణానికి ప్రమాదమని హెచ్చరించారు. అందువల్లనే తెల్లవారుఝామున నాలుగు గంటలకు అతిశిని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఐసియులో కోలుకుంటున్నారు. అతిశీ రక్తంలో చెక్కరస్థాయి అర్థరాత్రి 43కి పడిపోతే తెల్లవారుఝామున మూడు గంటలకు 36కి చేరిందని ఆప్ నాయకులు వెల్లడించారు. గడచిన ఐదురోజులుగా ఆమె ఘనాహారం ఏదీ తీసుకోలేదని పార్టీ సోషల్‌మీడియా ఎక్స్‌లో పోస్టు చేసింది. రోజురోజుకూ ఆమె ఆరోగ్యం క్షీణిస్తుండటంతో ఆమెను లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆసుపత్రికి తరలించినట్లు ఆప్ వెల్లడించింది. ఈనెల 21వ తేదీనుంచి ఆమె నిరవధిక దీక్షను ప్రారంభించింది. ఢిల్లీలో నెలకొన్న వేసవి వడగాడ్పుల తీవ్రత ఉన్నప్పటికీ ఆమె దీక్షను కొనసాగించారు. బిజెపి ఆధ్వర్యంలోని హర్యానా ప్రభుత్వం దేశ రాజధానికి మంచినీటిని అందించడంలేదని ఆమె ఆరోపించారు. హర్యానా ఢిల్లీలోని 28 లక్షల ప్రజలకు మంచినీటిని అడుకుంటున్నదని, రోజుకు 100 మిలియన్ గాలన్ల నీటిని విడుదలచేయాల్సి ఉండగా తక్కువ సరఫరాచేస్తోందని ఆమె విమర్శించారు. దేశరాజధానిలో 2.8 లక్షలమంది ప్రజలున్నారని, వారంతా ఇపుడు చుక్కనీటికోసం తహతహలాడుతున్నారన్నారు. తక్షణమే ఢిల్లీకి నీటి వాటాను విడుదలచేయాలని ఆమె డిమాండ్‌చేసారు.



ఇదిలా ఉంటే ఆమ్ ఆద్మీపార్టీ ఒక ప్రకటన విడుదలచేస్తూ అతిశీ నాలుగురోజుల్లో రెండు కిలోలు బరువు తగ్గిపోయారని ఆందోళన వ్యక్తంచేసింది. దీక్షకు ముందు ఆమె బరువు 65.8 కిలోలుగా ఉన్నారని, ఇపుడు 63.6 కిలోలకు తగ్గారని, గడచిన నాలుగురోజుల్లోనే 2.2 కిలోలు తగ్గారని ఆప్ తన ప్రకటనలో వెల్లడించింది. ఆమె రక్తంలో చక్కెరస్థాయి 28 యూనిట్లుతగ్గిపోయిందని, మొదటిరోజుకంటే నాలుగు రోజులకు మరింతగా క్షీణించారని వివరించింది. అంతకుముందు ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆప్ నేతల బృందంతో సమావేశం అయి చర్చలు జరిపారు. హర్యానా ముఖ్యమంత్రి నాయబ్‌సింగ్‌సైనీతో మాట్లాడామని, అదనపు నీటిని విడుదలచేయగలమా లేదా అన్నది కచ్చితంగా పరిశీలించి న్యాయంచేస్తామని చెప్పారన్నారు. ఆప్ నేత ఎంపి సంజయ్‌సింగ్ మాట్లాడుతూ 43 ఏళ్ల ఢిల్లీ జలవనరుల మంత్రిని ఢిల్లీలోని లోక్‌నాయక్ జయప్రకాష్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు.



# అమెరికాలో బద్దలైన డ్యామ్..

## వరదల్లో విలవిలతాడుతున్న నాలుగు రాష్ట్రాలు

**వాషింగ్టన్, జూన్ 25:** అమెరికాలో వరదలు తీవ్రమయ్యాయి. ఆ ప్రవాహ తీవ్రతకు ఓ డ్యామ్ బద్దలై జనావాసాల్లోకి నీరు చేరింది. అక్కడి ఐయోవా, సౌత్ డకోటా, మిన్నెసోటా, నెబ్రోస్కా రాష్ట్రాల్లో దాదాపు 30 లక్షల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మిన్నెసోటాలో బ్లూఎర్త్ కౌంటీలో ది ర్యాపిడాన్ డ్యామ్ వరద తీవ్రతకు బద్దలైంది. దీంతో అక్కడి సమీప ప్రాంతం ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ఘటనలో డ్యామ్ కొంత దెబ్బతిన్నట్లు అధికారులు చెబుతున్నారు. దక్షిణ మిన్నెసోటా ప్రాంతం ఇప్పటికీ వరదలోనే ఉంది. ఈ వారాంతంలో ఐయోవాలో వచ్చిన వరదల్లో ఓ వ్యక్తి కొట్టుకుపోయినట్లు అధికారులు చెబుతున్నారు. దాదాపు 11 వేల మంది జీవించే స్పెన్సర్ నగరం, క్లే కౌంటీలకు ఇతర ప్రాంతాలతో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. 383 మందిని వరద నుంచి కాపాడారు. సియోక్స్ నగరానికి చెందిన ఫైర్ మార్షల్ ఈ వరదను తాము ఊహించలేకపోయినట్లు వెల్లడించారు. ఇక్కడ ఒక రైల్‌రోడ్ వంతెన నీటి ప్రవాహం తీవ్రతకు కుప్పకూలిపోయింది. ఇది ఐయోవా నుంచి దక్షిణ డకోటాలోని ప్రాంతాలను కలుపుతుంది. 1993లో వచ్చిన భయానక వరదలను ప్రస్తుత పరిస్థితి గుర్తు చేస్తోందని ఐయోవా గవర్నర్ కిమ్ రేనోల్డ్స్ పేర్కొన్నారు. ఇక్కడ ప్రధాన వ్యాపారాలు మొత్తం మూతపడ్డాయని, ఆసుపత్రులను ఖాళీ చేయించినట్లు వెల్లడించారు. ఇక ఈ వారం మొదట్లో నీటి ప్రవాహ తీవ్రత ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నీరు మొత్తం మిస్సోరీ, మిసిస్సిప్పి నదిలోకి చేరనుంది. సియోక్స్ ప్రాంతంలో భారీ వర్షాలు కురిశాయి. ఇక్కడి విమానాశ్రయంలో ఏడు అంగుళాల భారీ వర్షపాతం నమోదైంది. ఇక ఐయోవాలోని రాక్ ర్యాపిడ్స్ ప్రాంతంలో 11 అంగుళాల వాన పడింది. ఇటీవల కాలంలో కురిసిన విడతల వారీగా భారీ కుండపోతలతో ఈ పరిస్థితి తలెత్తినట్లు జోసఫ్ అనే వాతావరణ నిపుణుడు పేర్కొన్నాడు. ఇప్పటికే నేల పూర్తిగా తేమతో నిండిపోవడంతో భూమిలోకి నీరు ఇక ఇంకని పరిస్థితి ఏర్పడి వరదగా మారిందన్నారు.



# మోడీకి ఆ చెడు అలవాటు ఉంది..

## బిజెపి సీనియర్ నేత సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ, జూన్ 25:** కేంద్ర మాజీ మంత్రి, బిజెపి నేత సుబ్రమణ్యస్వామి గత కొంతకాలంగా ప్రధాని నరేంద్రమోడీపై విమర్శలు గుప్పిస్తున్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అప్పట్లో విధించిన ఎమర్జెన్సీ గురించి మోడీ మాట్లాడటంపై ఆయన స్పందించారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా మోడీ పోరాడలేదు. ఆ సమయంలో ఆయన గుజరాత్‌లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్‌గా ఉన్నారు. బాబుభాయ్ నేతృత్వంలోని జనతా మోర్చా సర్కార్ గుజరాత్‌లో ఉన్న కారణంగా రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితులు రాలేదు. ఇలాంటి అంశాల్లో క్రెడిట్ కొట్టేయాలనే ఓ చెడ్డ అలవాటు మోడీకి ఉంది అని సుబ్రహ్మణ్యస్వామి ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. దేశవ్యాప్తంగా నీట్ ప్రవేశ పరీక్ష పేపర్ లీకేజీ సంచలనం సృష్టిస్తున్న వేళ సుబ్రహ్మణ్యస్వామి బిజెపిపై విమర్శలు గుప్పించారు. పార్లమెంట్‌లో మెజారిటీ లేని ప్రభుత్వం ఉంది. దేశంలో నిరుద్యోగుల సంఖ్య భారీగా పెరిగిపోతోంది. ఎవరు గెలిచినా విద్యార్థుల కష్టాలో పట్టించుకోరు? పిల్లల జీవితాలతో ఆడుకోవడం, వారి కలలను నాశనం చేయడమే వారి పని అని సుబ్రహ్మణ్య స్వామి తీవ్రంగా స్పందించారు.

# జూలైలో రష్యా పర్యటనకు ప్రధాని మోడీ

**మాస్కో, జూన్ 25 :** ప్రధాని నరేంద్రమోడీ జూలైలో రష్యాలో పర్యటించనున్నారని సమాచారం. భారత్-రష్యా మధ్య వార్షిక చర్చల నిమిత్తం ఈ పర్యటన జరగనుంది. అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ వర్గాలను ఉటంకిస్తూ రష్యా అధికారిక మీడియా సంస్థ వెల్లడించింది. మోడీ పర్యటన విషయంలో రష్యా నుంచి బహిరంగ ఆహ్వానం ఉందని, పుతిన్‌తో ఆయన సమావేశం ఉంటుందని మార్చి నెలలో క్రెమ్లిన్ వెల్లడించింది. ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య నేపథ్యంలో భారత్ స్వతంత్ర వైఖరి ప్రదర్శిస్తోంది. అమెరికా, ఐరోపా సమాఖ్య ఆంక్షలు ఉన్నప్పటికీ.. మనం మాత్రం రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న సంగతి తెలిసిందే. భౌగోళిక, రాజకీయ పరిస్థితుల సంగతి ఎలా ఉన్నా.. మాస్కో-ఢిల్లీ మధ్య సంప్రదాయ స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయని గతంలోనే పుతిన్ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ పరిణామాలపై తాను మోడీతో మాట్లాడానని చెప్పారు.



ఈ సమస్యకు శాంతియుత పరిష్కారం దిశగా భారత ప్రధాని తన వంతు ప్రయత్నాలు చేస్తారని తనకు తెలుసన్నారు. అలాగే తన స్నేహితుడు మోడీని కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని, ఆయన రష్యా వస్తే.. వర్తమాన అంశాలు, రెండు దేశాల సంబంధాల బలోపేతం గురించి మాట్లాడుకునే అవకాశం ఉంటుం దన్నారు. అందుకే ఆయన తన దేశంలో పర్యటించాలని గతంలో ఆకాంక్షించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే మోడీ పర్యటన ఉండనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, పుతిన్ మాత్రం భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జి-20 సదస్సుకు హాజరు కాలేదు. దీనిపై ఆయన గతంలో స్పష్టత ఇచ్చారు. 'సమావేశాల సమయంలో నా స్నేహితులకు ఎందుకు సమస్యలు సృష్టించాలి?' అని వ్యాఖ్యానించారు. ఇక ఇటీవల ఉక్రెయిన్‌లో శాంతి సాధనకు స్విట్జర్లాండ్‌లో నిర్వహించిన సదస్సులో భారత్ తన ప్రతినిధిని పంపింది. స్విస్ శాంతి సాధన సదస్సు సంయుక్త ప్రకటనపై భారత్ సంతకం చేయలేదు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వెంటనే ముగిసిపోవాలని భారత్ బలంగా కోరుకుంటున్నా, మాస్కోతో ద్వైపాక్షిక బంధాన్ని విచ్ఛిన్నం చేసుకోవడానికి సిద్ధంగా లేదని ఈ పరిణామం వెల్లడి చేసింది.



# నిజ్జర్‌కు ఆ అర్హత లేదు

## ట్రూడో సొంత పార్టీలోనే వ్యతిరేకత

ఒట్టావా, జూన్ 25: ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్‌కు కెనడా పార్లమెంట్ దిగువసభలో మౌనం పాటించి నివాళులర్పించడంపై అధికార పక్షంలోనే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. లిబరల్ పార్టీకి చెందిన ఎంపి చంద్ర ఆర్య తాజాగా ట్రూడో నిర్ణయంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఆయన చర్య ఎంతో మంది గౌరవనీయులైన కెనడా వాసుల ఉన్నతత్వాన్ని దెబ్బ తీసిందన్నారు. గత వారం హౌస్ కామన్స్ నిజ్జర్‌కు నివాళులర్పిస్తూ కొన్ని నిమిషాల మౌనం పాటించడం ఏ మాత్రం సరికాదని చంద్ర అభిప్రాయపడ్డారు. అతడికి వేర్పాటు వాదులతో సంబంధాలున్నాయని కెనడా ఆందోళన చెందినట్లు గతవారం ఒక పత్రిక ఇన్వెస్టిగేషన్ కథనంలో పేర్కొన్న విషయాన్ని ఉటంకించారు. ఆయన సదరు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ జీవిత కాలం కెనడాకు సేవచేసిన అతి కొద్దిమంది గొప్పవారికి ఇచ్చే అరుదైన గౌరవం అది. నిజ్జర్ ఆ కోవకు చెందిన వ్యక్తికాదు. విదేశీ ప్రభుత్వం హత్య చేసిందంటూ చెబుతున్న నమ్మదగిన ఆరోపణలుతో మాత్రమే అతడిని గౌరవనీయులైన కెనడా వాసుల సరసన చేర్చడం తప్పు అని పేర్కొన్నారు. ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు గురై ఏడాదైన సందర్భంగా కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో ప్రభుత్వం గత వారం ప్రత్యేకంగా నివాళులర్పిం చింది. ఏకంగా దేశ పార్లమెంటులోని దిగువ సభలో సంస్మరణ కార్యక్రమం నిర్వహించగా ఎంపిలందరూ నిలబడి మౌనం పాటించారు. సభలో ఉన్న వివిధ పార్టీల సభ్యులందరూ చర్చించి ఏకాభిప్రాయానికి వచ్చినందున నిజ్జర్ జ్ఞాపకార్థం మౌనం పాటించామని హౌస్ ఆఫ్ కామన్స్ స్పీకర్ నాడు తెలిపారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో ట్రూడో సర్కార్‌పై విమర్శలు వచ్చాయి. భారత్ అధికారికంగా నిరసనను కెనడా ప్రభుత్వానికి తెలిపింది. 2023 జూన్ 18న బ్రిటిష్ కొలంబియాలోని సర్రే ప్రాంంలో ఓ గురుద్వారా వెలుపల నిజ్జర్ హత్య జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన వెనుక భారత్ ఏజెంట్ల పాత్ర ఉందంటూ ట్రూడో చేసిన ఆరోపణలతో రెండు దేశాల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.

# 61కి పెరిగిన కళ్లకురిచ్చి కల్తీసారా మృతులు



**చెన్నై, జూన్ 25:** కళ్లకురిచ్చి కల్తీసారా ఘటనలో సోమవారం వరకూ మృతిచెందినవారి సంఖ్య 61కిచేరింది. 12 మంది బాధితులు పూర్తిగా కంటిచూపును కోల్పోయారు. సారాతాగి అస్వస్థతకు లోనైనవారిలో 155 మందికి ఆసుపత్రిలో ఇంకా చికిత్స అందిస్తున్నారు. ఈ విషాదకరఘటనకు కారకులైనవారిని సిబిసిఐడి వరుసగా అరెస్టులు చేసి కస్టడీలోకి తీసుకుని విచారించాలని నిర్ణయించింది. 18వ తేదీ కళ్లకురిచ్చిలో మెథనాల్ కలిసిన కల్తీసారాను సుమారు 200 మందికిపైగా సేవించారు. వీరిలో ఇప్పటివరకూ 61 మంది చనిపోయారు. కల్తీసారా బాధితులను కళ్లకురిచ్చితోపాటు విల్లుపురం, సేలం, పుదుచ్చేరి జిప్మర్ ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించారు. బాధితుల్లో వరుసవెంట మరణాలు సంభవిస్తున్నాయి. మొత్తం రెండురోజుల క్రితం వరకూ 55 మందిమృతిచెందగా తాజాగా ఆ మృతుల సంఖ్య 61కి పెరిగింది. కళ్లకురిచ్చ ప్రభుత్వ ఆసుపత్రిలో 109 మంది, సేలం ప్రభుత్వ కళాశాలలో 30, పుదుచ్చేరిజిప్మర్ ఆసుపత్రిలో 12 మంది విల్లుపురం ప్రభుత్వ వైద్యకళాశాలల ఆసుపత్రిలో నలుగురు మొత్తం 155 మంది చికిత్సపొందుతున్నారు. వీరిలో 16 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈకల్తీసారా బాధితుల్లో 12 మందికి పూర్తిగా కంటిచూపు పోయింది. మిగిలిన వారి ప్రాణాలు కాపాడేందుకు వైద్యులు కృషి చేస్తున్నారు. మరోవైపు కల్తీసారా తయారీకి సహకరించిన వారితోపాటు కల్తీసారా విక్రయించిన వారు సరఫరా చేసినవారు ఈసారా తయారీకి ముడిసరుకు సరఫరా చేసినవారు మొత్తం 12 మందిని పోలీసులు అరెస్టు చేసారు. ముందు రోజు కూడా అయ్యాస్వామి, దేవేంద్రన్ అనే ఇద్దరిని అరెస్టు చేసారు. దీనితో ఈకేసులో అరెస్టు చేసిన వారి సంఖ్య 14కు పెరిగింది. మవరోవైపు ఈకేసు విచారిస్తున్న సిబిసిఐడి అరెస్టు అయిన వారందరినీ కస్టడీలోకి తీసుకుని విచారించాలని నిర్ణయించింది.



### ఎంపిగా ప్రమాణం చేసిన ఇందిర హంతకుడి కుమారుడు సరబ్‌జీత్ ఖల్సా

**న్యూఢిల్లీ, జూన్ 25:** దేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీని హత్య చేసిన బాడీగార్డుల్లో ఒకరైన బీంట్‌సింగ్ కుమారుడు సరబ్‌జీత్‌సింగ్ ఖల్సా మంగళవారం లోక్‌సభలో ఎంపిగా ప్రమాణస్వీకారం చేశారు. పంజాబ్‌లోని ఫరీద్‌కోట్ లోక్‌సభ స్థానం నుంచి ఖల్సా స్వతంత్ర అభ్యర్థిగా విజయం సాధించారు. మంగళవారం ఆయన లోక్‌సభలో పంజాబీ భాషలోనే ఎంపిగా ప్రమాణం చేశారు. ప్రమాణస్వీకారం ముగిసిన తర్వాత 'వహే గురూజీ కా ఖల్సా, వహే గురూ జీకీ ఫతేహ్' అని సరబ్‌జీత్ వ్యాఖ్యానించారు.

# పట్టాలెక్కనున్న వందే భారత్ స్లీపర్!

**న్యూఢిల్లీ,జూన్ 25:** దేశంలో మొట్ట మొదటి సారిగా వందే స్లీపర్ రైలు త్వరలో పట్టాలెక్కనుంది. ప్రస్తుతం వందే భారత్ రైళ్లు ఛైర్‌కార్ సర్వీసులను మాత్రమే అందిస్తున్నాయి. అంటే ఆగస్టు15నాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ దీనిని ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్లీపర్ రైలు పనులను పర్యవేక్షించడానికి బెంగళూరు వెళ్లారు. వందే భారత్ రైలు తయారీ చివరిదశలో ఉందని ఆయన పేర్కొన్నారు. దేశంలో మొట్టమొదటి వందేభారత్ స్లీపర్ రైలు ఢిల్లీ, ముంబయి రైల్వే మార్గంలో నడుస్తుందని, రద్దీగా ఉండే ఈ మార్గంలో స్లీపర్ రైలును అందుబాటులోకి తీసుకువస్తే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. స్లీపర్ ట్రైన్ ఢిల్లీ నుంచి భోపాల్, సూరత్ మీదుగా ముంబయి చేరుకుంటుందని తెలిపారు. త్వరలో పట్టాలెక్కనున్న ఈ స్లీపర్ రైల్లో మొత్తం 16 బోగీలు ఉంటాయిని అందులో 10థర్డ్ ఏసీకి, 4సెకండ్ ఏసీకి, ఒక బోగీ ఫస్ట్ ఏసికి కేటాయించారని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి. వందే భారత్ స్లీపర్ రైలులో సీటింగ్ తోపాటు లగేజీ కోసం రెండు బోగీలు అందుబాటులో ఉంటాయి. గంటలకు 130 కి.మీ వేగంతో నడిచే ఈ రైలు వేగాన్ని కొద్ది రోజుల అనంతరం క్రమంగా గంటకు 160-220 కి.మీ.లకు పెంచనున్నారు.



# కబాబ్స్‌లో కృత్రిమ రంగుల వినియోగంపై నిషేధం!

**బెంగళూరు, జూన్ 25:** ఎంతో మంది ఇష్టంగా తినే స్ట్రీట్ ఫుడ్ కబాబ్‌లో ఉపయోగించే కృత్రిమ రంగులను కర్ణాటక ప్రభుత్వం నిషేధించింది. వెజ్ - నాన్‌వెజ్ కబాబ్స్‌లో కృత్రిమ రంగులు కలపడం వల్ల ప్రజారోగ్యంపై ప్రతికూల ప్రభావం ఉంటుందని పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా అమ్ముడవుతున్న కబాబ్‌లో కృత్రిమ రంగు ఉపయోగిస్తున్నారని, దీనివల్ల ప్రజల ఆరోగ్యంపై ప్రభావం ఉంటుందని ఇటీవల మీడియా కథనాలు వెలువడడంతో ఫుడ్ సెఫ్టీ అండ్ క్వాలిటీ డిపార్టమెంట్ రంగంలో దిగింది. రాష్ట్రం వ్యాప్తంగా విక్రయించే కబాబ్‌ల నమూనాలను సేకరించి ప్రయోగశాలల్లో పరీక్షించింది. ఇవి నాసిరకంగా ఉన్నాయని గుర్తించిన అధికారులు కృత్రిమ రంగులపై నిషేధం విధించారు. ఆహార భద్రత, ప్రమానణాల చట్టం 2006 ప్రకారం కృత్రిమ రంగులపై నిషేధం విధించామని, దీనిని అతిక్రమిస్తే జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తామని



అధికారులు వెల్లడించారు. గతంలో రాష్ట్రంలో అమ్ముడవుతున్న కాటన్ క్యాండీ (పీచుమిఠాయి) లో కలిపే రంగుల్లో పేపర్ ప్రింటింగ్ ఎక్కువగా వినియోగించే రోడమైన్ -బి కెమికల్‌ను కలుపుతున్నట్లు అధికారులు గుర్తించారు. ఇది ఎక్కువ మొత్తంలో శరీరంలోకి వెళ్తే,కిడ్నీ, లివర్ పనితీరుపై ప్రభావం చూపుతుందని, అల్సర్ వంటి సమస్యలతో పాటు క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదముందని ఆరోగ్య నిపుణులు వెల్లడించారు. దీంతో మార్చిలోనే పీచుమిఠాయిపై రాష్ట్ర వ్యాప్తంగా నిషేధం విధించారు.

# రామమందిరం పైకప్పునుంచి వర్షపునీరు లీక్

## టెంపుల్ కమిటీ దృష్టికి తెచ్చిన ప్రధాన పూజారి

**అయోధ్య, జూన్ 25:** ప్రపంచ ప్రఖ్యాతి పొందిన అయోధ్య రామమందిరంలో లీకేజిలు ఇపుడు మందిర ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మందిరం పైకప్పునుంచి ప్రధానమందిరం లోపలికి యధేచ్ఛగా వర్షపునీరు ధారలా లీక్ అవుతున్నట్లు మందిర ప్రధాన అర్చకుడు ఆచార్య సత్యేంద్రదాస్ వెల్లడించారు. నిర్మాణంలో కొంత నిర్లక్ష్యం చూపించినట్లుగా ఉందని, అలాగే మందిరం ఆవరణనుంచి బయటికిపోయేందుకు ఎలాంటిడ్రైనేజి వ్యవస్థ కూడా లేదని ఆయన వెల్లడించారు. గడచిన వారంలో కురిసిన అర్థరాత్రి వర్షంతో మొత్తం ప్రధాన మందిరంలోకి వర్షపునీరు ఏకధాటిగా లీక్ అవుతూ ఉన్నదని ఆయన అన్నారు. దేవాలయ కమిటీ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మందిర నిర్మాణ కమిటీ ఛైర్మన్ నృపేంద్రమిశ్రా వెంటనే మందిరప్రాంగణంలోకి వెళ్లి పైకప్పును వెంటనే మరమ్మతులు చేయాలని, లీకులు అరికట్టాలని ఆదేశాలు జారీచేసారు. మిశ్రా మాట్లాడుతూ దేవాలయం మొదటి అంతస్తు నిర్మాణం జులై చివరికి పూర్తి అవుతుందని, మొత్తం మందిర నిర్మాణం డిసెంబరునాటికి పూర్తిచేస్తామన్నారు. లీకులను తక్షణమే అరికట్టే చర్యలుచేపట్టామన్నారు. ఆలయ ప్రధానపూజారి సత్యేంద్రాస్ మాట్లాడుతూ భారీ వర్షం వస్తే ప్రధాన మందిరంలోకి వర్షపునీరు యధేచ్ఛగా లీక్ అవుతోందని, ప్రధాన పూజారి కూర్చున్న చోటే నేరుగా ఈ నీరుపడు తోందని చెప్పారు. అంతేకాకుండా విఐపి దర్శనాలకోసం వచ్చే వారి ప్రాంతంలోనూ లీకులు పెరిగాయన్నారు. దేశవ్యాప్తంగా వచ్చిన ఇంజనీర్లు




రామ్‌మందిరాన్ని నిర్మిస్తున్నారని, జనవరి22వ తేదీ మందిరం ప్రారంభోత్సవం జరిగిందని, వర్షం వస్తే పైకప్పు లీక్ అవుతుందని వారికి తెలియదా అని ప్రశ్నించారు. అయితే గత శనివారం కురిసిన వర్షాలకు రామ్‌పథ్‌రోడ్డులోని ఇళ్లలోకిసైతం వర్షపునీరు వచ్చిచేరింది. అయోధ్యలో కొత్తగా నిర్మించిన రోడ్లపక్కన డ్రైన్లు లేకపోవడంతో ఆనీరంతా ఇళ్లలోకి చేరింది. జాల్వాన్‌పురానుంచి హను మాన్‌గర్హి భక్తిపథ్, టేఢీ బజార్‌నుంచి లోపలి రోడ్లలో కూడా వర్షపునీరు ఇళ్లలోకి చేరుతోందని స్థానికులు ఆరోపించారు. అయోధ్య మేయర్ గిరీష్ పాటి త్రిపాఠి మాట్లాడుతూ ఉదయంనుంచి కూడా మేం మరమ్మతులకు ఆదేశించామని, అనేక బృందాలు మున్సిపాలిటీ నుంచి వర్షపునీటిని తొలగించే పనిలో ఉన్నాయన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ అజయ్ రాయ్ మాట్లాడుతూ మందిర నిర్మాణంలో కూడా బిజెపి అవినీతి తెలుస్తోందని విమర్శించారు. శవపేటిక అయినా, దేవుడి మందిరం అయినా సరే బిజెపి అవినీతికి అవకాశాలుగా మారిపోతున్నాయని ఎద్దేవా చేసారు. మందిర ప్రధాన పూజారే పైకప్పునుంచి వర్షపు నీరు లీక్ అవుతున్నదని చెప్పారని, కోట్లాది రూపాయలు ఖర్చుచేసి నిర్మించినమందిరం వర్షాకాలంలో పైకప్పునుంచి నీరురాకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులకు లేదా అని ఆయన ప్రశ్నించారు.

రామ్‌పథ్ రోడ్డు మార్గంలో మొత్తం రోడ్లనిర్మాణాన్ని 624 కోట్లతో చేపట్టిం దని, అయోధ్యను అవినీతి హబ్‌గా బిజెపి మార్చివేసిందని ఆయన దుయ్యబట్టారు. ఇళ్లస్థలాలు స్వాధీనంచేసుకున్న ప్రభుత్వం నివాసితులకు సరైన పరిహారం కూడా ఇవ్వలేదని అజయ్‌రాయ్ ఆరోపించారు.

# రేషన్ ఇవ్వడంలేదని చెప్పలదండతో గ్రామంలో ఊరేగింపు

**దుంకా(జార్ఖండ్), జూన్ 25:** ప్రతినెలా ఇచ్చే రేషన్‌ను ఇవ్వడంలేదన్న ఆరోపణలపై ప్రజాపంపిణీ వ్యవస్థకు సంబంధించిన రేషన్ డీలర్‌కు మెడలో చెప్పుల దండవేసి గ్రామంలో ఊరేగించిన సంఘటన పోలీసుల దృష్టికి వెళ్లింది. సబ్సిడీ రేషన్ లబ్దిదారులు గడచిన నాలుగునెలలుగా ఆమె తమకు రేషన్ పంపిణీచేయడంలేదని వాదించారు. గోపోకందర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మధుబన్‌గ్రామంలో ఈ సంఘటన జరిగిందని పోలీస్ స్టేషన్‌ఇన్‌ఛార్జి రంజీత్ మండల్ చెప్పారు. అలాగే గ్రామస్తులు గోవింద్‌పూర్ సాహెబ్‌గంజ్ రాష్ట్ర హైవేను ఒక గంటపాటు స్తంభింపచేసి తమ నిరసనను తెలిపారన్నారు. మంగళవారంనుంచి రేషన్ ప్రారంభిస్తారన్న హామీ లభించడంతో గ్రామస్తులు శాంతించి తమ నిరసనను నిలిపివేసారని ఎస్‌ఐ తెలిపారు. స్థానిక బిడిఒ గౌతమ్ మోడీ మాట్లాడుతూ ప్రాథమిక విచారణలో డీలర్ 60శాతం ఆహారోత్పత్తులను మేలో పంపిణీచేసారని, ఏడుశాతం జూన్‌లో పంపిణీచేసినట్లు తేలిందన్నారు. జిల్లా సరఫరా అధికారి విశాల్‌కుమార్ మాట్లాడుతూ సకాలంలో మంగళవారం మొత్తం రేషన్‌పంపిణీ పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకోవాలని బిడిఒను ఆదేశించినట్లు డిఎస్‌ఒ తెలిపారు.



# ప్రమాణ స్వీకారానికి ఒంటెపై పార్లమెంటుకు.. అడ్డుకున్న సిబ్బంది

**న్యూఢిల్లీ, జూన్ 25:** ప్రమాణస్వీకార సమయంలో తమ ప్రాంత సంప్రదాయాలు, భాషకు పెద్దపీట వేసేందుకు చాలామంది నాయకులు ప్రయత్నిస్తుంటారు. రాజస్థాన్‌కు చెందిన భారత్ ఆదివాసీ పార్టీ అధ్యక్షుడు, ఎంపి రాజ్‌కుమార్ రోత్ ప్రమాణస్వీకారానికి ఒంటెపై పార్లమెంట్‌కు వచ్చారు. అయితే, పార్లమెంట్ పరిసరాల్లోకి రాగానే ఆయనను అక్కడున్న భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. ఒంటెను ఇంతకంటే ముందుకు అనుమతించడం కుదరదనిచెప్పారు. సిబ్బంది తీరుపై ఎంపి అసహనం వ్యక్తం చేశారు. గతంలో మూడుసార్లు ప్రధానిగా చేసిన వాజ్‌పేయిూ ఎద్దుల బండిలో పార్లమెంట్‌కు వస్తే తప్పులేదు కానీ, నేను ఒంటెపై వస్తే తప్పేంటి? అని నిలదీశారు. దీనిపై పార్లమెంట్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు. కాంగ్రెస్ మద్దతులో బాన్స్‌వారా లోక్‌సభ స్థానం నుంచి ఈయన విజయం సాధించారు. సోమవారం ప్రారంభమైన ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారంతో ముగియనుంది. బుధవారం స్పీకర్ పదవి కోసం ఎన్నిక నిర్వహించనున్నారు.



పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

**జాతీయ లోక్ అదాలత్ ఈనెల 29న - కేసులు పరిష్కారానికి కృషి చేయాలి**

## సమన్యాయానికి వేదిక లోక్ అదాలత్ - న్యాయమూర్తి విజయదుర్గ

ప్రభాతవార్త నరసాపురం :ఈ నెల 29వ తేదీన నర్సాపురం లో అన్ని కోర్ట్ ల సముదాయాలలో జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు మరింత త్వరితగతిన సమ న్యాయ అందించడానికి న్యాయవాదులు తమ వంతు కృషి చేయవలసినది గా కోరుతూ స్థానిక నర్సాపురం 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ ఈ రోజు బార్ అసోసియేషన్ హాల్ నందు న్యాయవాదులతో ఏర్పాటు చేసిన సమావేశంలో అన్నారు. కొన్ని అపరిష్కృతంగా ఉన్న సివిల్ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించి మధ్యవర్తిత్వం ద్వారా కూడా ఇరుపార్టీల వారికి సమ న్యాయం అందించడానికి ఇరు పార్టీల న్యాయవాదులు సహకరించాలని, రాజీ పడతగిన క్రిమినల్ కేసులు చెక్ బౌన్స్ కేసులలో కూడా కక్షిదారులకు లోక్ అదాలత్ యొక్క ఉపయోగాన్ని తెలియజేసి గతంలో కంటే ఎక్కువ కేసులు రాజీ చేసే అయ్యేటట్లు న్యాయవాదులు అందరూతమ వంతు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు జి. గంగ రాజు, కె. శ్రీనివాస్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు, జనరల్ సెక్రెటరీ ఆర్.జి కుమార్, సీనియర్ జూనియర్ న్యాయవాదులు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హమీద్ ప్యానల్ లాయర్ లు పాల్గొన్నారు.





పశ్చిమ గోదావరి కలెక్టర్ గా నియమితులైన చదలవాడ నాగరాణి మంగళ వారం రాష్ట్ర సచివాలయంలో జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రస్తుతం సాంకేతిక విద్యా శాఖ కమీషనర్ గా ఆమె ఉన్నారు. : పాలకొల్లు ప్రభాతవార్త

## నాయకర్ను కలిసిన బిజెపి వనమాల

### ఎమ్మెల్యేకు సత్కారం



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం కూటమి అభ్యర్థి గా భారీ మెజారిటీ తో గెలుపొంది నరసాపురం శాసనసభ్యులు గా ప్రమాణస్వీకారం చేసి వచ్చిన బొమ్మిడి నారాయణ నాయకర్ ఈ రోజు వారి నివాసం లో రాష్ట్ర అగ్ని వన్నీ కులక్షత్రియ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి, ప్రముఖ సీనియర్ న్యాయవాది, బీజేపీ సీనియర్ నాయకులు వనమాల శ్రీనివాస్ కలసి అభినందనలు తెలియజేసి చిరుసత్కారం చెయ్యటం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గం లో అపరిష్కృతముగా ఉన్న అన్ని సమస్యలు వశిష్ఠ వారధి, ఫిషింగ్ హార్బార్, నల్లిక్రిక్ తదితర సమస్యలు అన్ని నాయకర్ పూర్తి చేస్తారని ఆశభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమం లో తిరుమని వెంకటరాజు, అద్దంకి వెంకటభాస్కర్, వెూకా శంకర్, కొల్లాటి సాంబమూర్తిరాజు, కోలా కనకరాజు, తిరుమని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# నల్ల బంగారం నిక్షేపాలపై దృష్టి పెట్టిన అధికారులు

- చాట్రాయి మండలం సోమవరం గ్రామంలో బొగ్గు నిక్షేపాలు
- వెలికి తీసేందుకు అధికారుల ప్రయత్నాలు
- వేలం ప్రకటనకు సన్నాహాలు



ప్రభాతవార్త చాట్రాయి: ఏలూరు జిల్లా చాట్రాయి మండలం సోమవరం గ్రామంలో బొగ్గు నిక్షేపాలు 15 ఏళ్ల క్రితమే వెలుగు చూసినప్పటికీ అధికారుల అలసత్వం కారణంగా పనులు నిలిచిపోయాయి. మూడేళ్ల క్రితం వేలం ప్రకటన కూడా చేశారని ప్రచారం జరిగిన క్రియ మాత్రం జరగలేదు. మండలంలోని సోమవరం గ్రామంలో బొగ్గు నిక్షేపాలు ఉన్నట్లు గతంలో పసిగట్టిన అధికారులు పరిశీలన చేయటంతో పాటు డ్రిల్లింగ్ కూడా వేసి బొగ్గును బయటకు తీశారు. కానీ నాటినుండి నేటి వరకు దీనిపై అధికారులు దృష్టి పెట్టకపోవడంతోఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందాన ఉంది. ప్రస్తుతం కూటమి అధికారంలోకి రావడంతో బొగ్గునిక్షేపాలపై దృష్టి సాధించినట్లు తెలుస్తోంది.కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రిగా తెలంగాణకు చెందిన జి.కిషన్ రెడ్డి బాధ్యతలతో చేపట్టడంతో బొగ్గు నిల్వల అంశం తెరపైకి వచ్చింది. అయితే గతంలోనే పూర్తిస్థాయిలో సర్వే జరగడంతో వేలం వేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నట్టు తెలుస్తోంది. మండలంలోని సోమవరం గ్రామం తో పాటు చింతలపూడి, లింగపాలెం,ముసునూరు, తడికలపూడి, జంగారెడ్డిగూడెం మండలంలోని కొన్ని గ్రామాలలో బొగ్గునిక్షేపాలు ఉన్నట్లు అప్పట్లోనే జియోజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరిశీలన చేసింది. గత వారం రోజుల నుండి బొగ్గునిక్షేపాలపై అధికారులు హడావుడి చేస్తున్నడంతో ఈ ప్రాంత ప్రజలలో ఆనందం వ్యక్తం అవుతోంది. తెలంగాణ ప్రాంతంలో మినహా ఆంధ్ర ప్రాంతంలో ఇప్పటివరకు బొగ్గు నిక్షేపాలు లేకపోవడంతో ఆదాయం లేకుండా పోయింది. బొగ్గు నిక్షేపాలు వెలికి తీస్తే వెనుకబడిన ఆంధ్ర రాష్ట్రం తో పాటు వెనుకబడిన చాట్రాయి మండలం కూడా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు నిరుద్యోగ యువత కూడా ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని తెలుస్తోంది.అయితే సోమవరం గ్రామంలో ఎక్కువగా అటవీ ప్రాంతంలోనే బొగ్గు నిల్వలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పట్టా భూముల్లో కూడా బొగ్గు ఉన్నట్లు తెలిస్తే నష్టపరిహారం ఏ రకంగా ఇస్తారని విషయంపై గ్రామంలో రైతులు చర్చించుకుంటున్నారు. బొగ్గు నిక్షేపాలు బయటపడి పనులు మొదలు పెడితే చాట్రాయి మండలం కూడా పారిశ్రామిక మండలం గా మారే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా వెనుకబడిన చాట్రాయి మండలానికి బొగ్గునిక్షేపాలు వెలికితీస్తే మంచి రోజులు వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



## నేడే జిల్లాకు కొత్త కలెక్టర్...



కలెక్టరేట్ ఏలూరు ప్రభాతవార్త : ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జిల్లా కలెక్టర్ గా నియమితులైన కె. వెట్రిసెల్వి బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. మొదట ప్రకాశం జిల్లాలో శిక్షణా కలెక్టర్ గా పనిచేశారు. 2016 నుంచి ఏడాదిన్నరపాటు మదనపల్లి సబ్ కలెక్టర్ గా పనిచేస్తునే కుప్పం నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిణిగా అధనపు బాధ్యతలు నిర్వహించారు. నెల్లూరు జాయింట్ కలెక్టర్ గాను, సమగ్ర శిక్షా ఎస్ పిడిగా పనిచేశారు. 2024 ఫిబ్రవరి నుంచి స్త్రీ శిశు సంక్షేమ శాఖలో డైరెక్టర్ గా ఉన్నారు. తాజా బదిలీల్లో ఏలూరు జిల్లా కలెక్టర్ గా నియమితులయ్యారు. కలెక్టర్ వెట్రిసెల్వి బుధవారం ఉదయం జిల్లాకు చేరుకుంటారు. కలెక్టరేట్ లో ఉదయం9.30 గంటలకు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించనున్నారు. దేశంలోని అతిపెద్ద రెవిన్యూ డివిజన్ గా గుర్తింపు పొందిన మదనపల్లి సబ్ కలెక్టర్ గా తనదైన శైలిలో రాణించారు. చిన్నవయస్సులోనే 2014లో ఐఎస్ లో 143 వ ర్యాంకును సాధించిన వెట్రిసెల్వి కుప్పం స్పెషల్ ఆఫీసర్ గా ప్రతిభ చూపారు. నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గా పదోన్నతి పొందారు. భూ సమస్యలన్నింటిని పరిష్కరించి తనదైన శైలి చూపించారు.


## ఫిట్స్ తో విద్యార్థిని మృతి



పోడూరు, జూన్-25, ప్రభాతవార్త: పోడూరు కల్నల్ డీఎస్ రాజు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఫిట్స్ తో బాధపడుతూ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగుచూసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.జనర్ధన్ రాజు విద్యార్థిని బంధువులు తెలిపిన కథనం ప్రకారం స్థానిక పాఠశాలలో తొమ్మిదోతరగతి చదువుతున్న చెల్లబోయిన అనుషాగోపికా నందిని (14) యాధావిధిగా సోమవారం పాఠశాలకు వచ్చింది. మధ్యాహ్న భోజన విరామంలో భోజనం చేసి మూడో గంట మ్రోగడంతో తరగతి గదికి వెళ్తుండా ఫిట్స్ రావడంతో నందిని అపస్మారక స్థితిలోకి చేరుకుంది. తోటి విద్యార్థినులు విషయం ఉపాధ్యాయులకు తెలియజేయడంతో ఆఫీసు గదిలో సపర్యలు చేస్తూ విద్యార్థిని తాతయ్యకు కండిబోయిన భాస్కరరావుకు సమాచారమిచ్చారు. తాతయ్య సహాయంతో ఆటోలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక వైద్యం అందించి మెరుగైన వైద్యం నిమిత్తం పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి 108 వాహనంలో తరలించగా, వైద్యులు పరిక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. శ్రీనివాసరావు, లక్ష్మిలకు ఇద్దరు కుమార్తెలు పెద్ద కుమార్తె కుసుమ పావని తనూజ ఇంటర్ మొదటి సంవత్సరం, రెండవ కుమార్తె నందిని. మూడేళ్ల కిత్రం తండ్రి శ్రీనివాసరావు కొవిడ్ తో మృతి చెందారు. భర్త మరణంతో లక్ష్మి మెట్టినిల్లు వేడంగి నుంచి పుట్టినిల్లు పోడూరు పిల్లలతో వచ్చింది. జీవనోపాధి నిమిత్తం పిల్లల్ని తల్లిదండ్రులకు అప్పగించి గల్ఫ్ వెళ్లింది. చలాకీగా ఉండే నందిని కళ్ల ముందే మృతి చెందడం బాధాకరమని,.. మంచి భవిష్యత్తు ఉన్న నందిని ఇకలేదన్న విషయంతో గ్రామం లో పాఠశాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మంత్రి అచ్చెం నాయుడుని కలిసిన బలే యేసు రాజు

కైకలూరు జూన్ 25 (ప్రభాతవార్త) ఇటీవల జరిగిన ఎన్నికల్లో అఖండ మెజార్టీ సాధించి మంత్రివర్గంలో స్థానం పొందిన రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి కింజరపు అచ్చెం నాయుడుని మంగళవారం విజయవాడలోని ఆయన కార్యాలయం నందు ఆ పార్టీ రాష్ట్ర వడ్డీ సాధికారిక కన్వీనర్ బలే యేసు రాజు మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు వేసి దుశ్యాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెం నాయుడు మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తానని,ఎప్పుడు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఆక్వా రంగానికి చిహ్నమైన చేప బొమ్మను మంత్రికి బహుమతిగా అందజేశారు.యేసు వెంట మండవల్లి జడ్పిటిసి ముంగర విజయనిర్మల మల్లికార్జున్ రావు, పెంచికలమర్రు మాజీ సర్పంచ్ జయ మంగళ సుబ్బరాజు, ముంగర ఏడుకొండలు, ఘంటసాల విష్ణు, గాంధీ, వంశి, కొండలు వున్నారు.



## ప్రజాస్వామ్య చరిత్రలో ఎమర్జెన్సీ ఓ చీకటి అధ్యాయం

### - బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి చౌదరి

**ప్రభాతవార్త - ఏలూరు సిటీ :** దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ అమలు చేసిన ఎమర్జెన్సీ ప్రజాస్వామ్య చరిత్రలో ఓ చీకటి అధ్యాయమని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. ఏలూరు సత్రంపాడులోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో మంగళవారం ఎమర్జెన్సీ వ్యతిరేక దినోత్సవ కార్యక్రమం బీజేపీ జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ కిషోర్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గారపాటి చౌదరి మాట్లాడుతూ ఎమర్జెన్సీ వల్ల దేశంలో జరిగిన దుష్పరిణామాలను వివరించారు. ముఖ్య వక్త అర్జుల మురళీ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా నాడు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన ఏలూరుకు చెందిన ముద్దాని దుర్గారావును గారపాటి చౌదరి ఘనంగా సన్మానించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ





సభ్యుడు కే.కృష్ణప్రసాద్, ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, ఉండవల్లి వెంకటరావు, ఎన్.దానభాస్కర్, గాది రాంబాబు, గుమ్మడి చైతన్య, వి.విష్ణు, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాలలతో భిక్షాటన నేరం

### - అలాంటి వారిని గుర్తిస్తే సమాచారం ఇవ్వండి. - డా. సి హెచ్ సూర్య చక్ర వేణి

ఏలూరు సిటీ.... ప్రభాతవార్త :ఏలూరు జిల్లా లో స్థానిక ఆర్ఆర్ పేట, పత్తేబాద్ నందు నెలల వయస్సు కలిగిన బాలునితో భిక్షాటన చేస్తున్న తల్లిని చైల్డ్ హెల్ప్ లైన్-1098 సిబ్బంది ద్వారా గుర్తించి డిసిపియూ కార్యాలయానికి తీసుకుని వచ్చి కౌన్సెల్లింగ్ మంగళవారం నిర్వహించడం జరిగింది.. వీరు పెదవేగి మండలం సూర్యపేట గ్రామానికి చెందిన వారని, భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తునారు అని, ఇది వారి కుల వృత్తిగా భావిస్తున్నారు. ఇది చట్ట వ్యతిరేకమైన పని అని ఇలాగే కొనసాగితే చట్టపరంగా చర్యలు చేపతామని,అలాగే ఎవరైనా చిన్నారులతో భిక్షాటన చేయిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎక్కడైనా బాలలు భిక్షాటన చేస్తే వారికి నగదు బదులు, వారికి కావల్సిన ఆహారం, వస్తువులు లేదా వసతి కల్పించడానికి ప్రయత్నించాలని, భిక్షాటన లేని జిల్లాగా తీర్చిదిడటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి ల, పిల్లలందరూ బడిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇకనుండి ఎవరైనా రోడ్ల మీదకు అడుక్కోవటానికి వస్తే కేసులు బుక్ చేసి ఎఫ్ ఐ ఆర్ చేయించి రిమాండుకు పంపిస్తామని హెచ్చరించడమైనది.



## రాష్ట్రంలో గణనీయంగా విద్యాభివృద్ధి

### -ఎమ్మెల్యే రోషన్‌కుమాం



**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యాభివృద్ధి గణనీయంగా ఉంటుందని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు, రామచంద్రపురంలోని ఎంపీపీ పాఠశాలల్లో మంగళవారం ఎమ్మెల్యే రోషన్‌కుమార్ విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు ఉత్తమ విద్యార్థులుగా పేరు తెచ్చుకోవాలన్నారు. హైస్కూలులో జరిగిన కార్యక్రమానికి హెడ్ మిస్ట్రెస్ లోవ కుమారి, బాలిక హైస్కూలు హెచ్‌ఎం గ్లోరీ ప్రశాంతి, రామచంద్రపురంలో హెచ్‌ఎం వజన అధ్యక్షతన సభలుజరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ప్రసంగించారు. బాలికల హైస్కూలులో జరిగిన సభలో టీడీపీ నాయకులు పరిమి సత్తిపండు, పెనుమర్తి రామ్‌కుమార్, సాయిల సత్యనారాయణ తదితరులు ప్రసంగించారు. రామచంద్రపురంలో జరిగిన సమావేశంలో టీడీపీ నాయకులు బొబ్బర రాజ్‌పాల్‌కుమార్, పరిమి సత్తిపండు, కొండ్రెడ్డి కిషోర్ తదితరులు ప్రసంగించారు. ఎంఈవోలు బి.రాముడు, రాములు, ఎంపీడీవో కేవీ.ప్రసాద్, తహసీల్దార్ స్లీవ జోజి, పలువురు టీడీపీ నాయకులు, కౌన్సిలర్లు రమాదేవి, తెలగారపు జ్యోతి, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## విదేశీ విద్య పేరు పునరుద్ధరణ పై హర్షం

### రాష్ట్ర దళిత నేత తెన్నేటి సురేష్ మాదిగ



ప్రభాతవార్త నరసాపురం :ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే సీఎం నారా చంద్రబాబు నాయుడు యధావిధిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్యగా పేరు పునరుద్ధరించడం సంతోషించదగ్గ విషయమని హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జనసేన నాయకులు తెన్నేటి సురేష్ మాదిగ మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరులకు తెలిపారు. దళిత బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు పెద్ద చదువులు చదవాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పథకం పెట్టి కోట్ల రూపాయలు వెచ్చించి పథకం ద్వారా లబ్ది చేకూర్చుతూ ఎంతో కాలంగా కొనసాగుతున్న పేరును మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జగనన్న విదేశీ విద్యగా పేరు మార్చి, నిధులు దారి మళ్లించి యావత్తు దళిత జాతి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీశారని ధ్వజమెత్తారు. పేరు మార్పు తగదని మా గొంతు వినిపించినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జగనన్న విదేశీ విద్యగా పేరు మార్చుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గౌరవానికి భంగం కలిగించిన జగన్మోహన్ రెడ్డి చరిత్ర హీనుడిగా నిలిచారని విమర్శించారు. విదేశీ విద్యపేరు పునరుద్ధరించడంతో రాష్ట్ర వ్యాప్తంగా దళితులంత సంతోషం వ్యక్తం చేస్తున్నారని మా ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన సీఎం చంద్రబాబుకు రాష్ట్ర దళిత ప్రజానీకం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ఎస్ నాయకులు తెన్నేటి ఏసుబాబు మాదిగ, మెట్టపల్లి సుందర్ సింగ్ మాదిగ, మెరిపే మోజెష్ మాదిగ, లక్కవరపు బుజ్జి బాబు మాదిగ, తెన్నేటి శేఖర్ బాబు మాదిగ, మూటూరి లావణ్య కుమార్ మాదిగ తదితరులు ఉన్నారు

## బాధితులకు ఉచితంగా నిత్యావసర సరుకులు అందించిన కొవ్వలి ఫౌండేషన్

నరసాపురం, ప్రభాతవార్త : వివిధ అనారోగ్యాలతో బాధపడుతున్న వ్యక్తులకు కొవ్వలి ఫౌండేషన్ ద్వారా ప్రతినెల ఉచితంగా నెలకు సరిపడా నిత్యవసర సరుకులను అందిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు గారి ఆదేశాల మేరకు ఆయన నివాసంలో నిత్యావసర సరుకులను సంకు భాస్కర్ నాయుడు గారు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు రెండేళ్ల క్రితం కొవ్వలి ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. విద్య వైద్యానికి ఆర్థిక ఇబ్బందులు వల్ల బాధపడుతున్న వారిని గుర్తించి ప్రతి నెల వ్యాధుల బారి నుండి కోలు కునేందుకు మందులు అందిస్తున్నామన్నారు. పేదరికం వల్ల చదువులు ఆగిపోకూడదనే ఉద్దేశంతో అందరూ చదువుకుంటేనే దేశం అభివృద్ధి అవుతుందనే నమ్మకంతో అనేకమంది విద్యార్థులకు సహకారం అందిస్తున్నామన్నారు. పెన్షన్ కూడా రాకుండా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న వారికి ప్రతి నెల అవసరమైన నిత్యవసర సరుకులు ఇస్తున్నామన్నారు.





నియోజకవర్గంలో కనీస అవసరాలకు కూడా ఇబ్బందులు పడే ఎంతో మందిని కొవ్వలి ఫౌండేషన్ ద్వారా తన చిన్ననాటి స్నేహితుడు కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కొవ్వలి యతిరాజ రావెూ్మహన్ నాయుడు రాజకీయాలకతీతంగా, కులమతాలకు అతీతంగా చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఆయన నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని భాస్కర్ నాయుడు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలోపలువురు ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : తొలిసారిగా శాసనసభ్యునిగా ఎన్నికైన మద్దిపాటి వెంకటరాజు అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొని ముగిసిన అనంతరం ద్వారకా తిరుమల వెంకటేశ్వర స్వామి వారి దర్శనార్థం మంగళవారం ఉదయం ఆలయానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలుకుగా ప్రదక్షిణలు అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖమండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి స్వామివారి శేష వస్త్రాన్ని ప్రసాదాలను సమర్పించారు. దేవాలయ ఈవో వేంద్ర త్రినాధరావు శ్రీవారి జ్ఞాపికను అందించారు. అనంతరం మండల ప్రజాపరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొని మండల అన్ని విభాగాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆశా వర్కర్లు వారి సమస్యలపై వినతిపత్రాన్ని అందించారు. ఈ క్రమంలో ప్రజాప్రతినిధులు, మండల అధికారులు తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం

ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ఐదు హామీలపై క్యాబినెట్లో సంతకం చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి ద్వారకాతిరుమల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో పాలాభిషేకాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ మెగా డీఎస్సీ ద్వారా 16347 పోస్టులు భర్తీ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, పింఛను 3వేల నుంచి 4వేలు పెంపు, అన్నా క్యాంటీన్ పునర్ధారణ అంశాలపై క్యాబినెట్లో ఆమోదం తెలపడంపై వారు అర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కూరాకుల బుజ్జి, వాణిజ్య సెల్ విభాగ అధ్యక్షులు ఇమ్మటి రత్నాజీ, టిడిపి నాయకులు గువ్వల మావుళ్ళ రావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు రేవూరి వెంకటేశ్వరరావు,రామారావు, తదితరులు పాల్గొన్నారు.

## సంకటహర చతుర్దశి సందర్భంగా అభిషేకం



పెనుమంట్ర, జూన్–25, ప్రభాతవార్త: మండలంలో మార్టేరు పాలకొల్లు రోడ్ లో జెడ్ వంతెన దగ్గర వే చేసి ఉన్న శ్రీ వర సిద్ధి వినాయక, అభయ ఆంజనేయ స్వామి కు సంకటహర చతుర్దశి సందర్భంగా మంగళవారం అభిషేకం ఘనంగా జరిగింది. ఈ అభిషేకంలో దాత వెలగల నారాయణ రెడ్డి ఫణి కుమారి దంపతులు పాల్గొన్నారు.

## విగ్రహం ధ్వంసం కేసులో మతాలకు, పార్టీలకు సంబంధం లేదు.
### కొవ్వూరు ఇన్చార్జ్ డిఎస్పీ కే శ్రీనివాస్ మూర్తి



ప్రభాత వార్త పెరవలి : పెరవలి మండలం పెరవలి పోలీస్ లో స్టేషన్ మంగళవారం ఉదయం విలేకర్ల సమావేశంలో కొవ్వూరు ఇన్చార్జ్ డీఎస్పీ కే శ్రీనివాస్ మూర్తి మాట్లాడుతూ ఖండవల్లి గ్రామంలో వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం కావాలని ఎవరు ధ్వంసం చేయలేదని, మార్కెట్ కమిటీ వారు స్వంతంగా విగ్రహం తరలించడం నేరం కావున కేసు కట్టామని, ఈ విగ్రహం కేసులో కులాలకు మతాలకు పార్టీలకు ఎటువంటి సంబంధం లేదని, విగ్రహం పెట్టిన వాళ్ళు తీసేసిన వాళ్ళు హిందువులే అని అన్నారు. మే 10వ తేదీ తెల్లవారుజామున సమయంలో ఖండవల్లి జాతీయ రహదారి ప్రక్కన ఉన్న కనకదుర్గమ్మ గుడి ప్రక్కన గుడికి సంబంధించిన మార్కెట్ యార్డ్ స్థలం నందు ఎటువంటి గుడి కమిటీ వారి అంగీకారం కానీ లేదా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎటువంటి ప్రభుత్వ అనుమతి కానీ లేకుండా ఖండవల్లి గ్రామానికి చెందిన ఆనందం వీర గణపతి కూనపురెడ్డి పెద్దకాపు కౌలూరి ఉ మామహేశ్వరరావు మరియు మరి కొంతమంది కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం ఏర్పాటు చేసి ఉన్నారు అన్నారు. దీనిపై ఖండవల్లి విఆర్వో ,పంచాయతీ కార్యదర్శుల ఫిర్యాదు మేరకు మే 10వ తేదీ న పై ముగ్గురు మీద మరియు మరి కొంతమంది మీద పెరవలి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు. తర్వాత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహం పెట్టిన విషయంపై కనకదుర్గమ్మ గుడి కమిటీ సభ్యులు కొందరు విగ్రహ ప్రతిష్టాపన పై అభ్యంతరం వ్యక్తం చేసి మార్కెట్ యార్డు వద్ద రైతులకు వ్యాపారం చేసుకోవడానికి ఇబ్బందిగా ఉంటుందని సదరు విగ్రహానికి వేరే చోట స్థలం కొని అక్కడ గుడి కట్టించి విగ్రహం అక్కడ పెడదామని గుడి కమిటీ సభ్యులు మరియు విగ్రహం పెట్టినవారు కలిసి రెండుసార్లు సమావేశం నిర్వహించగా సదరు విషయం పరిష్కారం అవ్వలేదు అన్నారు. దీనితో మరోసారి సమావేశం నిర్వహించి ఈ సమస్య పరిష్కరించుకుందామని ఇరు వర్గాల వారు నిర్ణయించుకోవడం జరిగింది అన్నారు. ఇది ఇలా ఉండగా జూన్ 23వ తేదీ రాత్రి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు సదరు స్థలంలోకి ప్రవేశించి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహాన్ని తీసి ఖండవల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్దకు తెచ్చి పెట్టినట్టు సదరు విగ్రహం తరలించి క్రమంలో విగ్రహం కొంత భాగం అయినట్లుగా ఆ విగ్రహం పెట్టిన ఆనందం వీర గణపతి వగైరాలు పెరవల్ పోలీస్ స్టేషన్ నందు రిపోర్ట్ ఇవ్వగా కేసు నమోదు చేయడం జరిగింది. రెండు కేసులను కూలంకషంగా దర్యాప్తు చేసి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీకే శ్రీనివాస్ మూర్తి తెలియజేశారు. అదేవిధంగా గ్రామంలో ఎవరైతే శాంతిభద్రతలకు విగాథం కలిగించే విధంగా దుష్ప్రచారం చేస్తున్నారో వారిపై కూడా క్రిమినల్ చర్యలు తీసుకోబడతాయి అన్నారు త్వరలోనే గ్రామంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించి గ్రామాన్ని పరిరక్షించడం జరుగుతుంది అన్నారు అప్పటివరకు అక్కడ పోలీస్ పికెట్టు ఏర్పాటు చేస్తాము . ఈ కార్యక్రమంలో నిడదవోలు సర్కిల్ ఇన్స్పెక్టర్ వి జానకిరామయ్య పెరవలి ఎస్సై ఏజిఎస్ మూర్తి ఉండ్రాజవరం ఎస్సై వి అప్పలరాజు లు పాల్గొన్నారు

## జగన్ పరిపాలన లో తీవ్ర ఇబ్బందులు పడిన రైతులు :
### శాసనసభ్యులు ఆరిమిల్లి.



అత్తిలి– జూన్ 25 ( ప్రభాత వార్త) : :గత జగన్ ఐదేళ్ల పరిపాలనలో ఆకుమడి దగ్గరనుండి కోతలు వరకు రైతుల బాధలు వర్ణనాతీతం గా ఉండేవని తణుకు శాసన సభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. తణుకు ఉమ్మడి పార్టి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు ధాన్యం ఎక్కడ అమ్ముకోవాలో కూడా తెలియని పరిస్థితి ఉండేదని అన్నారు. ఎరువులకు సంబంధించి సరైన పంపిణి వ్యవస్థ వుండేది కాదని అన్నారు. సోసైటిలను నిర్వీర్యం చేసారని , కాలువలు నిర్వహణ లేక సరైన సమయంలో నీరు అందక ఐదేళ్ళలో రైతు లు పూర్తిగా నష్ట పోయారని అన్నారు. స్థానిక మంత్రి గా చేసిన కారుమూరి కనీసం ధాన్యం సేకరణ కూడా చేయించలేని పరిస్థితి ఉండేదని తెలిపారు. గోను సంచులలో పెద్ద ఎత్తున దోపిడీ కి తెరలేపారని ధాన్యాన్ని , బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు పంపిణి చేసి అనేక స్కాం లు చేసారని అన్నారు. సివిల్ సప్లయిస్ మంత్రిగా ఉన్న వారు కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. 2014 నుండి 2019 వరకు సరైన సమయంలో నీరు అందించి రైతుకు నష్టం లేకుండా చూసుకున్న పరిస్థితి ఉండేదని అన్నారు. అలాంటి పరిస్థితి తీసుకొచ్చి రైతులను పూర్తిగా ఆదుకుంటాం అని తెలిపారు. ధాన్యం సేకరణకు సంబంధించిణ బిల్లులు ఇంకా అందలేదని రాబోవు రెండు వారాల్లో వాటికీ పరిష్కారం చూపే విధంగా త్వరలోనే ధాన్యం డబ్బును చెల్లించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. తణుకు నియోజకవర్గంలో దాళ్వా పంటకు సంబంధించి మొత్తంగా 14912 మంది రైతులకు 1,23,899 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని అన్నారు. 270 కోట్లు ధాన్యం బిల్లులు రావాల్సి ఉండగా ఇప్పటికి 85 కోట్లు రావడం జరిగిందని తెలిపారు. మిగిలిన 184 కోట్లు బిల్లులు త్వరలోనే రైతులకు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పశ్చిమగోదావరి జిల్లా ఉ పాధ్యక్షులు బసవ రామకృష్ణ బీజేపీ నాయకులు అయినంపూడి శ్రీదేవి తెలుగుదేశం పార్టీ టౌన్ అధ్యక్షులు కలగర వెంకటకృష్ణ,జనసేన పార్టీ టౌన్ అధ్యక్షులు కొమ్మిరెడ్డి శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ తణుకు మండల అధ్యక్షులు పితాని మోహన్, తెలుగుదేశం పార్టీ టౌన్ ప్రధాన కార్యదర్శి ఉమ్మి రాంబాబు, తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మంచిలి లో ఉచిత గుండె పరీక్షల శిబిరం.



అత్తిలి – జూన్ 25( ప్రభాత వార్త ): పేదల ఆరోగ్య సంరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని అత్తిలి మండల తెదేపా అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు అన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ఆధ్వర్యంలో మంచిలి లో ఆధ్వర్యంలో మంచిలి లో విజయవాడ ఉష కార్డియాక్ సెంటర్ వారిచే గ్రామ సచివాలయంలో ఏర్పాటుచేసిన ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఆదినారాయణరావు ప్రారంభించారు. తణుకు శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ సమస్యలపై అవగాహన కలిగిన వ్యక్తిగా కూటమి ప్రభుత్వం నుండి నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తారని అన్నారు. డాక్టర్ బలుమూరి వెంగళరావు బృందం శిబిరంలో అధిక సంఖ్యలో పాల్గొన్న రోగులను పరీక్షించి ,వైద్య సలహాలు , ఉచితంగా మందులు పంపిణి చేశారు. వైద్యశిబిరంలో సేవలందించిన గ్రామపంచాయతీ, సచివాలయ సిబ్బందికి,జనసైనికులకు సీతాల శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ,గ్రామ సర్పంచ్ చింతా రామారావు,ఉప సర్పంచ్ ఏరుబండి అయ్యప్ప,భగవాన్,కనకం, విష్ణు,దయానందమూర్తి,జనసైనికులు,మండల టిడిపి నాయకులు ఆల్తి సత్యనారాయణ, పుతినిడి శ్రీనివాసు,కొరిపల్లి హరి,బలుసు వెంకటేశ్వరరావు,సత్తిబోస్, కొత్తపల్లి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.


## రెండు పాఠశాలలో జంతువుల పరిరక్షణపై పోటీలు



భీమవరం జూన్ 25 ప్రభాతవార్త :జంతువుల సంరక్షణ పరిరక్షణ మానవత్వంతో కూడిన సామాజిక బాధ్యత అని జిల్లా పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ జాఫర్ హుస్సేన్, ఎడి సత్యనారాయణ అన్నారు. జిల్లా జంతు సంక్షేమం, జిల్లా పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జంతు సంరక్షణ పరిరక్షణ పక్షోత్సవాల్లో భాగంగా భీమవరం సీవి రామన్ స్కూల్, పి ఎస్ ఎం హైస్కూల్లో విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ పోటీలను నిర్వహించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ రెండు పాఠశాలలో 52 మంది విద్యార్థులకు పోటీలను నిర్వహించామని, గెలుపొందిన వారికి జూలై 6న జరిగే ముగింపు రోజున బహుమతులు ప్రశంసా పత్రాలను అందజేస్తామని తెలిపారు.

## మార్కెట్ యార్డు ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే
## ఆదాయం పెంపుకు చర్యలు చేపట్టాలి





నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మంగళవారం తనిఖీ చేశారు. ఏఎంసి ఆదాయం ఖర్చులు వగైరాలను ఆరా తీశారు. మార్కెట్ యార్డుకు రైతులు నేరుగా పంటను తీసుకొచ్చి అమ్ముకునేలా ఉండాలని సూచించారు. యార్డు ఆదాయాన్ని పెంచుకునేలా ప్రణాళిక రూపొందించమన్నారు. విశాలమైన భూమి ఉండి కూడా సరైన ఆదాయం రావడంలేదని ఆయన అన్నారు. సిబ్బంది ఆదాయం పరిశీలించారు. ఏఎంసీ కార్యదర్శి ఉద్యోగులు మాజీ అధ్యక్షుడు దొండపాటి స్వాములు జనసేన కౌన్సిలర్లు టిడిపి జనసేన నాయకులు పాల్గొన్నారు.

## హమ్మయ్య ఎట్టకేలకు రోడ్ వేశారని అనుకునే లోపే
### పట్టుమని పది రోజులకే గుంతలు పడుతున్న వేలేరుపాడు రోడ్డు.
#### - ఇది అధికారుల నిర్లక్ష్యమా లేక కాంట్రాక్టర్ చేతివాటమ అని కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



వేలేరుపాడు :జూన్ 25:ప్రభాత వార్త : మండల కేంద్రంలో ఆర్ అండ్ బి ప్రధాన రహదారి ఈ నెల పదవ తేదీన 300 మీటర్లు కొత్త రహదారిని నిర్మించారు. కానీ ఈ రహదారిపై వేసిన తారు పది రోజుల్లోనే ఎక్కడ అక్కడ గోతులు మయం కావడంతో ఇలా కూడా రోడ్లు వేస్తారా అని ప్రజలు ఆశ్చర్యాన్ని గురి అయ్యారు. అయితే గత ప్రభుత్వంలో ఈ రహదారి మంజూరు అయింది ఈ రహదారిని నిర్మించాలా వద్ద అంటూ ఎన్నికల కోడ్ అమలుకి ముందు వచ్చి జెసిబి తో పని మొదలు పెట్టినట్టుగా ఫొటోస్ తీసుకుని వెళ్లారు. ఇంతలోనే ప్రభుత్వం మారడంతో హుటాహుటిన వచ్చి రోడ్ వేశారు కానీ ఇంత నాసిరకంగా రహదారి వేయడం ఇప్పుడే చూస్తున్నామని,గత ఐదు సంవత్సరాలుగా మండల కేంద్రంలో ప్రధాన రహదారి కావడంతో,వ్యాపారస్తులు ఈ రోడ్డుపై తిరిగే ప్రజలు గోతులు దుమ్ముదులితో ఉక్కిరిబిక్కిరి అయ్యేవారు. ఈ రోడ్డు వేయడంతో అమ్మయ్య అనుకునే లోపే రోడ్డుకి ఈ దుస్థితి రావడంతో ప్రజలు అధికారులపై మరియు రహదారి నిర్మించిన కాంట్రాక్టర్ పై మండిపడుతున్నారు. ఇలాంటి వారికి బిల్లులు చెల్లించవద్దని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

## నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : చింతలపూడి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, నియోజకవర్గ పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు జంగారెడ్డిగూడెం బాలికల హైస్కూలులో ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చింతలపూడి ఎత్తిపోతల పథఖం పూర్తి చేసి, రైతులకు మార్కెట్ ధరలకనుగుణంగా పరిహారం ఇవ్వాలని, చింతలపూడిలో బస్ డిపో ఏర్పాటు చేయాలని, జంగారెడ్డిగూడెం రోడ్డులో డ్రెయిన్లు వంటి సమస్యలను విన్నవించారు. సీపీఎం పట్టణ కన్వీనర్ పి.సూర్యారావు, చింతలపూడి మండల కన్వీనర్ నారాయణ, మండల కమిటి సభ్యులు జి.సూరిచంద్రం, జి.సూర్యకిరణ్, అందుగుల ప్రభాకరరావు, వై.సీత, వి.గోపీ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 25నిరంకుశ దినోత్సవం



భీమవరం జూన్ 25 ప్రభాతవార్త :నాటి ప్రధాని ఇందిరా గాంధీ 1975 సంవత్సరం జూన్25 ఎమర్జెన్సీలో కాంగ్రెస్ పార్టీ చేసిన నిరంకుశత్వ పాలన, ప్రజాస్వామ్యాన్ని కూని చేసి నేటి కాంగ్రెసు కుట్రపూరిత రాజకీయాల గూర్చి ముఖ్య వక్త గా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ పాక సత్యనారాయణ వివరించారు. ఈ జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో, నార్ని తాతాజీ, ఉద్దరాజు వేణుగోపాల్ రాజు ,మాట్లాడారు కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ పేరిచర్ల సుభాష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు ఉన్నముట్ల కబర్థి, జిల్లా ప్రధాన కార్యదర్శులు కోమటి రవికుమార్, అల్లూరి సాయి దుర్గరాజు, కొవ్వూరి వెంకట రెడ్డి, భీమవరం అసెంబ్లీ కన్వీనర్ కాగిత సురేంద్ర, కోరా రామ్మూర్తి, అరసవల్లి సుబ్రహ్మణ్యం ఆకులు లీలా కృష్ణ, కూరెళ్ల నరసరావు రత్నాల సత్యనారాయణ కోడి నరసింహ, అడబాల శివ,పితాని వేంకటేశ్వర రావు, షేక్ మొహిద్దీన్, వేలూరి వెంకట రామయ్య శర్మ,గోవర్ధన్ జిల్లా బీజేపీ నాయకులు కార్యకర్తలు , ఐటిఐ కాలేజీ విద్యార్థులు పాల్గున్నారు.

## ఆర్టీసీ బస్సులో వృద్ధుడు మృతి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం ఆర్టీసీ డిపోనకుచెందిన బస్సులో మంగళవారం అప్పారావు (55) అనే కార్మికుడు మృతి చెందాడు. కామవరపుకోటలో అప్పారావు బస్సు ఎక్కినట్లు తెలుస్తోంది. మృతుని స్వగ్రామం కోరుకొండ కాగా, బత్తాకాయలకు బుట్టలు కట్టేందుకు కామవరపుకోట వచ్చినట్లు సహచర కార్మికులు తెలిపారు. అప్పారావుకు ఆస్తమా ఉందన్నారు. అతని మృతదేహాన్ని 108 వాహనంలో స్వగ్రామం కోరుకొండకు తోటి కార్మికులు తరలించారు.

## పచ్చిరొట్ట ఎరువులపై అన్నదాత ఆసక్తి



చాట్రాయి, జూన్25, ప్రభాతవార్త : పచ్చిరొట్ట ఎరువులపై అన్నదాతలు ఆసక్తి చూపిస్తున్నారు. గతంలో వచ్చిన పచ్చిరొట్ట ఎరువులను వినియోగించాలని వ్యవసాయ అధికారులు గ్రామాలు చుట్టు తిరిగి రైతులకు చెప్పినప్పటికీ శ్రద్ధ చూపించేవారు కాదు. కానీ గత ఐదు సంవత్సరాల నుండి పచ్చిరొట్ట ఎరువులను రైతులువినియోగిస్తున్నారు. తొలకరి జల్లులు పడటంతోనే పచ్చిరొట్ట ఎరువులను ప్రభుత్వం సబ్సిడీపై విడుదల చేస్తుండటంతో రైతులు అత్యధికంగా కొనుగోలు చేస్తున్నారు. పచ్చిరొట్ట ఎరువుల వల్ల ఎంతో ఉపయోగం ఉందని వ్యవసాయ అధికారులు నిత్యం సూచించడంతో రైతులకు అవగాహన కలిగినట్టు తెలుస్తోంది. ప్రతి రైతు పచ్చిరొట్ట ఎరువులు అయిన జీలుగ, పిల్లి పెసర, జనుము విత్తనాలను 50 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అంద చేస్తుండడంతో రైతులు రైతు భరోసా కేంద్రం దగ్గర కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు పచ్చిరొట్ట ఎరువులను వినియోగిస్తున్నారు. దీనివల్ల భూమి సారవంతం అవుతుందని రసాయనికి ఎరువులు వాడకం తగ్గుతుందని రైతులు తెలియజేస్తున్నారు. దమ్ము చేసే ముందు పచ్చిరొట్ట ఎరువులను దమ్ములో కుల్ల పెట్టి రెండు రోజులు నానిన తర్వాత నాటు వేస్తే మంచి బలంగా ఉంటుందని రైతులు తెలియజేస్తున్నారు. భూమిలో సారవంతం పెరుగుతుందని దీనివల్ల దిగుబడి కూడా పెరుగుతుందని రైతులు తెలియజేస్తున్నారు. పచ్చి రొట్ట ఎరువుల వల్ల దిగుళ్లను కూడా నివారించవచ్చని రైతులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా ఈ ప్రాంతంలో వచ్చినట్టే ఎరువుల వినియోగం పెరిగింది అనటంలో ఎటువంటి సందేహం లేదు. అయితే ప్రభుత్వం ఈ ఏడాది రైతులకు సరిపడినంత జీలుగ, జనుము విత్తనాలు అందించలేదని పలువు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సబ్సిడీపై వస్తుందని ఆశపడితే బయట మార్కెట్లో కొనుక్కుని జిలుగ విత్తనాలు వేసుకున్నామని పలు రైతులు తెలియజేస్తున్నారు.

## వర్షాకాలం సీజన్‌లో ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు డయేరియా వంటివి వస్తాయని, అందువల్ల ముందు జాగ్రత్తగా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుని, ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో పరిచయ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఎంపీడీవో కేవీ.ప్రసాద్ స్వాగతం పలికారు. సమావేశానికి హాజరైన అధికారులు వారిని పరిచయం చేసుకున్నారు. ఎమ్మెల్యే రోషన్‌కుమార్ తన ప్రసంగంలో జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీలో కుక్కల బెడద తీవ్రంగా ఉండటంతో మూడు వేల మంది కుక్క కాట్లకు గురైనట్లు తెలిసిందన్నారు. కుక్కల బెడద నివారణకు తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆనంద్‌కుమార్‌కు సూచించారు. వచ్చేనెలలో జరగనున్న సమీక్షా సమావేశానికి అధికారులందరూ పూర్తి స్థాయిలో రావాలన్నారు. తాను మూడు టవర్స్ ప్రణాళికతో పరిపాలన, ప్రజాసంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారిస్తానని తెలిపారు. ఈ మూడు టవర్స్ ఏ విధంగా జరగనున్నాయో వివరించారు. సమావేశంలో ఆర్డీవో కే.అద్దయ్య, మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్, తహసీల్దార్ స్లీవ జోజి, ఎంపీడీవో కేవీ.ప్రసాద్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రోషన్‌కుమార్ పలు ఉద్యోగ సంఘాల వారు ఘనంగా సన్మానించారు. కొన్ని శాఖల అధికారులు పాల్గొనకపోవడం విశేషం. వారనికి ముందుగా సమావేశం గురించి సమాచారం అందనట్లుగా తెలిసింది. సమావేశంలో టీడీపీ నాయకులు రావూరి కృష్ణ, తూటికుంట రాము, పెనుమర్తి రామ్‌కుమార్, షేక్ ముస్తఫా, చెరుకూరి శ్రీధర్, కౌన్సిలర్లు కే.రమాదేవి, తాతాజీ, తెలగారపు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఉన్నత అధికారులకు సమస్యలపై వినతులు
### - రద్దయిన రైళ్ల స్థానంలో ప్రత్యామ్నాయ రైళ్ళను వేయాలి



భీమవరం జూన్ 25 ప్రభాతవార్త :భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీ డెవలప్ మెంట్ కమిటీ, సిపిఐ, సీపీఎం, లయన్స్ క్లబ్, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం జంక్షన్ రైల్వే స్టేషన్లో రద్దయిన రైళ్ల స్థానంలో ప్రత్యామ్నాయ రైళ్ళను వేయాలని కోరుతూ స్టేషన్ సుపరిండెంటెండ్ కు వినతిపత్రాన్ని అందించి రైల్వే డిఏంలకు ప్యాక్స్ ద్వారా వినతి పత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. హౌసింగ్ బోర్డు డెవలప్ మెంట్ కమిటీ అధ్యక్షులు సరిపిడకల రామారావు, కార్యదర్శి ముదునూరి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ రైల్వే పనులపై దృష్టి సారించి భారత రైల్వే శాఖ త్వరితగతిన నిర్మాణాలకు పని చేయడం శుభ పరిణామమని, ఈ నేపథ్యంలో రద్దైన రైళ్ల కారణంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, రైల్వే అధికారులుగా జిఏం, జిఆర్ఎం లతో పాటు ఉన్నత అధికారులు కూడా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని కోరారు. సిపిఐ, సీపీఎం నాయకులు ఏం సీతారాం ప్రసాద్, వైఖంతరావు, చెల్లబోయిన వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ అతి సామాన్య ప్రయాణికులకు ఈ ప్రత్యామ్నాయ మార్గాలతో ఎంతో ఉపయోగకరమని అన్నారు. దేవస్థాన మందిర అధ్యక్ష, కార్యదర్శులు కంతేటీ వెంకటరాజు, కుక్కల బాల, కడలి వెంకటేశ్వరరావు, జనపాటి మధు ఈ విషయంపై మాట్లాడారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ హైదరాబాద్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, విజయవాడ రీజనల్ మేనేజర్ నరేంద్ర ఆనంద రావు పాటిల్ కు ప్యాక్స్ ద్వారా వినతి పత్రాన్ని అందజేస్తున్నామని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించి తగు న్యాయం చేయలని కోరారు. కార్యక్రమంలో స్టేషన్ సుపరిండెంటెండ్ చక్రవర్తి, లయన్స్ క్లబ్ పట్టణ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, ఫణి తదితరులు పాల్గొన్నారు

## ఇష్టపడండి.. కష్టపడండి.. చదువు లో రాణించండి




ఉండి .జూన్25. ప్రభాత వార్త : మనం ఇష్టపడి, కష్టపడి చదివితే విద్యలో రాణించటం పెద్ద కష్టం కాదని పలువురు వక్తలు అన్నారు. ఉండి లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నాడుమండలంలోని,చిలుకూరు, మహాదేవపట్నం గ్రామాలలో గల పలు పాఠశాల విద్యార్థులకు కంచాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. దాత లయిన్ సాగిరాజు సాంబ శివ రాజు ఆర్థిక సహాకారంతో కంచాలు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలకు వేగేశ్న అనంత లక్ష్మి అధ్యక్షత వహించారు. ప్రతీ విద్యార్థి విద్యలో ఉన్నత శిఖరాలు చేరాలంటే చదువు పట్ల చక్కటి అభిరుచి ఉండాలని అనంత లక్ష్మి, కార్యదర్శి కన్నెగంటి రూత్ కళలు అన్నారు. క్లబ్ అడ్మిస్టేటర్ రుద్ర రాజు నరసరాజు,క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గాదిరాజు రంగరాజు లు మాట్లాడుతూ విద్యార్థులకు అనేక రూపాల్లో సేవ చేస్తున్నట్లు తెలియ జేశారు. చిలుకూరు స్పెషల్ , ఉప్పరగూడెం. ఉత్తర పాలెం, రామాచంద్రపురం ప్రాధమిక పాఠశాలల విద్యార్థులకు,సుమారు 100కంచాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో సత్తి బ్రహ్మ రెడ్డి, భూపతిరాజు హరనాధ రాజు, గాదిరాజు వెంకటేశ్వరరాజు, పాలతీర్థపు నరసింహ రావు, పెన్మెత్స రంగప్రసాద్ రాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. డేవిడ్ రాజు, కె. వామన మూర్తి, కె. రవికుమార్ వర్మ, కె. వి.మురళీ కృష్ణ, ఉపాధ్యాయులు సుమలత, రాజ్యలక్ష్మి యార్లబాబు దుర్గాప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు.

# 'విశ్వంభర' సెట్స్‌లో వివి వినాయక్


మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ మాగ్నమ్ ఓపస్ 'విశ్వంభర'. వశిష్ట దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మక చిత్రాన్ని నిర్మిస్తోంది. 'విశ్వంభర'తో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి విశ్వంభర టీమ్ అన్నీ క్రాఫ్ట్స్‌లో చాలా కేర్ తీసుకుంటుంది. ప్రస్తుతం అన్నపూర్ణ సెవెన్ ఎకర్స్‌లో వేసిన మ్యాసీవ్ సెట్‌లో షూట్ జరుగుతోంది. ఈ రోజు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ వివి వినాయక్ 'విశ్వంభర' సెట్స్‌లోకి వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో ఆయనకున్న ప్రత్యేక అనుబంధాన్ని పంచుకుంటూ కాసేపు మాట్లాడుకున్నారు. చిత్ర



యూనిట్‌కి, డైరెక్టర్ వశిష్టకి ఆల్‌ది బెస్ట్ చెప్పారు. మెగా స్టార్ చిరంజీవి, వశిష్ట వివి వినాయక్ కలిసివున్న ఫోటోని మేకర్స్ షేర్ చేశారు. విశ్వంభరలో త్రిష కృష్ణన్, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ ఈ ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్‌ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఆస్కార్ అవార్డు విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందించగా, ప్రముఖ డీవోపీ చోటా కె నాయుడు సినిమాటోగ్రాఫర్‌గా పని చేస్తున్నారు. విశ్వంభర 2025 సంక్రాంతి జనవరి 10న విడుదల కానుంది. తారాగణం: మెగాస్టార్ చిరంజీవి, త్రిషకృష్ణన్, ఆషికా రంగనాథ్, కునాల్ కపూర్. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: వశిష్ట, నిర్మాతలు: విక్రమ్, వంశీ, ప్రమోద్, బ్యానర్: యువి క్రియేషన్స్, సంగీతం: ఎంఎం కీరవాణి, డీవోపీ: చోటా కె నాయుడు, ప్రొడక్షన్ డిజైనర్ : ఏఎస్ ప్రకాష్, పీఆర్వో: వంశీ - శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో తదితరులు.

# 'వైజయంతి ఐపిఎస్' ఫస్ట్ గ్లింప్స్ విడుదల

తన కెరీర్‌లో పోషించిన అద్భుతమైన ఇంటెన్స్ క్యారెక్టర్స్‌తో లేడీ సూపర్ స్టార్‌గా పేరుపొందారు విజయశాంతి. చాలాకాలం తర్వాత ఆమె నందమూరి కళ్యాణ్ రామ్ ఎన్‌కెఆర్21 చిత్రానికి సైన్ చేశారు. ఇది చాలా అద్భుతమైన స్క్రిప్ట్. ఇందులో కర్తవ్యం తరహాలో నిజాయితీ గల పోలీస్ ఆఫీసర్‌గా కనిపించనున్నారు. విజయశాంతికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, మేకర్స్ ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా ఆమె పాత్రను వైజయంతి ఐపిఎస్‌గా పరిచయంచేసారు. ఆమె షెడ్స్‌తో ఖాకీదుస్తుల్లో డాషింగ్‌గా కనిపించారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌తోనే ఆ పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతోందో అర్థమవుతోంది. మేకర్స్ క్యారెక్టర్‌ని పరిచయం చేయడానికి ఒక గ్లింప్స్ కూడా రిలీజ్ చేశారు. 'వైజయంతి ఐపీఎస్..తను పట్టు కుంటే పోలీస్ తుపాకికే ధైర్యం వస్తుంది.. వేసు కుంటే యూనిఫాంకే పౌరుషం వస్తుంది.. తానే ఒక యుద్ధం.. నేనే తన సైన్యం..' అంటూ కళ్యాణ్‌రామ్ వాయిస్ ఓవర్‌తో క్యారెక్టర్ ప్రజెంట్ చేయడం అదిరిపోయింది. కళ్యాణ్‌రామ్ వీడియోలో ఫెరోషియస్‌గా కనిపించారు. ప్రదీప్ చిలుకూరి రచన, దర్శకత్వంవహిస్తున్న ఎన్‌కెఆర్21 నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా విడుదలైన ది ఫస్ట్ ఫ్రేమ్ గ్లింప్స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. గ్లింప్స్ యాక్షన్‌తో అదరగొట్టింది. కళ్యాణ్ రామ్‌ని కొత్త గెటప్‌లో ప్రజెంట్ చేసింది. ఎన్‌కెఆర్21 అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్స్‌పై అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మిస్తున్నారు. ముప్పా వెంకయ్య చౌదరి సమర్పిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ బిగ్ స్కేల్‌లో జరుగుతోంది. ఈ చిత్రంలో సోహెల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు.



టాప్ టెక్నీషియన్స్ ఈ సినిమాకి పని చేస్తున్నారు. రామ్ ప్రసాద్ డీవోపీగా పని చేస్తుండగా, అజనీష్ లోక్‌నాథ్ మ్యూజిక్ అందిస్తున్నారు. శ్రీకాంత్ విస్సా స్క్రీన్‌ప్లే అందిస్తున్న ఈచిత్రానికి తమ్మిరాజు ఎడిటర్. సినిమాకు సంబంధించిన ఇతర వివరాలు మేకర్స్ త్వరలో తెలియజేయనున్నారు. నటీనటులు: నందమూరి కళ్యాణ్‌రామ్, విజయశాంతి, సోహెల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు. సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి, నిర్మాతలు: అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, డీవోపీ: రామ్ ప్రసాద్, బ్యానర్స్: అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్, ఎడిటర్: తమ్మిరాజు, సమర్పణ: ముప్పా వెంకటయ్య చౌదరి, స్క్రీన్ ప్లే: శ్రీకాంత్ విస్సా.

# జులై 19న 'డార్లింగ్'



ఈ సంవత్సరం ప్రారంభంలో పాన్ ఇండియా సెన్సేషన్ 'హను-మాన్' అందించిన బ్లాక్ బస్టర్ ప్రొడక్షన్ హౌస్ ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ఇప్పుడు ప్రియదర్శి, నభా నటేష్ లీడ్ రోల్స్‌లో 'డార్లింగ్' టైటిల్‌తో రోమ్-కామ్ ఎంటర్‌టైనర్‌తో వస్తోంది. నిరంజన్‌రెడ్డి, చైతన్య నిర్మిస్తున్న ఈ చిత్రానికి అశ్విన్‌రామ్ రైటర్, డైరెక్టర్. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, ఫస్ట్ సింగిల్‌కి ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పుడు ఈమూవీని థియేటర్లలో విడుదలచేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని జులై19న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు అనౌన్స్ చేశారు. రోమ్ - కామ్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీతో మరో బ్లాక్ బస్టర్‌ని స్కోర్ చేయడంపై మేకర్స్ కాన్ఫిడెంట్‌గా ఉన్నారు. ప్రస్తుత ట్రెండ్‌లో మోస్ట్ రిలేటేబుల్ కంటెంట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ చిత్రం రెడీగా వుంది. బ్రహ్మానందం, విష్ణు, కృష్ణతేజ్, అనన్య నాగళ్ల కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో పలువురు ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. నరేష్ రామదురై డీవోపీ వ్యవహరిస్తుండగా, హేమంత్ డైలాగ్స్ అందిస్తున్నారు. లవ్ టుడే ఫేమ్ ప్రదీప్ ఇ రాఘవ్ చిత్రానికి ఎడిటర్. గాంధీ ప్రొడక్షన్ డిజైనర్. నటీనటులు: ప్రియదర్శి, నభా నటేష్. రచన - దర్శకత్వం: అశ్విన్‌రామ్, నిర్మాతలు: కె నిరంజన్ రెడ్డి, చైతన్య, బ్యానర్: ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్.

# 'తిరగబడరసామీ' నుంచి రాధాభాయ్ సాంగ్

యంగ్ అండ్ ప్రామెసింగ్ హీరో రాజ్ తరుణ్ హీరోగా, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ ఎఎస్ రవికుమార్ చౌదరి దర్శకత్వంలో రూపొందుతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ 'తిరగబడరసామీ' మాల్వి మల్హోత్రా కథానాయికగా నటిస్తోంది. సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా బ్యానర్‌పై మల్కాపురం శివకుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

యూత్ ఆకట్టుకునే రోమాన్స్‌తో పాటు ఫ్యామిలీని ఆకర్షించే సెంటిమెంట్, మాస్‌ని అలరించే హై వోల్టేజ్ యాక్షన్, ఎమోషనల్ ఎలిమెంట్స్‌తో ఈ చిత్రాన్ని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది.

సెన్సేషనల్ బ్యూటీ మన్నారా చోప్రా ఈ చిత్రంలో ఓ డిఫరెంట్ క్యారెక్టర్‌తో పాటు ఒక స్పెషల్ సాంగ్‌లో అలరించబోతుంది. తాజాగా మేకర్స్ మన్నారాపై చిత్రీకరించిన రాధాభాయ్ లిరికల్ సాంగ్‌ని విడుదల చేశారు. భోలే షావలి ఈ పాటని క్యాచి మాస్ నెంబర్‌గా కంపోజ్ చేశారు. భోలే షావలి లిరిక్స్ అందించిన ఈ పాటని శ్రావణ భార్గవి హైలీ ఎనర్జిటిక్‌గా ఆలపించారు. ఈ పాటలో మన్నారా చోప్రా మాస్ డ్యాన్స్ మూవెంట్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ చిత్రంలో మకరంద్ దేశ్‌పాండే, జాన్ విజయ్, రఘుబాబు, అంకిత ఠాకూర్, పృథ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి జవహర్ రెడ్డి కెమెరామెన్‌గా పనిచేస్తున్నారు. బస్వా పైడి రెడ్డి ఎడిటర్, రవికుమార్ గుర్రం ఆర్ట్ డైరెక్టర్.



తారాగణం: రాజ్ తరుణ్, మాల్వీ మల్హోత్రా, మన్నారా చోప్రా, మకరంద్ దేశ్‌పాండే, రఘుబాబు, జాన్ విజయ్, అంకిత ఠాకూర్, పృధ్వి, ప్రగతి, రాజా రవీంద్ర, బిత్తిరి సత్తి. సాంకేతిక విభాగం: రచన, దర్శకత్వం: ఎఎస్ రవికుమార్ చౌదరి, నిర్మాత: మల్కాపురం శివకుమార్, బ్యానర్: సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ మీడియా, సంగీతం: జెబి అండ్ భోలే షావలి, డీవోపీ: జవహర్‌రెడ్డి యం. ఎన్, ఎడిటర్: బస్వా పైడిరెడ్డి, ఆర్ట్: రవికుమార్ గుర్రం, ఫైట్స్: పృద్వీ, కార్తీక్, లిరిక్స్: సుద్దాల అశోక్ తేజ, శ్రీమణి, పీఆర్వో: వంశీ శేఖర్ తదితరులు.



రిద్ది కుమార్ నయా లుక్

# 'ఎస్ బాస్' సినిమా షూటింగ్ పూర్తి

ప్రముఖ నిర్మాత, విద్యావేత్త, కె.ఎల్.యూనివర్సిటీ ఛైర్మన్ కొనేరు సత్యనారాయణ సినీరంగంలోనూ రాణిస్తున్నారు. కె స్టూడియోస్ బ్యానర్‌పై 'రాక్షసుడు' 'ఖిలాడి' వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలను నిర్మించిన ఆయన ఇప్పుడు తన తదుపరి చిత్రం 'ఎస్ బాస్'ను రూపొందిస్తున్నారు. కాంచన కోనేరు సమర్పణలో ఈ చిత్రం తెరకెక్కుతోంది. మిస్టరీ థ్రిల్లర్ 'సెవెన్' తర్వాత డైనమిక్ యాక్టర్ హవీష్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. 'నువ్విలా' చిత్రంతో సినీ రంగం ప్రవేశం చేసిన హవీష్, 'రామ్ లీల', 'జీనియస్' వంటి చిత్రాలతో ప్రేక్షకులను మెప్పించిన సంగతి తెలిసిందే. 'భాగమతి' వంటి బ్లాక్ బస్టర్ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శకుడు అశోక్ 'ఎస్ బాస్' చిత్రాన్ని తెరకెక్కించారు. ఇది పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లా అన్నీ అంశాలతో రూపొందుతోంది. మంగళవారం హవీష్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా ఎస్ బాస్ చిత్రం నుంచి హవీష్ స్టైలిష్ లుక్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. సినిమా షూటింగ్ పూర్తయింది.



# సతీష్ చేసిన ఆరోపణలు నిజమైతే ఇండస్ట్రీ వదిలేస్తా

జానీ మాస్టర్

నృత్య దర్శకుడిగా మాస్టర్ స్థాయి పాన్ ఇండియా లెవల్ సినిమా వరకు వెళ్లింది. తెలుగుతో పాటు తమిళ, హిందీ సినిమాల్లో పాటలకు ఆయన కొరియోగ్రఫీ చేస్తున్నారు. మరో వైపు తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్ అండ్ డైరెక్టర్ అసోసియేషన్ (టిఎఫ్‌టిడిడిఎ) అధ్యక్షుడిగా డ్యాన్సర్ అభివృద్ధికి పాటుపడుతున్నారు. అయితే.. ఇటీవల సతీష్ అనే డ్యాన్సర్ జానీ మాస్టర్ మీద పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతోపాటు ఒక వీడియో విడుదల చేశారు. అందులో పలు ఆరోపణలు చేశారు. అవి నిజమని నిరూపిస్తే తాను ఇండస్ట్రీ వదిలేసి వెళ్లిపోతానని జానీ మాస్టర్ చెప్పారు. ఈ వివాదం పూర్వాపరాలు వెల్లడించానికి అసోసియేషన్ సభ్యులతో కలిసి ప్రెస్‌మీట్ నిర్వహించారు. తెలుగు ఫిల్మ్ అండ్ టీవీ డాన్సర్ అండ్ డైరెక్టర్స్ అసోసియేషన్ (టిఎఫ్‌టిడిడిఎ) అధ్యక్షుడు జానీ మాస్టర్ మాట్లాడుతూ.. 'ఇక్కడ నేను ఓ పార్టీకి, ఓ ప్రాంతానికి సంబంధించిన వ్యక్తిగా కాకుండా ఈ అసోసియేషన్ అధ్యక్షుడిగా మాట్లాడుతున్నాను. మా యూనియన్ కోసం ఒక ప్రాంతంలో ఐదు కోట్లతో ఒక ల్యాండ్ తీసుకున్నాం. అది సమస్యల్లో చిక్కుకున్నది. జానీ మాస్టర్ ఉంటే పెద్దలతో మాట్లాడి అది తీసుకు వస్తారని, హెల్త్ ఇన్సూరెన్స్ చేయిస్తారని నమ్మి నన్ను ఎన్నుకున్నారు. నేను అధ్యక్షుడు అయి ఆరు నెలలు అవుతోంది. ఈ సమయంలో ఏపీ, తెలంగాణలో ఎన్నికల కోడ్ ఉంది. మధ్యలో రంజాన్ వచ్చింది. ఆ సమయంలో నేను పాటలు వినను. కొరియోగ్రఫీ కూడా చేయను. నెల రోజులు దీక్షలో ఉన్నాను. ఈ ఆరు నెలల్లో హెల్త్ ఇన్సూరెన్స్ గురించి రామ్ చరణ్, ఉపాసనతో మాట్లాడాను. యూనియన్ అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాం. పలు పనులు చేశాం. ఇక, సతీష్ విషయానికి వస్తే.. అయేషా చెప్పినవన్నీ నిజాలు రూల్స్ ప్రకారం కమిటీ కొరియోగ్రాఫర్లతో మాట్లాడి అతడికి లక్ష రూపాయల ఫైన్ విధించారు. మా అసోసియేషన్‌లో ఎవరికైనా ఇబ్బంది వస్తే నేను డబ్బులు ఇచ్చాను. ఒకరి పొట్ట కొట్టాలని అనుకోను. సతీష్ గనుక తప్పు అయిందని లెటర్ రాస్తే మొదటి తప్పుగా క్షమించి వదిలేసే వాళ్లం. నేను ఎంటో చూపిస్తానని కొందరిని బెదిరించారు. నాలుగు నెలల్లో కొన్నిపాటలు చేశారు. పైగా నాపై ఆరోపణలు చేశారు. సతీష్ ఒక వీడియో విడుదల చేశారు. అందులో ఒక్కటి నిజమైనా సరే నేను ఇండస్ట్రీ వదిలేసి వెళ్లిపోతా. నాతరఫున తెలంగాణకు ఇబ్బంది రాకూడదు అందుకే ఈ ప్రెస్ మీట్ పెట్టాను అని చెప్పారు.



ప్రధాన కార్యదర్శి శ్రీను దేవర మాట్లాడుతూ, మాది 33 ఏళ్ల చరిత్ర ఉన్న అసోసియేషన్ దీనికి కొన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్స్, బైలాన్ ఉన్నాయి. సంస్థ సభ్యులు ఎవరైన తప్పు చేస్తే ఏంచేయాలనేది బైలాన్ పుస్తకంలో ఉంది. మా సభ్యుడు జీ.సతీష్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా బయటకువెళ్లి ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ఇంతకుముందు ఈవిధంగా జరిగిందిలేదు. అలీషా మాస్టర్ మాట్లాడుతూ, జనరల్ బాడీ విషయాలను నోటీసు బోర్డులో పెట్టిన తర్వాత ఎవరైనా బయటకు చెప్పాలి. కానీ అతడికి లీక్ చేశాడు. అతని స్టేటస్ జానీకి చూపించాను. ఆయన కమిటీ సభ్యులకు ఫోన్ చేసి తీయమని చెప్పమన్నారు. అప్పుడు అతడు జానీ ఫోన్ చేసి బూతులు తిట్టారు. నా భర్తను తిట్టారని కాదు. ఒక కొరియోగ్రాఫర్, యూనియన్ అధ్యక్షుడిగా తిట్టడం కరెక్ట్ కాదు. సోమరాజు మాట్లాడుతూ, చెన్నై నుంచి మద్రాస్ వచ్చినప్పుడు మేం తక్కువమందితో ఈ అసోయేషన్ స్థాపించాం. ఇందులో సభ్యులు కొందరు ఇండియా స్థాయికి వెళ్లారు. మా సంఘంలో క్రమశిక్షణ ఉందన్నారు.

# ఆగస్టు 15న '35-చిన్న కథ కాదు'


60 ఇయర్స్ సక్సెస్‌ఫుల్ లెగసీ గల సురేష్ ప్రొడక్షన్స్, 2 ఇయర్స్ లాంగ్ గ్యాప్ తర్వాత వారి కొత్త చిత్రం క్లీన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన న్యూఏజ్ ఫ్యామిలీ డ్రామాతో వస్తోంది. సురేష్ ప్రొడక్షన్స్‌తో పాటు ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో రూపొందిన ఈ మూవీనీ నివేదితా థామస్, ప్రియదర్శిని, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ లీడ్ రోల్స్ పోషిస్తున్నారు. రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నంద కిషోర్ ఈమని రైటర్, డైరెక్టర్. ఈ మూవీకి '35-చిన్న కథ కాదు' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. ఫ్లజెంట్‌గా డిజైన్ చేసిన పోస్టర్ ద్వారా మేకర్స్ టైటిల్‌ని రివిల్ చేశారు. గుడి మెట్లపై కూర్చున్న ఫ్యామిలీని ప్రజెంట్ చేస్తూ క్యారికేచర్‌గా దీన్ని రూపొందించారు. థియేటర్లల్లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రాన్ని స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు అనౌన్స్ చేశారు. స్కూల్ ఎపిసోడ్స్ స్పెషల్ ఎట్రాక్షన్‌గా క్లీన్ ఎంటర్‌టైన్‌మెంట్ అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేందుకు ఈ సినిమా సిద్ధమైంది. బ్లాక్‌బస్టర్ హిట్ కొట్టడం ఖాయమని మేకర్స్ కాన్ఫిరెంట్‌గా ఉన్నారు. పెళ్లిచూపులు, సమ్మోహనం, అంటే సుందరానికీ తదితర చిత్రాలకు అద్భుతమైన సంగీతం అందించిన వివేక్ సాగర్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. ఆకాశం నీ హద్దురా, అంటే సుందరానికి, సర్ఫిరా, కుమేర తదితర చిత్రాలకు గ్రేట్ విజువల్స్‌తో మంచి పేరు తెచ్చుకున్న నికేత్ బొమ్మి ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విజువల్ అప్పీల్‌ని యాడ్ చేస్తూ ప్రొడక్షన్ డిజైన్‌లను లతా నాయుడు నిర్వహిస్తున్నారు. టి.సి ప్రసన్న కుమార్ ఎడిటర్. '35-చిన్న కథ కాదు' మూవీ తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది.



నటీనటులు : నివేదా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్. రచన, దర్శకత్వం: నంద కిషోర్ ఈ మాని, నిర్మాతలు: రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి, బ్యానర్: సురేష్ ప్రొడక్షన్స్, ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్, సంగీతం: వివేక్ సాగర్, డీవోపీ: నికేత్ బొమ్మి, ఎడిటర్: టిసి ప్రసన్న, డైలాగ్స్: నంద కిషోర్ ఈ మాని, ప్రశాంత్ విఘ్నేష్ అమరావతి, ప్రొడక్షన్ డిజైనర్, లతా నాయుడు, పబ్లిసిటీ డిజైనర్: శక్తి గ్రాఫిసన్ట, అనీష్ పెంటి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎన్ సౌమిత్రి, క్రియేటివ్ ప్రొడ్యూసర్: శివాని దోభాల్.

# ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్' గ్రాండ్ రిలీజ్

ఎన్నో సక్సెస్‌ఫుల్ చిత్రాలను అందించిన ప్రతిష్టాత్మక సంస్థ జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న చిత్రం 'ఆయ్'. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కె. మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. డిఫరెంట్ ప్రమోషనల్ కంటెంట్‌తో ఈ సినిమా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'ఆయ్' సినిమా నుంచి ఇప్పటికే విడుదలైన పాటలు సూపర్బ్ రెస్పాన్స్‌ను రాబట్టుకున్నాయి. సోషల్ మీడియా రీల్స్, షార్ట్స్ రూపంలో తెగ వైరల్ అయ్యాయి. దీంతో సినిమాపై మంచి అంచనాలు ఏర్పాడ్డాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ ఫన్ ఎంటర్ టైనర్ ఆయ్ సినిమాను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15 విడుదల చేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ గ్రాండ్ రిలీజ్ కానుంది. ఫన్ ఎంటర్‌టైనర్ 'ఆయ్'ను విడుదల చేయడానికి ఇండిపెండెన్స్ డే ఫర్‌ఫెక్ట్ డేట్. ఎందుకంటే ఆగస్ట్ 15న గురువారం, తర్వాత రోజు నుంచి వీకెండ్ ప్రారంభం అవుతుంది. ఇక సోమవారం రోజున రక్షా బంధన్ కావున ఆ రోజు కూడా కలిసొస్తుంది. ఆయ్ సినిమా నుంచి ఇప్పటికే క్యారెక్టర్ టీజర్, పాటలను మేకర్స్ విడుదల చేశారు. రెగ్యులర్‌గా మూవీ అప్‌డేట్స్‌ను ఇస్తున్నారు. గోదావరి బ్యాక్‌డ్రాప్‌తో ఆయ్ సినిమా రూపొందింది. ఈ ఫన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో నార్నే నితిన్ ప్రేక్షలను ఆకట్టుకుంటారు. మంచి కంటెంట్ ఉన్న సినిమాను ప్రేక్షకులకు అందించడానికి మంచి టీమ్ కూడా చేతులు కలిపింది. ఏస్ ప్రొడ్యూసర్ అల్లూ అరవింద్ సమర్పణలో రూపొందుతోన్న ఈ సినిమాకు కిరణ్‌కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా, సమీర్ కళ్యాణి సినిమాటోగ్రాఫర్‌గా రామ్ మిర్యాల సంగీత దర్శకుడిగా వర్క్ చేశారు. జిఎ2 పిక్చర్స్: ఏస్ ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, డైనమిక్ యంగ్ ప్రొడ్యూసర్ బన్నీవాస్ కలయికలో జిఎ2 పిక్చర్స్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాలను అందిస్తూ వస్తున్నారు. భలే భలే మగాడివోయ్, గీతా గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ వంటి హిట్ చిత్రాలు ఈ బ్యానర్‌లో రూపొందాయి.



నటీనటులు: నార్నేనితిన్, నయన్ సారిక తదితరులు. సాంకేతిక వర్గం: బ్యానర్ - జిఎ2 పిక్చర్స్, సమర్పణ - అల్లు అరవింద్, నిర్మాతలు - బన్నీవాస్, విద్యా కొప్పినీడి, డైరెక్టర్ - అంజి కె.మణిపుత్ర, సహ నిర్మాతలు - భాను ప్రతాప్, రియాజ్ చౌదరి, సినిమాటోగ్రఫీ - సమీర్ కళ్యాణి, సంగీతం - రామ్ మిర్యాల, ఎడిటర్ - కోదాడి పవన్ కళ్యాణ్, ఆర్ట్ డైరెక్టర్ - కిరణ్ కుమార్ మన్నె, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ - అజయ్ గద్దె, కాస్ట్యూమ్స్ - సుష్మిత, శిల్ప, కో డైరెక్టర్ - రామ నరేష్ నున్న, పి.ఆర్.ఒ - వంశీ కాకా, మార్కెటింగ్ -విష్ణు తేజ్ పుట్ట, పోస్టర్స్ - అనిల్, భాను తదితరులు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. ప్రస్తుతం ఎవరినోట విన్నా ఇదేమాట. ఇది సామాన్యుల్ని ఎలా ప్రభావితం చేసింది. దానివల్ల ఎవరికి నష్టం జరుగుతుంది. వంటివాటిని పరిశోధించి 'కోడ్ డిపెండెంట్' అనే పుసక్తం రాశారు **మధుమితా ముర్గియా.** తాజాగా ఇది నాన్ ఫిక్షన్ కేటగిరీలో విమెన్స్ ప్రైజ్‌కు షార్ట్‌లిస్ట్ అయింది. మనం ఎక్కడకు వెళ్తున్నాం, వస్తున్నాం.. లాంటి ఎన్నో విషయాలు మన స్నేహితులైనా కనిపెట్టలేరేమో కానీ ఏఐ కనిపెడుతుంది. అసలు ఇప్పుడది పెద్ద విషయం కూడా కాదు.



# ఏఐ టార్గెట్ వాళ్లేనా ?

ఎందుకంటే ఆ వివరాలన్నీ చెప్పే కంపెనీలు కూడా ఉన్నాయట. అదెలానో తెలుసు కోవాలనుకున్నారు. జర్నలిస్ట్ మధుమితా. కొన్ని షాడో కంపెనీలు మన ఆన్‌లైన్ డేటాను కలెక్ట్ చేసి, ఆ ప్రొఫైల్స్‌ను అమ్ముకుంటాయని తెలుసుకుంది. దాన్ని పరీక్షించడం కోసం ఆమె ఒక యాడ్‌టెక్ స్టార్టప్‌ను సంప్రదించింది. ఆమె వెబ్‌బ్రౌజర్ నుంచి తన గురించి సేకరించిన సమాచారాన్ని డీకోడ్ చేయమని అడిగింది. తీరా వారు పంపిన సమాచారం చూసి ఆశ్చర్యపోయింది. అందులో ఆమె పనిచేసిన చోటు, నివసించిన ప్రాంతం, గత ఏడాది ఆమె తీసుకున్న సెలవులు, డబ్బు ఎలా ఖర్చుచేసింది. తన అభిప్రాయాలు, రాజకీయ ఆసక్తులు, అలవాట్లు, వ్యక్తిత్వం.. ఇలా ఎంతో సమాచారం కనిపించింది. ఆ తర్వాత దీనిపై ఏళ్లపాటు పరిశోధించి. తన పుస్తకం కోడ్ డిపెండెంట్ లివింగ్ ఇన్ ద షాడో ఆఫ్ ఏఐ ద్వారా అనేక విషయాలు వెల్లడించింది. ఏఐ వల్ల సాధారణ ప్రజల జీవితాలు ఎలా ప్రభావితమవున్నాయో ఈ పుస్తకంలో వివరించింది. కెన్యాలోని డేటా లేబర్ల (డేటా సెట్‌లను ట్యాగింగ్, లేబులింగ్ చేస్తూ ఏఐ సాఫ్ట్‌వేర్‌కు ఉపయోగ పడేవాళ్లు) జీవితాలు దీనివల్ల ఎలా ప్రభావిత మయ్యాయి? ఫేషియల్ రికగ్నిషన్ లేదా క్రిమినల్ జస్టిస్ ప్రిడిక్షన్ అల్గారిథమ్‌లో లోపాలు.. వంటివాటిపై పరిశోధించింది. ఇలాంటి వాటికి మహిళలు, నల్లజాతీయులు, వలసదారులు, మైనారిటీలు, పేదవాళ్లే ఎక్కువగా బాధితులయ్యారట. సాంకేతికంగా ఏఐ ఎలా లోపభూయిష్టంగా ఉంటుందనే దాని గురించీ చర్చించింది. ప్రస్తుతం ఫైనాన్షియల్ టైమ్స్ ఏఐ ఎడిటర్‌గా పనిచేస్తోందీమె. □

# పేద పిల్లల కోసం 'డయాబెస్టీస్'



**సంపన్న కుటుంబంలో పుట్టింది. చదువుల్లో ఆటల్లో ఫస్టే ఉండేది. కానీ చిన్నియవసులోనే టైప్-1 చక్కెర వ్యాధి వచ్చింది. అది మొదలు.. ఇన్సులిన్ పంపూ ఒంట్లో భాగంగా మారింది. దాన్ని వెంటేసుకుని తిరగడం ఎంతో కష్టమయ్యేది. కానీ తప్పలేదు. అన్నీ ఉన్న తనే ఈ వ్యాధితో ఇంత ఇబ్బంది పడుతోంటే పేద పిల్లల స్థితి ఏమిటీ అని ఆలోచించింది. ఫలితమే 'డయాబెస్టీస్ ఫౌండేషన్' పెరిగి పెద్దయ్యి కొరియోగ్రాఫర్‌గా రచయితగా రాణిస్తోన్న ఆ అమ్మాయి. ప్రముఖ బిలియర్డ్స్ ఆటగాడు గీత్‌సేథీ కూతురు జాజ్‌సేథీ !**

మాది అహ్మదాబాద్. నాన్న బిలియర్డ్స్ క్రీడాకారుడైతే, అమ్మ కిరణ్‌బీర్ విద్యావేత్త. వాళ్ల స్ఫూర్తితో నేను అన్నింటా ముందుండేదాన్ని. అప్పుడు నా వయసు పదమూడు. ఓసారి స్కూల్లో ఫేట్‌బాల్ టోర్నమెంట్‌కి సిద్ధమవుతుంటే.. ఒక వారంలోనే ఏడు కిలోలు తగ్గా. అమ్మానాన్న భయపడి వైద్య పరీక్షలు చేయిస్తే.. టైప్ 1డి అని తెలిసింది. అది వినగానే వాళ్ల కుప్పకూలిపోయారు. నేనూ ఆందోళన చెందా. రోగనిరోధక వ్యవస్థలో తలెత్తే లోపాలూ.. జన్యులోపం.. కారణమేదయినా ఒకసారి ఈ వ్యాధి వస్తే అనుక్షణ గ్లూకోజ్ మానిటరింగ్ ఉండాల్సిలందే. అది చూసుకుంటూ ఇన్సులిన్‌ను అందించాలి. నా శరీరంలో మారే గ్లూకోజు స్థాయులను గుర్తించడానికీ, ఇన్సులిన్ డెలివరీని క్రమబద్ధీకరించడానికీ నాకు అనుసంధానంగా ఇన్సులిన్ పంప్, సిజిఎం (కంగిన్యూస్ గ్లూకోజ్ మానిటర్) ఏర్పాటుచేశారు. హస్పటల్‌కి వెళ్లినప్పుడు ఈ వ్యాధితో బాధపడే పేద పిల్లలూ వచ్చేవారు. వీటి ఖరీదు ఎక్కువ కావడంతో వాళ్లకి ఇవి అందుబాటులో ఉండేవి కాదు. అప్పుడే అనిపించింది. పెద్దయ్యాక వాళ్లకోసం ఏమైనా చేయాలని.

**అలా మొదలైంది.....** ముందు 'పెప్పీ' యూట్యూబ్ ఛానెల్ ప్రారంభించి. ఈ సమస్య ఉన్న వారందరినీ ఒక కమ్యూనిటీగా ఏర్పాటుచేశా. ప్రస్తుతం ఇందులో ఏడు లక్షలమందికి పైగా ఉన్నారు. అయితే ఈ సమస్యతో బాధపడుతోన్న వాళ్లలో లక్షలాది మంది చిన్నవయసులోనే చనిపోయారు. ఎందుకంటే ఇన్సులిన్ చికిత్స ఖరీదుతో కూడుకున్నది. పైగా గ్రామాల్లో వైద్యులు సకాలంలో గుర్తించపోవడం కూడా ఈ మరణాలకు కారణమే. అందుకే 2018లో 'డయాబెస్టీస్' ఫౌండేషన్ స్థాపించి బాధితులందరినీ ఒకచోట సమావేశపరిచి తమ అనుభవాలను ఎదుటివారితో పంచుకునేలా చేశా.



తమలాగే మరెందరో ఉన్నారనే అవగాహన కలిగించడంతోపాటు అందిరిలానే తామూ జీవించొచ్చు అని తెలుసుకునేలా చేయగలిగా. దాంతో వాళ్లలో ఆత్మస్థైర్యం పెరిగింది. మా ఫౌండేషన్ నిర్వహిస్తున్న బ్యాక్ టు బేసిక్స్ (బి2బి) కార్యక్రమం ద్వారా రోగుల్లో అపోహల్ని పోగొడతాం. నిపుణుల ద్వారా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పిస్తాం. డి-టూర్ పేరుతో పాఠశాలలు, కళాశాలలు, కార్పొరేట్ కార్యాలయాల్లోనూ అవగాహన కలిగిస్తున్నాం. ఫార్మా ఇండస్ట్రీతో కలిసి ఈ సమస్య ఉన్న నిరుపేద పిల్లలకు వెయ్యిమందికి పైగా ఉచితంగా ఇన్సులిన్, టెస్ట్ స్ట్రిప్స్ అందించాం. దయాబెటిస్ ఉన్న పేద పిల్లల తల్లుల కోసం 'మిష్టి' ప్రాజెక్టు ప్రారంభించి ఎన్జీవోల ద్వారా ఉపాధి కల్పిస్తున్నాం. తద్వారా వారి పిల్లలకు స్వయంగా చికిత్స చేయించుకునే ఆర్థికస్థోమతనీ కల్పిస్తున్నాం. అని చెబుతోన్న జాజ్‌సేథీ.. దేశంలోనే 'డూ ఇట్ యువర్ సెల్ఫ్ ఆర్టిఫిషియల్ పాంక్రియాస్ (డిఐవైఏపి)'ను తొలిగా అమర్చుకున్న దీశాలి కూడా. □

# అమ్మ ఇల్లు, మనసు ఖాళీ !

**లోకంగా బతికేస్తారు కొందరు అమ్మలు. వారికోసం ఇష్టాలు, కెరియర్ వదిలిపెడతారు. అలాంటివారికి పిల్లలకు దూరంగా బతకడం ఎంత కష్టం? దీన్నే 'ఎమ్టీ నెస్ట్ సింద్రోమ్'గా చెబుతున్నారు నిపుణులు.**

పిల్లలకు టిఫిన్, పుస్తకాలు గుర్తుచేయడం, సమయానికి స్కూలు, కాలేజీకి పంపడం.. వాళ్లలా అడుగు బయటపెట్టగానే వారి తాలూకా పుస్తకాలు, దుస్తులు సర్దడం..తిరిగి సాయంత్రానికి స్నాక్స్, భోజనం సిద్ధం చేయడం..క్షణం తీరిక లేదన్నట్టుగా సాగుతుంది అమ్మల జీవితం. ఒక్కసారిగా పిల్లలు భవిష్యత్తు నిర్మించుకోవడానికని ఆమెకు దూరమయ్యాక బోలెడు ప్రశ్నలు వేధించడం మొదలుపెడతాయి. ఉరుకులు పరుగులుండవు. ఇల్లంతా బోసిగా కనిపిస్తుంది. సరిగా తిన్నారో లేదో! ఏమైనా ఇబ్బంది పడుతున్నారేమో! సురక్షితంగా చేరుకున్నారో లేదో.. ఇలా అనుకుంటూ భయపడటమే కాదు.. ఏడ్చేస్తుంటారు కూడా. ఇవన్నీ ఎమ్టీనెస్ట్ సింద్రోమ్ లక్షణాలేనట. ఒంటరి తల్లులు, ఏకైక సంతానం ఉన్నవారు దీని బారిన పడుతున్నారట. అలాగని పిల్లలను భవిష్యత్తును నిర్మించుకోకుండా ఆపలేం కదా! ఈ ఆలోచనలతో నిండిపోతే మానసిక సమస్యలు ఎదురవుతాయి. దాన్నుంచి బయటపడటానికి.. కొత్త వ్యాపకాలు, అలవాట్లను ఏర్పరచుకోమంటున్నారు నిపుణులు. వాటిలో పడి, ఈ బాధనుంచి బయట పడతారట. ఇంకా పిల్లలతో ఫోన్, వీడియో కాల్స్ మాట్లాడటం, వీలున్నప్పుడల్లా సర్‌ప్రైజ్‌లిస్తూ కలిసొచ్చినా మంచిదే. ఇంకా చేయాలనుకుని పక్కన పడేసిన పనులపై దృష్టి పెట్టినా.. ఈ ఖాళీ భావన దూరమవుతుంది. మిమ్మల్ని మీరు కొత్తగా పరిచయం చేసుకునే వీలుంటుంది. □



## చెలి చిట్కా

కాకరకాయరసం రోజూ ఒకచెంచా సేవించటం వలన చర్మం నున్నుగా వుండి మొటిమలు రాకుండా అరికడుతుంది. □

# జింక్ లోపం ఉంటే ..



జింక్ అనేది ఒక ట్రేస్ ఎలిమెంట్. ఇది చాలా ముఖ్యమైంది. థైరాయిడ్ గ్రంథి పనితీరులో క్రోమియం, జింక్, సెలీనియం వంటి మినరల్స్ ప్రధాన పాత్ర పోషిస్తుంటాయి. సాధారణంగా జింక్ స్థాయి 70 ఎంసిం/డిఎల్ నుంచి ఎంసిం/డిఎల్ వరకు ఉండాలి. జింక్ స్థాయి తక్కువగా ఉన్నప్పుడు జుట్టు రాలిపోవడం, చర్మం పొడిబారడం, తొందరగా అలసిపోవడం, నిద్ర ఎక్కువగా రావడం, బద్ధకం, చిరాకు వంటి లక్షణాలు కనిపిస్తుంటాయి. థైరాయిడ్ లక్షణాలు కూడా దాదాపు ఇదేవిధంగా ఉంటాయి. జింక్ లోపం ఉన్నవారు దానిని భర్తీ చేసుకోవడానికి జింక్ ఉన్న మల్టీ విటమిన్ మాత్రలు తీసుకోవాల్సి ఉంటుంది. అలాగే ఇతర విటమిన్ల లోపం ఏదైనా ఉందా. అనేది కూడా చెక్ చేసుకోవడం మంచిది. ముఖ్యంగా క్రోమియం, సెలీనియం, బి 12, బి 1, విటమిన్ సి, విటమిన్ డి-3 కూడా చెక్‌చేయించుకోవాలి. ఒక్కో విటమిన్ లోపం ఉన్నప్పుడు ఒక్కో సమస్య ఉంటుంది. ఉదాహరణకు బి 12 తక్కువైతే తిమ్మిర్లు, బి 1 లోపిస్తే మతిమరుపు వంటి సమస్యలు వస్తుంటాయి. కాబట్టి, మీకు ఏయే విటమిన్ల లోపం ఎక్కువగా ఉందో వాటిని భర్తీ చేసే మల్టీ విటమిన్ మాత్రలను వైద్యుని సలహాతో ప్రతి రోజూ వేసుకుంటే సమస్య నుంచి బయటపడచ్చు. అలాగే ఆయా పోషకాలు అధికంగా లభించే పదార్థాలను కూడా ఆహారంలో భాగం చేసుకోవాలి. □

# మొటిమల్ని తగ్గించే జామాకు..



**పర్యావరణ కాలుష్యం, మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ముఖంపై గీతలు, నల్లమచ్చలు ఏర్పడుతున్నాయి. వీటిని దూరం చేయడంలో జామాకు బాగా పనిచేస్తుంది.**

- జామాకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు మొటిమల్ని తగ్గించడంలో సాయపడతాయి. ఇందుకు గుప్పెడు జామాకుల్ని తీసుకుని మిక్సీ పట్టుకోవాలి. రసం తీసి దానికి రెండు చెంచాల ఆవుపాలు కలిపి ముఖానికి పట్టించాలి. ఇది సెబమ్ ఉత్పత్తినే కాదు, మొటిమలతో వచ్చే వాపునీ తగ్గిస్తుంది.
- గంటల తరబడి కంప్యూటర్ల ముందు కూర్చున్న వారిలో నీలికాంతి వల్ల ముఖంపై పిగ్మెంటేషన్ ఏర్పడుతుంది. నల్లగా మారుతుంది. ఆ నలుపు తగ్గాలంటే నాలుగు జామాకుల్ని ఒక గిన్నెనీటిలో వేసి మరిగించాలి. ఆ నీటితో ముఖాన్ని కడిగితే సరి. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే చర్మం కాంతిమంతంగా కనిపిస్తుంది. □

# బంధాన్ని సమన్వయం చేయాలి

**ఒక అమ్మాయికి ప్రేమించే భర్త దొరికాడు. అయితే కొన్నిసార్లు అనుకోకుండా ఒత్తిడికి గురై. ఆ ప్రభావాన్ని భర్తపై చూపిస్తుంది.**

దీనికి వ్యక్తిగత మానసికారోగ్యం కాపాడుకోవాలంటున్నారు నిపుణులు జీవితంలో బంధాలను పెంపొందించుకుంటూ ఆరోగ్యకరమైన మానిసికస్థితిని కొనసాగించడం ఓ సవాల్. మనసులో కలిగే ఆలోచనలు, అనుభూతులు, భావోద్వేగాలు మన ప్రవర్తనను ప్రభావితం చేస్తాయి. దీనిని అధిగమించాలంటే

మనసు ఎప్పుడు ఎందుకు ట్రిగ్గర్ అవుతుందో స్వయంగా గుర్తించాలి. ఒత్తిడి, ఆందోళనసహా నిరాశ కలిగేటప్పుడు ఆ సంకేతాలను కనిపెట్టి నివారించాలి.



**ఆరోగ్యకరంగా...** ఆరోగ్య కరమైన జీవనశైలిని పాటించాలి. వ్యాయామం, సమతులాహారం, తగినంత నిద్ర మానసికారోగ్యాన్ని పెంపొందిస్తాయి. వ్యాయామం ద్వారా విడుదలయ్యే ఎండార్ఫిన్‌లు సహజ మూడ్ లిఫ్టర్స్‌గా పని చేస్తాయి. అలాగే పోషకాహారం మెదడును ఆరోగ్యంగా, ధాన్యం, యోగావంటివి భావోద్వేగాలను అదుపులో ఉంచుతాయి. అలాగే మానసికా రోగ్యానికి సంబంధించి భాగస్వామితో పంచు కుని సాయాన్ని కోరాలి. దంపతులిద్దరూ కలిసి నాణ్యమైన సమయాన్ని గడపాలి. ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకునే

**సాధారణంగా డీప్‌ఫ్రై లాంటివి చేయాల్సి వచ్చినప్పుడు ఒక్కోసారి ఆహార పదార్థాలు**

విడిపోయి నూనెంతా పాడవుతుంటుంది. అలాకాకుండా ఉండాలా? అయితే, ఈ డీప్ ఫ్రై



## ఈ బుట్టని మడతపెట్టొచ్చు..

బాస్కెట్‌ను తెచ్చేసుకోండి. దీంతో ఫ్రెంచ్ ఫ్రైస్, చికెన్ ఫ్రై.. లాంటివి చేసుకోవచ్చు. అంతేకాదు, కూరగాయలను ఉడికించుకోవాల్సి వస్తే, ఇది స్టీమర్‌లానూ పనిచేస్తుంది. పని అయ్యాక, డిటర్జెంట్‌తో శుభ్రపరుచు కుని, మెత్తని క్లాత్‌తో తుడిచేస్తే సరి. పైగా ఇది ఫోల్డబుల్ ఫ్రైయర్ కాబట్టి, భద్రపరచాలంటే ఎక్కువ చోటూ అవసరం లేదు. మడతపెట్టేసి కబోర్డులో చిన్న స్థలంలో కూడా పెట్టుకోవచ్చు. స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేసిన ఇది ఎక్కువకాలం మన్నుతుంది కూడా. □

# విజయం

**ప్రతివ్యక్తి తాను తలపెట్టే** పని విజయవంతం కావాలనే సంకల్పం చేసుకుని మొదలు పెడతాడు. కానీ విజయం అనేది అంగట్లో లభించే వస్తువుకాదు. విజయం వెనుక, శ్రమ, కృషి, పట్టుదల, ఓర్పు అంతిమంగా అదృష్టం కలిస్తే విజయం సాధించగలం ఎంతో శ్రమకోర్చి మానసిక దృఢత్వంతో ప్రతీ అడుగు పద్ధతి ప్రకారం వేస్తే విజయం తనంతట తానుగా వరిస్తుంది. అపజయాలకి బయటపడకుండా, విజయసాధన మార్గాలు అన్వేషించాలి. ఈ గమనంలో అపజయాలు కలిగిన నిరుత్సాహ పడకుండా మరల మరల ప్రయత్నించాలి. ముందు మనం చేసే పనిపై అవగాహన ఉండాలి. లక్ష్యం సరైనదై ఉండాలి. ప్రణాళిక ప్రకారం సాగుతూ ఎదురయ్యే సవాళ్లను కూడా అంచనా వేసుకోవాలి. సంకల్ప బలం పెంచుకోవాలి. మహాభారత యుద్ధంలో అర్జునుడు ధనుర్బాలను జారవిడచి వెనుకంజ వేసినపుడు శ్రీ కృష్ణుడు గీతా బోధన చేసే ధైర్యం కలిగించి యుద్ధంలో విజయం సంప్రాప్తించేలా చేసిన విషయం మనం తెలుసుకున్నాం. ఆ సమయంలో మార్గనిర్దేశం చేసి అర్జునునకు విజయమార్గం చూపాడు. అమృతభాండమునకు క్షీరసాగరమథనము జరుగు సందర్భంలో దేవతలు ముందుగా వచ్చిన ఆశ్వము గజము వంటి వాటికి విసుగు చెందలేదు. తరువాత వచ్చిన రత్న లాభములకు తృప్తి చెంది విరమించలేదు. తుదకు అమృత భాండము లభించువరకూ వస్తున్న చంద్రుడు, రంభ, ఊర్వశి, మేనక, కామధేనువు, కల్పవృక్షం, పారిజాత వృక్షం, కౌస్తుభమణి, శంఖు చక్రాలు, మొదలైన అపురూపమైన వాటితో సంతృప్తి పడి లక్ష్యం మార్చు కోలేదు. అమృతం లభించు వరకూ కృషి చేసి విజయం చేపట్టారు. న్యాయ మార్గం వీడక, సత్బుద్ధితో ఎవరైతే గమనం సాగిస్తారో వారికి విజయము తధ్యము. మరొక ఉదాహరణగా శ్రీరామచంద్రుడు సీతమ్మ వారిని తిరిగి పొందటానికి పడిన కష్టాలు, హనుమంతుడు సీతమ్మ ఆచూకీ కనుగొనుటకు చేసిన కృషి, శ్రమ వానరులు వారధి బంధన చేయుటలో పడిన భక్తి పూర్వక సేవ, వారి పరిశ్రమ అంతిమంగా విజయానికి దగ్గరచేసింది. ధర్మ మార్గమును వీడక పాండవులు వనవాసకాలములోనూ, అజ్ఞాతవాసకాలంలోను పడిన కష్టం వెనుక వారికి విజయలక్ష్మి ధరించిన విషయం మనం గమనించవచ్చు. ధర్మపోరాటానికి జయభేరి మ్రోగుతుంది. విద్యార్థులు చదువు విషయంలో వారు నిర్దేశించుకున్న లక్ష్యం కొరకు నిరంతరం ప్రయత్నం చేస్తూ గమ్యం చేరుకోవాలి. ఫలితాలపై ఆకస్మిక నిర్ణయాలు జీవితానికి భంగం కాకూడదు. సహనముతో సమన్వయంతో జీవితాన్ని చక్క దిద్దుకోవాలి. మనకు స్వాతంత్ర్యం అందించిన మహాత్ముడు పడిన శ్రమ ఉద్యమస్ఫూర్తి మరువరానిది. క్రియాశీల కార్యక్రమాలతో, భారతీయులందరినీ ఐక్యమత్యంతో కలిపి ఒక త్రాటిపైకి తెచ్చి, కర్మ సిద్ధాంతాన్ని, ఆచరించడం వలన విజయం సాధించింది. నేతి నియమాలు ఆచరిస్తున్నంత కాలము, ధర్మమార్గమును వీడనంతవరకూ అపజయాలకు వెరపు చెందవలసిన పనిలేదు. నీతిపై ఆధారపడినపుడే జీవితంలో అభివృద్ధి గోచరిస్తుంది. నరికివేసిన వృక్షం మరల చిగురిస్తుంది. క్షీణతనొందిన చంద్రుడు తిరిగి ఎదిగి ఎదిగి సంపూర్ణ వెన్నెలను వెదజల్లుతున్నాడు ధృడత కలిగిన వ్యక్తి మేరు పర్వతం చిన్న రాతివలె, సింహము జింకవలె, అగ్ని జలమువలె, విషము అమృతం వలె గోచరిస్తుంది. గురితప్పని ఏకాగ్రత లక్ష్యాన్ని చేదిస్తుంది.

**- డాక్టర్ దేవులపల్లి పద్మజ**

ఆధ్యాత్మికం

# పచ్చి మిరప పొడి



కూర, చారు, రోడి పచ్చడి.. దేనికైనా పచ్చిమిరపకాయలతోనే మంచి ఫ్లేవర్, కమ్మదనం వస్తాయి. అవి లేకుండా వంట అంటే కొంచెం వెలితిగానే ఉంటుంది. కానీ.. ఒక్కో సీజన్‌లో ఇంతగా దొరకవు లేదా త్వరగా పాడై పోతుంటాయి. అలాంటప్పుడు పచ్చిమిరప కారం వేశామనుకోండి. చక్కటి రుచీ. పరిమళం. ఎండు మిర్చితోనే కాదు, పిచ్చు మిరప కాయలతోనూ కారం చేయొచ్చు. ఎలాగంటే.. ముందుగా నాణ్యమైన, తాజా కాయలను ఎంచుకోవాలి. తొడిమెలు తీసి.. కడిగి, తడి లేకుండా తుడవాలి. ఒక్కో మిర్చినీ నాలుగు చీలికలు చేయాలి. అన్నీ పూర్తయ్యాక.. ట్రేలో లేదా శుభ్రమైన వస్త్రం మీద పల్చగా ఆరబోసి ఎండబెట్టాలి. మూడు రోజుల పాటు పగలు ఎండలో, రాత్రిలోనికి తెచ్చి ఫ్యాన్ కింద ఎండబెట్టాలి. ఈ కాయలను తుంచితే.. సాగకుండా మిరిగినట్లయితే చక్కగా ఎండినట్లు. వీటిని మెత్తగా గ్రైండ్ చేస్తే సరి. పచ్చిమిర్చి కారం సిద్ధం. ఈ కారాన్ని తడి లేని సీసాలో భద్రం చేసుకుంటే సంవత్సరం పాటు నిలవుంటుంది. పచ్చి మిరపకాయలకు బదులుగానే కాదు. కూరల్లో కారానికి కూడా ప్రత్యామ్నాయం ఇది. ఈ పచ్చుటి కారం మీరూ చేసి చూడండి. □

# ఈ మచ్చలు పోవాలంటే..



ఇష్టమున్నా లేకున్నా కొంతమందికి కళ్లద్దాలు వాడక తప్పదు. అయితే అదేపనిగా కళ్లజోడు పెట్టుకవోడం వల్ల కొంతమందికి ముక్కుమీద మచ్చలుపడుతుంటాయి. మరి వీటిని ఎలా తగ్గించుకోవాలి చూద్దాం..

**కలబందతో...** అందుబాటులో ఉండే సహజమైన పదార్థాల్లో కలబంద కూడా ఒకటి. కళ్లద్దాల వల్ల ముక్కు మీద ఏర్పడే మచ్చలను తగ్గించడానికి కూడా ఇది బాగా ఉపయోగపడుతుంది. కలబంద రసం లేదా అందులో ఉండే జిగురు లాంటి పదార్థాన్ని (జెల్) తీసుకుని మచ్చలు ఉన్న చోట అప్లై చేయాలి. ఇది సమస్య నుంచి తొందరగా ఉపశమనాన్ని ఇస్తుంది.



**కీరాదోసతో..** ఫేషియల్స్ వేసుకున్నప్పుడు కళ్లు విశ్రాంతి పొందడానికి, చల్లగా ఉండటానికి కళ్లపైన కీరాదోస ముక్కలు పెడతాం అయితే ఇదే కీరా వల్ల ముక్కు మీద ఏర్పడే మచ్చలు కూడా తగ్గుతాయి. ఎలాగంటే కీరాదోస ముక్కతో మచ్చలు ఉన్న చోట రుద్దుకోవచ్చు లేదా కీరా రసానికి బంగాళాదుంప, టమాటా రసం కలిపి ఈ మిశ్రమాన్ని మచ్చలు ఉన్న చోట రాయాలి. బాగా ఆరనిచ్చి తర్వాత చల్ల నీళ్లతో శుభ్రం చేసుకోవాలి.



**ఇవి కూడా..** నారింజ తొక్కల పొడి, పాలు పెరుగు, బంగాళాదుంప టమాటా.. ఇలాంటి పదార్థాలను ఉపయోగించి మచ్చలు తగ్గించుకోవడానికి ప్రయత్నించవచ్చు.

- అలాగే సబ్బు, గోరు వెచ్చటి నీరు ఉపయోగించి కల్లద్దాలను శుభ్రపరచాలి. లేదంటే కళ్లద్దాలపూ ఏర్పడే బ్యాక్టీరియా వల్ల కళ్లు ఎర్రబడడం కంటి చుట్టు చర్మం నల్లగా మారిపోవడం, మచ్చలు ఏర్పడటం జరుగుతుంది.
- అలాగే నోజూ తగినంత నీళ్లు తాగుతుంటే రక్త ప్రసరణ బాగుంటుంది.
- కళ్లద్దాలతో ఎక్కువగా అవసరం లేనప్పుడు వాటిని తీసేస్తూ ఉండాలి. □

# బంగ్లాదేశ్‌పై థ్రిల్లింగ్ విక్టరీ




**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్‌కౌన్సిల్ (ఐసీసీ)టీ 20వరల్డ్ కప్-2024లో ఆఫ్ఘనిస్థాన్ సంచలనం సృష్టించింది. ఈ టోర్నీలో ఇప్పటి వరకూ న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలకు షాకిచ్చిన ఆఫ్గన్లు తాజాగా బంగ్లాదేశ్‌ను ఖంగుతినిపించారు. కింగ్స్‌టౌన్‌లో మంగళవారం జరిగిన ఈ సూపర్-8 మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై ఆఫ్గనిస్థాన్ అపూర్వ విజయం సాధించింది. చివరి బంతి వరకూ హోరాహోరీగా సాగిన ఈ మ్యాచ్ వర్షం కారణంగా డక్‌వర్త్ లూయిస్‌పద్దతిలో 8 పరుగుల తేడాతో బంగ్లాపై థ్రిల్లింగ్ విక్టరీ సాధించింది. టాస్ గెలిసి తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్గనిస్థాన్ నిర్ణత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసింది. ఆఫ్గన్ బ్యాటర్లలో గుర్బాజ్ అత్యధికంగా 43 పరుగులు చేసి ఒక్కడే రాణించాడు. ఇబ్రహీం జరదాన్ 29 బంతుల్లో 18 పరుగులు, అజ్మతుల్లా 12 బంతుల్లో 10 పరుగులు, గుల్బదిన్ 3 బంతుల్లో 4 పరుగులు, నబీ 5 బంతుల్లో 1 పరుగుతో తక్కువ స్కోర్లకే పెవిలియన్‌కు చేరారు. ఆఖర్లో రషీద్ ఖాన్ 3 సిక్సర్లు కొట్టడంతో 10 బంతుల్లో 19 పరుగులు చేయడంతో ఆఫ్గనిస్థాన్ ఈ మాత్రం స్కోరైనా చేయగలిగింది. బంగ్లా బౌలర్లలో రషీద్ హోసెన్ (4-0-26-3), తస్కిన్ అహ్మద్ (4-1-12-1), ముస్తాఫిజుర్ (4-0-17-1), షకీబ్ (4-0-19-0)తో అద్భుతంగా బౌలింగ్ చేశారు. అనంతరం స్వల్పంగా 116 లక్ష్య చేదనలో బరిలోకి దిగిన బంగ్లాదేశ్‌కు ఆదిలోనే షాక్ తగిలింది. ఆరంభంలోనే వరుసగా వికెట్లను కోల్పోయింది. పేసర్లు ఫజల్ ఫారూఖీ, నవీన్ ఉల్ హక్ విజృంభించడం వల్ల 23 పరుగులకే 3 వికెట్లను కోల్పోయింది. ఈ దశలో సౌమ్య సర్కార్, లిటన్ దాస్ జట్టును కాస్త ఆదుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే స్వల్ప భాగస్వామ్యం నెలకొల్పిన తర్వాత సౌమ్య సర్కార్ పెవిలియన్ చేరాడు ఓ వైపు వికెట్లు పడుతున్నా మరోవైపు

## ఉత్కంఠ పోరులో సెమీస్‌లో అఫ్ఘానిస్థాన్

## టి 20 నుండి బంగ్లాతో పాటు, ఆస్ట్రేలియా ఔట్

లిటన్ దాస్ 54 పరుగులతో క్రీజ్‌లో పాతుకు పోయి ఆడాడు. అర్థ శతకం బాది చివరి వరకూ క్రీజులో ఉన్నా జట్టుకు విజయాన్ని అందించ లేకపోయాడు. దీంతో లక్ష్య ఛేదనలో 105 పరుగులకే పరిమితమైంది. దీంతో బంగ్లాదేశ్ సూపర్'8లో ఒక్క మ్యాచ్ గెలవకపోయినా, సెమీస్‌కు చేరే సువర్ణావకాశాన్ని చేజార్చుకుంది. ఆఫ్గనిస్థాన్ నిర్ధేశించిన 116 పరుగుల లక్ష్యాన్ని ఛేదించి ఉంటే సెమీస్‌కు చేరి ఉండేది. అయితే ఇలా జరుగకపోగా చిత్తుగా ఓడి టోర్నీ నుండి నిష్క్రమించింది. కాగా ఈ అద్భుత విజయంతో తొలిసారి ఆఫ్గన్ నేరుగా గ్రూప్1 నుండి సెమీ ఫైనల్స్‌లో అడుగుపెట్టింది. అయితే ఆఫ్గన్ విజయంతో బంగ్లాదేశ్‌తో పాటు, ఆస్ట్రేలియా కూడా టీ 20 ప్రపంచకప్ నుండి వైదొలగి ఇంటిదారి పట్టింది.

**ఈ నెల 27న సెమీ ఫైనల్స్**

టీ 20 వరల్డ్ కప్ టోర్నీ భాగంగా ఈ నెల 27వ తేదీ ఉదయం జరగబోయే సెమీ ఫైనల్స్‌లో ఆఫ్గనిస్థాన్ దక్షిణాఫ్రికాతో తలపడనుంది. సెమీస్ వరకూ సంచలన విజయాలతో దూసుకొచ్చిన ఆఫ్గనిస్తాన్ జట్టు దక్షిణాఫ్రికాపై ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లాంటి హాట్ ఫేవరెట్స్‌కు షాకిచ్చిన ఆఫ్గన్ జట్టును సఫారీలు అంత తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు.





## పారిస్ ఒలింపిక్స్‌కు అదితి, దీక్ష

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌కు భారత్ యువ గోల్ఫర్లు అదితి అశోక్, దీక్షా దాగర్ అర్హత సాధించారు ప్రస్తుత ప్రపంచ ర్యాంకింగ్స్‌ను పరిగణలోకి తీసుకుంటూ విశ్వక్రీడలకు బెర్తులు ప్రకటించారు. ఇందులో అతిది, దీక్ష ఉండడ విశేషం. నిలకడగా రాణిస్తున అదితికి ఇది మోడో ఒలింపిక్స్ కాగా, దీక్షకు ఇది రెండోది. టోక్యోలో జరిగిన గత ఒలింపిక్స్‌లో అదితి నాలుగో స్థానంలో నిలిచి తృటిలో పతక అవకాశాన్ని చేజార్చుకుంది. మరోవైపు పురుషుల విభాగంలో భారత్ నుండి శుభాంకర్ శర్మ, గగన్‌జిత్ భుల్లార్ ఇప్పటికే పారిస్ ఒలింపిక్స్‌కు బెర్తులు దక్కించుకున్నారు.

## బ్రిక్స్ గేమ్స్‌లో భారత్‌కు 29 పతకాలు

**ఢిల్లీ:** రష్యా వేదికగా జరిగిన ప్రతిష్టాత్మక బ్రిక్స్ గేమ్స్‌లో భారత్ అథ్లెట్లు సత్తా చాటారు. 29 పతకాలతో భారత్ 8వ స్థానంలో నిలిచింది. ?ఇందులో 3 స్వర్ణాలు, 6 రజతాలు, 20 కాంస్య పతకాలు ఉన్నాయి. బాక్సింగ్‌లో అత్యధికంగా 10 పతకాలు దక్కాయి. 48 కేజీల మహిళల విభాగంలో మీనాక్షి, మహిళ 50 కేజీల విభాగంలో అనామిక దాస్ గెలుచుకున్నారు. రెండు స్వర్ణాలతో పాటు, మూడు రజతాలు, ఐదు కాంస్యాలు భారత్ ఖాతాలో చేరాయి. ఇక వుషులో సాండా 48 కేజీల కేటగిరీలో అపర్ణ స్వర్ణ పతకంతో మెరవగా, అదే క్రీడలో మరో మూడు రజత పతకాలు దక్కాయి. ఫెన్సింగ్‌లో మూడు, అథ్లెటిక్స్‌లో మూడు, టేబుల్ టెన్నిస్‌లో రెండు, టెన్నిస్‌లో రెండు, రోయింగ్‌లో ఒకటి బ్రాంజ్ మెడల్స్ గెలుచుకున్నారు.

## అంతర్జాతీయ క్రికెట్‌కు ఆసిస్ స్టార్ వార్నర్ గుడ్ బై



**ఢిల్లీ:** టీ 20 వరల్డ్ కప్-2024లో భాగంగా భారత్‌తో ఆస్ట్రేలియా మ్యాచ్ ఓడిపోవడంతో వార్నర్ అంతర్జాతీయ కెరియర్ ముగిసింది. టీమిండియా చేతిలో ఓటమిని చవి చూసిన ఆస్ట్రేలియా జట్టు దీన్ని జీర్ణించుకోలేకపోతోంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియా స్టార్ ఓపెనర్ డేవిడ్ వార్నర్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పటికే టెస్ట్, వన్డేలకు ఈ ఆసిస్ ఓపెనర్ గుడ్ బై చెప్పాడు. తాజాగా ఇంటర్నేషనల్ మ్యాచ్‌లకు కూడా ముగింపు పలికాడు. వరల్డ్ కప్‌లో భాగంగా ఈ నెల 24న ఆస్ట్రేలియా టీమిండియాతో మ్యాచ్ ఓడిపోయింది. దీంతో సెమీస్ అవకాశాలను సంక్లిష్టం చేసుకుంది. ఇదే సమయంలో ఆస్ట్రేలియాకు మరో ఎదురు దెబ్బ తగిలింది. మంగళవారం జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై ఆఫ్గనిస్తాన్ విజయం సాధించడంతో ఆస్ట్రేలియా సూపర్-8లోనే ఇంటిదారి పట్టక తప్ప లేదు. దీంతో ఈ టీ20 ప్రపంచ కప్ టోర్నీలో ఆడే అవకాశం లేకుండా పోయింది. తన చివరి మ్యాచ్‌లో వార్నర్ 6 పరుగులే చేసి అర్షదీప్ సింగ్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. వరల్డ్ కప్ టైటిల్‌తో ఆస్ట్రేలియాకు వీడ్కోలు చెబుదామనుకున్న వార్నర్‌కు నిరాశ తప్ప లేదు. మ్యాచ్ తర్వాత ఈ ఆసిస్ ఓపెనర్‌కు స్టాండింగ్ ఒవేషన్ కూడా లేదు. దీంతో బాధతోనే తన అంతర్జాతీయ క్రికెట్ నుండి వైదాల్సి వచ్చింది. కాగా ఈ ఏడాది జనవరి 6న టెస్ట్ ఫార్మాట్‌లకు వీడ్కోలు పలికిన వార్నర్ వన్డేలకు గుడ్ బై చెప్పాడు. అయితే తన సేవలు క్రికెట్ ఆస్ట్రేలియాకు కావాలనుకుంటే వచ్చే ఏడాది పాక్ వేదికగా జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడతానని అతను చెప్పినప్పటికీ దానిపై నమ్మకం లేదు. కాగా 2011లో ఆస్ట్రేలియా తరపున టెస్ట్ అరంగ్రేటం చేసిన వార్నర్ తన కెరీర్ మొత్తంలో 112 టెస్టులు ఆడాడు. 205 ఇన్నింగ్స్‌లో 8,786 పరుగులు చేశాడు. ఇందులో 3 డబుల్ సెంచరీలు, 26 సెంచరీలు, 36 అర్థ సెంచరీలు ఉన్నాయి. హైయస్ట్ స్కోర్ 335 కాగా, సగటు 44.60గా ఉంది. ఇక 161 వన్డేల్లో 6,934 పరుగులు చేయగా, ఇందులో 22 సెంచరీలు, 33 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే 110 టీ 20ల్లో ఓ సెంచరీతో 3,277 పరుగులు చేశాడు.

## టి 20 వరల్డ్ కప్ సెమీస్ బెర్త్‌లు ఖరారు

### 27న సెమీ ఫైనల్స్




**ఢిల్లీ:** ఐసీసీ టీ 20 వరల్డ్ కప్, షెడ్యూల్ 9 టోర్నీ సూపర్-8, స్టేజీ 2 సంచలనాలతో విజయవంతంగా ముగిసింది. దీంతో సెమీస్ బెర్తులు ఖరారయ్యాయి. సెమీ ఫైనల్స్‌కు చేరే జట్లు ఏవనేది ఫైనల్ అయింది. గ్రూప్-1 నుండి భారత్, ఆఫ్గనిస్థాన్ జట్లు, గ్రూప్-2 నుండి దక్షిణాఫ్రికా ఇంగ్లండ్ జట్లు సెమీస్‌కు అర్హత సాధించాయి. స్టేజ్ 3లో భాగంగా ఈ నెల27నఉదయం సెమీఫైనల్ మ్యాచ్ జరగనుంది. ఈ ఫస్ట్ సెమీఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికాతో ఆఫ్గనిస్థాన్ తలపడనుంది. అదే రోజు రాత్రి జరిగే రెండో సెమీ ఫైనల్ మ్యాచ్‌లో టీమిండియా, ఇంగ్లండ్ మధ్య జరగనుంది. తొలి సెమీ ఫైనల్‌కు ట్రినిడాడ్‌లోని బ్రెయిన్ లారా స్టేడియం వేదిక కానుండగా, రెండో సెమీస్‌కు గయానాలోని ప్రొవిడెన్స్ స్టేడియం వేదికగా జరుగుతుంది. ఈ టీ 20 వరల్డ్ కప్ టోర్నీ భాగంగా ఈ నెల 27వ తేదీ ఉదయం 6 గంటలకు జరగబోయే సెమీ ఫైనల్స్ పోరులో అనూహ్య పరిణామాలతో దూసుకొచ్చిన ఆఫ్గనిస్థాన్ దక్షిణాఫ్రికాను ఢీ కొట్టనుంది. సెమీస్ వరకూ సంచలన విజయాలను మూటగట్టిన ఆఫ్గనిస్తాన్ జట్టు దక్షిణాఫ్రికాపై ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ప్రపంచ కప్‌లో న్యూజిలాండ్, ఆస్ట్రేలియా లాంటి హాట్ ఫేవరెట్స్‌కు షాకిచ్చిన ఆఫ్గన్ జట్టును సఫారీలు అంత తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు.

# ఐటి సంస్థల డిజిటల్ వ్యయం రూ.2 లక్షల కోట్లు!

**న్యూఢిల్లీ, జూన్ 25:** క్లయింట్ల అవసరాలు, ఆప్టిమైజేషన్ ప్రాజెక్ట్‌ల ప్రాధాన్యత కారణంగా ఐటి కంపెనీలు డిజిటల్ వినియోగంపై చేస్తున్న ఖర్చు భారీగా పెరుగుతుంది. ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం, 2024లో ఐటి కంపెనీల డిజిటల్ వ్యం 13 శాతం పెరిగి రూ.2 లక్షల కోట్లకు చేరుతుందని అంచనా. ఇది మునుపటి సంవత్సరంలో కేవలం 5శాతం వృద్ధితో 22.9 బిలియన్ డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కంపెనీలు డిజిటల్ వ్యయంలో ఊహించిన దాని కంటే ఎక్కువ వ్యయాన్ని చేస్తున్నాయి. క్లయింట్లకు వేగంగా సేవలు అందించడానికి, అలాగే ప్రాజెక్ట్ అవసరాలకు అనుగుణంగా డిజిటల్ రంగం డిమాండ్ పెరుగుతుంది. ముఖ్యంగా ఏఐను ఐటి రంగం ఎక్కువగా స్వీకరిస్తుందని బిజినెస్ హెడ్ ఐటి స్టాఫింగ్ కృష్ణ విజ్ అన్నారు. పర్యాటకం, ప్రయాణం, రిటైల్, ఇ-కామర్స్, ఆటోమేటివ్ వంటి రంగాల్లోని వ్యాపారాల సామర్థ్యాన్ని పెంచడానికి, ఆప్టిమైజ్ చేయడానికి డిజిటల్ టెక్నాలజీలలో ఏఐ, క్లౌడ్-ఆధారిత పరిష్కారాలపై ఎక్కువగా పెట్టుబడులు ఉంటున్నాయి. ఒకవైపు మేము ఉద్యోగాలను భర్తీ చేస్తున్నాము. జాబ్ మార్కెట్లో మరిన్ని అవకాశాలను సృష్టిస్తున్నాము. దీనికి అనుగుణంగా సాంకేతిక జోక్యాన్ని కూడా తీసుకువస్తున్నారు. దీంతో అన్ని పనుల్లో ఆటోమేషన్ పెరిగిపోతుందని విజ్ చెప్పారు. ఐటి కంపెనీల చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు జనరేటివ్ ఏఐను మరింత వేగవంతం చేస్తున్నారని నివేదిక




అభిప్రాయపడింది. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ వైపు మళ్లడం అనేది కేవలం కొత్త టెక్నాలజీలను అవలంబించడం మాత్రమేకాదు, నైపుణ్యం కలిగిన నిపుణుల కొరతను కూడా తీర్చాల్సిన అవసరం ఉందని, పరిశ్రమకు దాదాపు 6 లక్షల మంది నిపుణులు అవసరం కాగా, ప్రస్తుతం 4 లక్షల మంది ఉన్నారని, ఇది ఏఐ నిపుణులకు 51శాతం డిమాండ్-సప్లై గ్యాప్‌ని సూచిస్తుందని డబ్లిన్-ప్రధాన కార్యాలయ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అన్నారు.

## జీవితకాల గరిష్టానికి సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబై, జూన్ 25:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సరికొత్త రికార్డును నెలకొల్పాయి. ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐబ్యాంకు, యాక్సిస్ బ్యాంకు వంటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో ఇంట్రాడేలో సెన్సెక్స్‌న 78,164.71 పాయింట్ల వద్ద, నిఫ్టీ 23,754.15పాయింట్ల వద్ద ఆల్‌టైమ్ గరిష్టాలను నమోదు చేశాయి. చివరికి సెన్సెక్స్ 712.44 పాయింట్లు పెరిగి 78,053.52 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 183.45 పాయింట్లు పెరిగి 23,721.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.44గా ఉంది. యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి వంటి షేర్లు లాభపడ్డాయి. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, మారుతి సుజుకి, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు నష్టపోయాయి. గత ఆర్థికసంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో మన దేశ కరెంట్ ఖాతా మిగులు 5.7 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఇది జిడిపిలో 0.6శాతానికి సమానమని ఆర్‌బిఐ తెలిపింది. దీన్ని పాజిటివ్ సంకేతంగా మార్కెట్‌భావించిందని కూడా వెల్లడైంది. ఫెడ్ వడ్డీ రేట్ల గురించి స్పష్టత వచ్చాక మన మార్కెట్లోకి ఎఫ్‌ఐఐల పెట్టుబడులు పెరిగేందుకు, రూపాయిపైఒత్తిడి తగ్గించేందుకు ఇది దోహదం చేస్తుందని తెలిపారు. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ చమురుధర 85.61 డాలర్ల వద్ద, బంగారం ఔన్స్ 2345 డాలర్ల వద్ద ట్రేడవుతున్నాయి.


## తన ఫేక్ విడియోలపై 'రాజన్' స్పందన



**న్యూఢిల్లీ, జూన్ 25:** రోజురోజుకూ సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న ఈ సమయంలో మోసాలు కూడా అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి. ఇన్వెస్ట్‌మెంట్ సలహాల పేరిట ఈ తరహా నకిలీ విడియోల ద్వారా పెట్టుబడిదారులను పలువురు మోసగాళ్లు నట్టేట ముంచుతున్నారు. రిజర్వ్ బ్యాంకుఆఫ్ ఇండియా మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ గతంలో సేవలందించారు. ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్ చికాగో బూత్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఆయన పేరిట నకిలీ విడియోలను క్రియేట్ చేసి పెట్టుబడి సలహాలు ఇచ్చినట్లు తప్పుగా పేర్కొంటున్నట్లు రాజన్ వెల్లడించారు. అవి అనేక సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో చెలామణి అవుతున్నాయన్నారు. ఈ మేరకు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించినట్లు నివేదికలు వెలువడ్డాయి. తాను ఎప్పుడూ ప్రజలకు పెట్టుబడి సలహాలు ఇవ్వనని, వ్యక్తిగతస్టాక్స్‌ను ప్రచారం చేయలేదని రాజన్ తెలిపారు. ప్రతివ్యక్తికి వారిస్వంత ఆర్థిక అవసరాలు, రిస్క్ ఆకలి ఉన్నాయన్నారాయన. అయినప్పటికీ, కొన్ని ఫేక్ విడియోలు హల్‌చల్ చేస్తున్నట్లు తన లింక్డ్‌ఇన్ పోస్ట్‌లో వెల్లడించారు. అవి నకిలీవని, ఇందుకు పాల్పడిన వారిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని చూస్తున్నట్లు చెప్పారు. 'పెట్టుబడిదారులు వ్యక్తిగత స్టాక్‌లు, స్టాక్ ఆప్షన్‌లను కొనుగోలు చేయడం కంటే బ్యాంకు డిపాజిట్లు, బాండ్‌లు, మ్యూచువల్ ఫండ్స్ ద్వారా వైవిధ్యభరితమైన పోర్ట్ ఫోలియోలను కలిగి ఉండడం ఉత్తమం.

## కోల్‌కతాలో బ్రిటానియా ఫ్యాక్టరీ క్లోజ్..

**కోల్‌కతా, జూన్ 25:** దేశంలోని అత్యంత పురాతన వ్యాపార సంస్థల్లో బ్రిటానియా ఇండస్ట్రీస్ కూడా ఒకటి. అయితే కంపెనీ తాజాగా తన ఫ్యాక్టరీని క్లోజ్ చేయాలని తీసుకున్న నిర్ణయం రాజకీయ పార్టీలమధ్య మాటల యుద్ధానికి దారితీసింది. బ్రిటానియా బిస్కెట్స్ దేశంలోని ప్రజలకు పరిచయం అవసరం లేని ఉత్పత్తులు. స్వాతంత్ర్యానికి ముందు నుంచి వ్యాపారం చేస్తున్న ఈ పెద్ద కంపెనీ తాజాగా తన కోల్‌కతా యూనిట్‌ను మూసివేయబోతున్నట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో ఇప్పటికే అక్కడ పనిచేస్తున్న ఉద్యోగులకు కంపెనీ కూడా సమాచారం అందించింది. అయితే ఈ వ్యవహారం పశ్చిమ బెంగాల్‌లో బిజెపి-టిఎంసిల మధ్య రాజకీయంగా మాటల యుద్ధానికి కారణమైంది. రాష్ట్రంలోని తారాటాలా ప్రాంతంలో బ్రిటానియా ఇండస్ట్రీస్‌కి పురాతన కర్మాగారం మూతపడడం చరిత్రలో పెద్ద శకానికి ముగింపుగా నిలవనుంది. ప్రస్తుతం వేల కోట్లు విలువైన బ్రిటానియా ఇండస్ట్రీస్ 1892లో కేవలం రూ.295 పెట్టుబడితో వ్యాపారాన్ని ప్రారంభించింది. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో కంపెనీ వ్యాపారం వేగంగా వృద్ధిని సాధించింది. అయితే తర్వాత దీనిని బ్రిటీషన వ్యాపార వేత్తల నుంచి వాడియా కుటుంబం కొనుగోలు చేసింది. వీరు బ్రిటానియా బిస్కెట్లను మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో 1910లో ఎలక్ట్రిక్ మిషన్ సహాయంతో బిస్కెట్లను తయారు చేయడం ప్రారంభించారు. ఆ తర్వాత 1921లో ఉత్పత్తిని పెంచడానికి కంపెనీ ఇండస్ట్రియల్ గ్యాస్ ఓవెన్‌లను




దిగుమతి చేసుకోవడం ప్రారంభించింది. వ్యాపారం దినదినాభివృద్ధి చెందడంతో 1924లో కంపెనీ ముంబైలో కొత్త ఫ్యాక్టరీని నెలకొల్పింది. ప్రస్తుతం దేశంలో 13 తయారీ ఫ్యాక్టరీలను కలిగి ఉన్న కంపెనీ ప్రపంచ వ్యాప్తంగా 60కిపైగా దేశాల్లో ఉత్పత్తులను విక్రయిస్తూ వార్షికంగా రూ.9వేల కోట్ల ఆదాయాన్ని సంపాదిస్తోంది. కోల్‌కతా నుంచి ప్రారం భమైన ఈ సంస్థ తారాటాలలో ఉన్న చారిత్రాత్మక కర్మాగారాన్ని మూసివేయడం నగర ఆర్థిక చరిత్రకే కాకుండా అందులో పని చేస్తున్న ఉద్యోగులకు కూడా పెద్ద ఎదురుదెబ్బ. గత యేడాది మే నుంచి కంపెనీ ఇక్కడ ఉత్పత్తిని నిలిపి వేసింది.

# వాణిజ్యం

## పెరగనున్న యాక్సెంచర్ లాభాలు!

**ముంబై, జూన్ 25:** యాక్సెంచర్ ఐర్లాండ్‌లోని డబ్లిన్ ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న గ్లోబల్ ఐటి సేవల సంస్థ. కంపెనీ తాజాగా తన మూడో త్రైమాసిక కోసం సూచనను ప్రచురించింది. ఈ అంచనాలు రాబోయే త్రైమాసికాల్లో భారతీయ ఐటి సేవల పరిశ్రమకు సంబంధించిన వ్యాపార అవకాశాలపై ముందస్తు పరిశీలనను అందిస్తాయి. ప్రస్తుతం యాక్సెంచర్ ఫలితాలు ఆశాజనకంగా ఉండడం ఐటి కంపెనీల షేర్లపై ఇన్వెస్టర్లకు నమ్మకాన్ని పెంచుతున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఇండియన్ ఐటి కంపెనీల వ్యాపారంలో 90-95శాతం విదేశాల్లోనే జరుగుతున్నాయి. అందువల్ల వ్యాపార పోకడలకు సంబంధించిన అవగాహన పొందడానికి యాక్సెంచర్ రిపోర్ట్ పనికొస్తుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే యాక్సెంచర్ భారతదేశంలోని టాప్ పెర్ఫార్మింగ్ ఐటి దిగ్గజాల్లో ఒకటిగా ఉంది. యాక్సెంచర్ తన మూడవ త్రైమాసిక పనితీరు అంచనాలను విడుదల చేసింది. ఈ క్రమంలో సంస్థ మేనేజ్డ్ సర్వీసెస్ విభాగం బాగా పనిచేస్తుందని ప్రకటించింది. వాస్తవానికి భారతీయ ఐటి కంపెనీలకు కూడా ఈ విభాగం ప్రధాన బలం. మూడవ త్రైమాసికంలో యాక్సెంచర్ మేనేజ్డ్ సేవల ఆదాయం 2 శాతం పెరిగి 8.01 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేయబడింది. ఇదే క్రమంలో పెద్ద డీల్స్ పొందేందుకు అగ్ర టెక్ కంపెనీల మధ్య కొనసాగుతున్న పోరు కారణంగా పోటీలో మధ్యతరగతి ఐటి కంపెనీలు నష్టపోవచ్చని మార్కెట్ నిపుణులు అంటున్నారు. యాక్సెంచర్ 2024 ఆర్థిక సంవత్సరానికి తన ఆదాయ అంచనాలను తగ్గించింది. ముందుగా 1-3 శాతం వృద్ధిని అంచనా వేయగా, దానిని ప్రస్తుతం 1.5-2.5శాతానికి సవరించింది. గత సంవత్సరంతో పోలిస్తే త్రైమాసికంలో యాక్సెంచర్ ఆదాయం ఒకశాతం తగ్గి16.5 బిలియన్ డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేస్తోంది. కంపెనీ వర్క్‌ఫోర్స్‌లో దాదాపు 55 వేల మంది నైపుణ్యం కలిగిన డేటాఅండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిపుణులు ఉన్నారని సిఇఒ జూలీ స్వీట్ వెల్లడించారు.




## అమర రాజా షేర్ల ర్యాలీ

**ముంబై, జూన్ 25:** అమర రాజా షేర్లు స్టాక్ మార్కెట్లలో దూసుకుపోతున్నాయి. ఈక్రమంలో మంగళవారం ఇంట్రాడేలో అమరరాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ షేర్లు 19శాతం పెరిగి రూ.1,655.20మార్కును అందుకున్నాయి. దీంతో మంగళవారం స్టాక్ కొత్త గరిష్టాలకు చేరింది. అయితే దీనికి కంపెనీ కుదుర్చుకున్న పెద్ద డీల్ కారణంగా తెలుస్తోంది. అమర రాజా తన పూర్తి యాజమాన్యంలోని సంస్థ అమర రాజా అడ్వాన్స్‌డ్ సెల్ టెక్నా లజీస్ ప్రైవేట్ లిమిటెడ్ లిథియం-అయాన్ సెల్స్ టెక్నాలజీ కోసం జిఐబి ఎనర్జీ ఎక్స్ స్లోవేకియాతో లైసెన్సింగ్ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు వెల్లడైంది. అమరరాజా ఒప్పందం ప్రకారం ప్రపంచ స్థాయి ఎల్‌ఎఫ్‌పి సెల్స్ తయారు చేయడంలో సహాయపడుతుందని కంపెనీ వెల్లడించింది. గత ఆరు ట్రేడింగ్ సెషన్లలో ఐదింటిలో స్టాక్ లాభపడింది. 2014 తర్వాత అమర రాజాకి ఇది అత్యుత్తమ క్యాలెండర్ ఇయర్ పనితీరుగా నిలిచింది. ఒప్పందంలో భాగంగా జిఐబి ఎనర్జీ ఎక్స్ లిథియం-అయాన్ కణాల కోసం గోషన్ ప్రపంచ స్థాయి ఎల్‌ఎఫ్‌పి సాంకేతికతను అమర రాజా సంస్థకు లైసెన్స్ చేస్తుంది. లైసెన్సింగ్ పరిధిలో సెల్ టెక్నాలజీ ఐపికి యాక్సెస్, న్యూ ఏజ్ సాంకేతికతలకు అనుగుణంగా గిగాఫ్యాక్టరీ సౌకర్యాలను ఏర్పాటుచేయడంలో మద్దతు వంటి అంశాలు ఉన్నాయి. అమర రాజా ఎనర్జీ అండ్ మొబిలిటీ షేర్లలో కేవలం 6 నెలల్లోనే ఇన్వెస్టర్ల సొమ్మును రెండింతలు చేసింది.

AMARA RAJA
Gotta be a better way

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.